ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-11-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 277 పేజీలు: 12 వెల: 6.50

మహారాష్ట్ర డిజిపిని బదలీ చేసిన ఇసి 9లో
నలుగురిని బలితీసుకున్న ఫ్లెక్సీ వివాదం 10

# క్రీడల్లో నం.1కు చేరుతాం

## దేశంలో ఉత్తమమైనదిగా కొత్త క్రీడా పాలసీ

## నాలుగు లక్ష్యాలతో రూపకల్పన

## ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా 3 శాతానికి పెంపు

## ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధిస్తే ఇక రూ. 7 కోట్లు నజరానా

## కొత్త క్రీడాపాలసీకి సిఎం చంద్రబాబు ఆమోదం



**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** క్రీడారంగంలో ఎపిని ప్రపంచ స్థాయిలో నిలబడేతామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పటికే విశ్వవిఖ్యాత క్రీడాకారులను ప్రపంచానికి అందించిన ఘనత మనదన్నారు. తమ ప్రభుత్వ హయంలో గతంలో క్రీడాకారుల కోసం ఎన్నో ప్రోత్సహకాలను అందించామన్నారు. ఇప్పుడు క్రీడా విధానంలో పలు సంస్కరణలను తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతనంగా తీసుకు వస్తోన్న స్పోర్ట్స్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. అన్ని రాష్ట్రాల కంటే మిన్నగా ఎపి స్పోర్ట్స్ నూతన పాలసి ఉంటుందని సిఎం అన్నారు. అందరికీ క్రీడలు అనే విధానంతో తీసుకువచ్చిన పాలసీపై అధికారులతో సిఎం చర్చించారు. రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్‌తో పాలసీని సిద్ధం చేశారు.
స్పోర్ట్స్ ఫర్ ఆల్, నర్చర్ టాలెంట్, స్పోర్ట్స్ ఎకో సిస్టం గ్లోబల్ విజిబిలిటీ అనే అంశాల ప్రాతిపదికగా పాలసీని రూపొందించారు. ఈ నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్‌లో అందరికీ ఆటలు, టాలెంట్ గుర్తింపు, ప్రపంచ స్థాయి శిక్షణ, ప్రోత్సాహకాలు, క్రీడాకారులకు మద్దతు, ఉద్యోగ భద్రత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు క్రీడా సంఘాలతో సమన్వయం టెక్నాలజీ వాడకం, ప్రైవేటు రంగంతో కలిసి పనిచేయడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్ నిర్వహణ, స్పోర్ట్స్ టూరిజం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పాలసీలకంటే మెరుగైన అంశాలను చేర్చారు. గ్రామస్థాయి నుంచి క్రీడల ప్రోత్సాహకానికి అవసరమైన ప్రణాళికను పొందుపరిచారు. ఇందులో భాగంగా పలు ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటివరకు ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్‌ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయంతీసుకున్నారు.
యూనిఫాం సర్వీసెస్‌లో 3శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పాలసీలో ప్రతిపాదించారు. శాప్‌లో గ్రేడ్ 3 కోచ్‌ల కోసం ఇంటర్నేషనల్ మెడల్స్ సాధించిన వారికి 50 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. ఒలింపిక్స్ ఏషియన్ గేమ్స్ వరల్డ్ చాంపియన్ నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్ నేషనల్ స్కూల్‌గేమ్స్‌లో పతకాలు పొందినవారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచుతూ >>2



# 'అగ్ర'పోరు నేడే

- పోలింగ్‌కు అమెరికన్లు సిద్ధం
- కమలాహ్యారిస్, ట్రంప్ మధ్య హోరాహోరీ
- న్యూయార్క్‌లో బెంగాలీలోనూ బ్యాలట్
- ముందే ఓటు వేసిన 7 కోట్ల మంది
- 'స్వింగ్ స్టేట్స్'లో మారుతున్న అంచనాలు
- కొన్ని చోట్ల ట్రంప్, మరికొన్ని చోట్ల కమలవైపు ఓటర్లు మొగ్గు

**న్యూయార్క్, నవంబరు 4:** అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఇప్పటికే ముందస్తు ఓటింగ్ మొదలుకాగా.. 5న(మంగళవారం) పోలింగ్‌జరగనుంది. ఓటర్లకు సౌలభ్యంగా ఉండేందుకు ఆయా రాష్ట్రాలు వివిధ భాషల్లోన బ్యాలట్లను అందుబాటులో ఉంచుతున్నాయి. ఈ క్రమంలో న్యూయార్క్ రాష్ట్రం ఇంగ్లిష్‌కు అదనంగా మరో ఐదు భాషల్లో వీటిని ముద్రించగా.. అందులో భారతీయ భాష 'బెంగాలీ' ఉండటం విశేషం.'ఎన్నికల ప్రక్రియలో ఇంగ్లిష్ కాకుండా మరో నాలుగు భాషలకు చోటు కల్పించాం. చైనీస్, స్పానిష్, కొరియన్, బెంగాలీ భాషల్లో బ్యాలట్ అందుబాటులో ఉంది' >>2

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక షెడ్యూలు

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) సోమవారం మధ్యాహ్నం షెడ్యూల్ విడుదల చేసింది. తూర్పుగోదావరి - పశ్చిమగోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నికల అనివార్యమైంది. ఇక్కడ ఉప ఎన్నిక కోసం ఈ నెల 11న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఇసి తెలిపింది, నవంబర్ 18 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 19న నామినేషన్లు పరిశీలన చేపడతారు. నామినేషన్లు ఉప సంహారణకు తుది గడువు నవంబరు 21గా పేర్కొన్నారు. డిసెంబరు 5న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. డిసెంబరు9న ఓట్లు చెల్లింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నట్లు ఇసిఐ తెలిపింది.

# అమరావతి ఒఆర్ఆర్ ఖర్చంతా కేంద్రానిదే



సోమవారం ఒఆర్ఆర్ అలైన్‌మెంట్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**అలైన్‌మెంట్ ఖరారుతోపాటు డిపిఆర్ తయారు చేస్తున్నాం**
**కేంద్రం పూర్తి చేయూతకు అంగీకారం: సిఎం చంద్రబాబు**

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఔటర్ రింగ్ రోడు నిర్మాణ పనులను కేంద్ర ప్రభుత్వ సహకారంతో వేగవంతం చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతి రాజధాని నగర నిర్మాణం, అభివృద్ధిలో అంతర్భాగంగా ఈ పనులు చేపడుతున్నామన్నారు. ఒఆర్ఆర్ ఎలైన్‌మెంట్ ఖరారుతో పాటు, సమగ్ర పథక నివేదిక (డిపిఆర్) సిద్ధమవుతున్నాయని తెలిపారు. కేంద్రం ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్ధన మేరకు భూసేకరణ సహా ఖర్చంతా భరించేందుకు కేంద్ర ముందుకొచ్చింది .ఇందులో భాగంగా తుది ఎన్‌లైన్‌మెంట్ ఖరారు చేయాలని డిపిఆర్ సిద్ధం చేయాలంటూ ఇక్కడి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఎఐ) అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. దీనికి ఆర్వీ అసోసియేట్స్‌తో కలిసి పనులు ఆరంభించారు. అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు-ఒఆర్ఆర్ ఎలైన్‌మెంట్ తదితర అంశాలపై సిఎం చంద్రబాబు అధికారులతో సమీక్షను నిర్వహించారు.
ఔటర్ రింగ్‌రోడ్డు, ఒఆర్ఆర్ ఎలైనమెంట్‌లకు సంబంధిత సర్వేలు పూర్తి చేస్తామన్నారు. ఏడాదిలో డిపిఆర్ రూప కల్పన పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారని వివరించారు. మొత్తం 189 కిమీ ఉన్న ఒఆర్ఆర్ ఎలైన్‌మెంట్ను 2018 రూపొందించారు. ఇప్పటికే ఆరేళ్లు కావడంతో ఎలైన్‌మెంట్ను మరోసారి పరిశీలించేందుకు డ్రోన్ వీడియోలు తీస్తున్నారన్నారు. పాత ఎలైన్‌మెంట్లోకి కొత్తగా ఏవైనా నిర్మాణాలు వచ్చాయా, రోడ్లు వేసారా, ఒఆర్ఆర్ మీదుగా హైటెన్షన్ విద్యుత్తు లైన్లు ఎన్ని ఉన్నాయనే వివరాలన్ని డ్రోన్ వీడియోలతో పరిశీలిస్తున్నారు. పరిశీలన పూర్తయ్యాక, రాష్ట్ర ప్రభుత్వంతో ఎన్‌హెచ్ఎఐ అధికారులు చర్చిస్తారు. తుది ఎలైన్‌మెంట్లు కేంద్రానికి పంపి, ఆమోదం తీసుకుంటారు. ఒఆర్ఆర్ నిర్మాణం పూర్తయితే దానిపై సగటున ఎన్ని వాహనాలు తిరుగుతాయనే అంచనాకు సర్వేలు చేస్తున్నారు. వివిధ జాతీయ రహదారులు, ఒఆర్ఆర్ పరిధిలో ఉన్న రాష్ట్ర రహదారుల్లో, ప్రస్తుతమున్న ట్రాఫిక్ ఎంత అనేది అంచనా వేసి, వాటిలో ఎన్ని వాహనాలు ఒఆర్ఆర్ మీదుగా వెళ్తాయనేది ట్రాఫిక్ కౌంట్ సర్వే చేస్తున్నారు. హైదారాబాద్, చెన్నయి, కోల్‌కత్తా, మచిలీపట్టణం, అనంతపురం తదితర మార్గాల వైపు నుంచి వచ్చే వాహనాలు, ఒఆర్ఆర్‌లో ఎక్కడ ప్రవేశించి, ఎంత దూరంవెళ్లి, ఇతర మార్గాల్లోకి మళ్లే అవకాశాలు ఉన్నాయనేందుకు ఆరిజన్ అండ్ డెస్టినేషన్ సర్వే చేస్తున్నారు. ఎన్ని యాక్సిల్స్, ఎంత లోడుతో వాహనాల వెళ్తున్నాయి, వాటిలో ఒఆర్ఆర్ మీదుగా వెళ్లేవి ఎన్ననేదానిపై యాక్సిల్‌లోడ్ సర్వే చేస్తున్నారు. >>2

# పలువురు ఐఎఎస్ అధికారుల బదలీ

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా లక్ష్మీశ, వైఎస్సార్ జిల్లాకు చెరుకూరి శ్రీధర్

**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఎఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా జి.లక్ష్మీశ, వైఎస్సార్ జిల్లా కలెక్టర్‌గా చెరుకూరి శ్రీధర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ రెండు జిల్లాల కలెక్టర్లుగా పనిచేసిన సృజన శివశంకర్ డిఒపిటి ఆదేశాల మేరకు ఇటీవల తెలంగాణకు వెళ్లారు.
దీంతో కొత్త కలెక్టర్లను నియమించారు. అలాగే ఎపిఐఐసి ఎండి ఎం.అభిషిక్త్ కిషోర్‌కు పరిశ్రమల శాఖ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. వైద్యసేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ విసిఎండీగా ఇన్‌ఛార్జిని నియమించే ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది.



# విజయవాడ-శ్రీశైలం మధ్య 'సీ ప్లేన్'

**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగంలో ఇది మరో అద్భుతం. ఈ నెల 9న విజయవాడ - శ్రీశైలం మధ్య సీ ప్లేన్ ప్రయోగానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. 14 సీట్లున్న ఈ సీప్లేన్‌ను డీ మవిల్లాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ సంస్థ రూపొందించింది. ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు పున్నమిఘాట్‌లో దీనినిప్రారంభిస్తారు. విజయవాడ- శ్రీశైలం మధ్య నడపాలని యోచిస్తున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే రెగ్యులర్ సర్వీసులు అందుబాటులోకి వస్తాయి. సీప్లేన్ ప్రయోగం నేపథ్యంలో కృష్ణానదిలోని పున్నమి మిఘాట్ వద్ద ఏర్పాటు >>2

# నార్కోటిక్ డ్రగ్స్ గంజాయి నియంత్రణకు మంత్రుల కమిటీ

**విజయవాడ,నవంబర్4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నార్కోటిక్ డ్రగ్స్ నియంత్రణ, నిర్మూలన, అక్రమ మద్యం నివారణ,డ్రగ్స్,మద్యం బాధితుల పునరావాసంపై మంత్రులు కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హోమ్, మానవవనరుల, ఎక్సైజ్, గిరిజన సంక్షేమం, వైద్యారోగ్యశాఖ మంత్రులతో కూడిన కమిటీ ఉంటుంది. నార్కోటక్ డ్రగ్స్, గంజాయి. మద్యానికి బానిసైన వారికి డీ ఆడిక్షన్ సెంటర్లు ఏర్పాటు తదితర అంశాలను పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది. వీటన్నింటిపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నివేదికను అందించే >>2

# ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

# బస్సు లోయలో పడి 36 మంది దుర్మరణం



## ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

## మృతుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 6 లక్షల పరిహారం

**డెహ్రాడూన్, నవంబరు 4:** ఉత్తరాఖండ్‌లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. అల్మోరా సరిహద్దు వద్ద రామ్‌నగర్‌లోని కుపి సమీపంలో సోమవారం ఈ ప్రమాదంచోటుచేసుకుంది. 36 మంది మరణించినట్లు సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశంఉంది. బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయిందని స్థానికులు పోలీసులకు సమాచారం అందచేశారు. సమాచారం తెలియడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ఎస్‌డిఆర్ఎఫ్, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను బస్సులో నుంచి బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఘటనా స్థలికి అంబులెన్స్ కూడాచేరుకుంది. గర్వాల్‌మోటార్ సంస్థకు చెందిన బస్సుగా అధికారులు తేల్చారు. >>2

# ప్రపంచంలోని 5 కీలక నగరాల్లో అమరావతి

## సిఆర్‌డిఎ సమావేశంలో పలు అంశాలు చర్చించిన సిఎం చంద్రబాబు

## పాత టెండర్లు మూసివేస్తున్నామని వెల్లడి

**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోని అయిదు ముఖ్యమైన నగరాల్లో ఒక్కటిగా ఎపి రాజధాని అమరావతి ఆవతరించనున్నదని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. అమరావతి నిర్మాణానికి ఉన్న అడ్డంకులన్ని తొలిగిపోయినట్లు ఆయన స్పష్టం చేసారు. రానున్న మూడేళ్లలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన సిఆర్డీఎ 39వ అథారిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్,ఇతర అధికారులు ఈ సమావేశంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణాలపై ఏర్పాటైన టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదికను సిఎం చంద్రబాబుకు అందించారు. ఈ నివేదికలో అనేక అంశాలను ప్రస్తావిస్తూ సిఎం చంద్రబాబు వారితో చర్చించారు.
రాజధాని నిర్మాణానికి టెండర్లు పొందిన సంస్థలతో వివాదాలు పరిష్కరించేందుకు మళ్లీ పనులు ప్రారంభించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ పలు సూచనల చేసింది. కమిటీ సూచనలు అదనపు ఆర్థిక భారం వంటి అంశాలపై సిఆర్డీఎ సమావేశంలో చర్చించారు. రాజధాని అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసుల అధికారుల కోసం నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్ టవర్లలో పెండింగ్ పనుల పూర్తికి రూ.524.70 కోట్లతో సిఆర్డీఎ అంచనాలు సిద్ధంచేసింది. ఇందుకోసం కొత్తగా టెండర్లను పిలిచేందుకు సిఆర్డీఎ నుంచి అనుమతి పొందింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసుల అధికారులకు రాజధాని పరిపాలన నగరంలో సీడ్ యాక్సెస్ రహదారికి పక్కనే సిల్ట్ ఆపైన 12 అంతస్తులతో 18 టవర్లు నిర్మిస్తున్నారు. 432 అపార్ట్‌మెంట్ యూనిట్‌లు సిద్ధం చేస్తున్నారు. టెండర్లు పిలిచి, పనులు అప్పగించినప్పటి నుంచి తొమ్మిదినెలల్లోగా టవర్లను అందుబాటులోకి తేవాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ టవర్లపై ఇపపటి వరకు సిఆర్డీఎ రూ.444.05 కోట్లు వెచ్చించింది. వైకాపా ప్రభుత్వం అమరావతిపై కక్షగట్టి పనులు నిలిపేసింది. ఐదేళ్ల విరామం తర్వాత ఇప్పుడు వాటిని మళ్లీ చేపట్టి పూర్తి చేయాలంటే అంచనా వ్యయం గణనీయంగా పెరుగుతోంది. 18 టవర్ల నిర్మాణాన్ని 2017లో రూ.700కోట్ల అంచనావ్యయంతో ప్రారంభించారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చేనాటికి 18టవర్ల సివిల్ స్ట్రక్చర్ నిర్మాణం దాదాపుగా పూర్తయింది. 2014-19 మధ్య వాటి నిర్మాణానికి సీఆర్‌డీఏ రూ.395.65 >>2

# ఎపి టెట్‌లో 50.79% ఉత్తీర్ణత

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(ఎపిటెట్2024) ఫలితాలు విడుదలయ్యాయి, ఈ ఫలితాలను విద్యామంత్రి మంత్రి నారా లోకేష్ సోమవారం విడుదల చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా టెట్ పరీక్షలకు 4,27,300మంది దరఖాస్తు చేసుకున్నారు. 3,86,661 (88.28% మంది హాజరయ్యారు. పరీక్షలో 1,87,256(50.79%) మంది ఉత్తీర్ణత (అర్హత) సాధించారు. అక్టోబరు 3 నుంచి 21వ తేది వరకు టెట్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు సంబంధించి ఇటీవల ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీటులను విడుదల చేసారు. ఆపై అభ్యంతరాలను స్వీకరించారు. అనంతరం తుది కీని అక్టోబరు 29న విడుదల చేసారు. నేడు ఫలితాలు విడుదల చేసారు. టెట్‌లో ఉత్తీర్ణులైన వారికి విద్యామంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు, అభ్యర్థులకు ఎలాంటి సందేహాలుఉన్నా హెల్ప్ డెస్క్ నంబర్లు 938810958, >>2



సోమవారం గొల్లప్రోలు బహిరంగ సభలో మాట్లాడుతున్న డి.సిఎం పవన్

# నేనే హోంమంత్రినైతే కఠిన చర్యలు తప్పవు

## అత్యాచార ఘటనలపై హోంమంత్రి అనిత కఠిన చర్యలు తీసుకోవాలి: డి.సిఎం పవన్ సంచలన వ్యాఖ్యలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 4, ప్రభాతవార్త:** నేనే.. హోంమంత్రి బాధ్యతలు చేపడితే క్రిమినల్స్ గుండెల్లో రైళ్లు పరుగెత్తించి వారికి సింహ స్వప్నం అయ్యేవాడినని రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచార ఘటనలపై హోంమంత్రి అనిత నైతిక బాధ్యత వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గొల్లప్రోలులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అత్యా >>2

5-11pg2exHMNWJQE.qxd:5-11pg2exHMNWJQE.qxd 01/01/01 9:14 AM Page 1





సోమవారం జార్ఖండ్‌లోని గర్వు జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# 'అగ్ర'పోరు నేడే

>> అని న్యూయార్క్ రాష్ట్ర ఎన్నికల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మైఖేల్ జె రియాన్ పేర్కొన్నారు. అయితే భారత్‌లో అనేక భాషలున్నప్పటికీ గతంలో కోర్టులో వేసిన ఓ దావా వల్ల ఎన్నికల ప్రక్రియలో బెంగాలీకి చోటు లభించింది.

**పుంజుకొంటున్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్**

ఎన్నికలకు కొన్ని గంటల ముందు కీలకమైన స్వింగ్ స్టేట్స్‌లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పుంజుకొన్నట్లు సర్వేలు వెల్లడించాయి. ఈ మేరకు అట్లాస్ ఇంటెల్ తాజా పోల్స్ గణాంకాలు చెబుతున్నాయి. మొత్తం మీద 48 శాతం మంది ట్రంప్‌కు అనుకూలంగా ఉన్నారని.. ఇది కమలాహారిస్‌కు లభించిన మద్దతు కంటే 1.8 శాతం అధికమని సర్వేలో తెలపింది. మరోవైపు ట్రంప్ కూడా కీలకమైన స్వింగ్ స్టేట్స్, బ్యాటిల్ గ్రౌండ్ స్టేట్స్‌లోనే తన చివరిదశ పోలింగ్ ప్రచారాన్ని నిర్వహించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను ఇవే ప్రభావితం చేయనున్నాయి. అరిజోనా, జార్జియా, మిషిగన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్‌లలో ట్రంప్ హవానే ఉన్నట్లు సర్వే పేర్కొంది. అరిజోనాలో 51.9 శాతం, నెవడాలో 51.4, నార్త్ కరోలినాలో 50.4 శాతం ట్రంప్‌నకు మద్దతు పలికినట్లు వెల్లడించింది.

ఇక 1992 నుంచి డెమోక్రాట్ల పక్షాన నిలిచిన వాటిని బ్లూ స్టేట్స్‌గా అభివర్ణిస్తారు. వీటిలోలన ఫలితాలు ఎప్పుడూ అంచనాలకు అనుకూలంగానే ఉంటాయి. ఇక స్వింగ్ స్టేట్స్‌లో రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీలమధ్య గెలుపోటములు దోబూచులాడుతుంటాయి. ఎవరు విజయం సాధించినా ఇక్కడ స్వల్ప మెజారిటీతోనే గట్టెక్కుతారు. 2020 ఎన్నికల్లో కీలకమైన అరిజోనాలో బైడెన్ కేవలం 10,000 మెజారిటీతో విజయం సాధించారు. ఇదే రాష్ట్రాల్లో అక్టోబరు 29న రాయిటార్స్-ఇప్సాస్ సర్వేలో డెమోక్రాట్లు ముందంజలో ఉన్నట్లు తేలింది.

**కమలాహారిస్-ట్రంప్ మధ్య హోరాహోరీ**

అమెరికాలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త నేట్ సిల్వర్ తాజా తన అంచనాలను వెల్లడించారు. ట్రంప్-హారిస్‌ల మధ్య హోరాహోరీ పోరు తప్పదన్నారు.

అయితే కొంచెం మొగ్గు మాత్రం రిపబ్లికన్ల వైపే ఉందని చెప్పారు ఈ మేరకు న్యూయార్క్ పోస్టు కథనం ప్రచురించింది. కాగా ఎలక్టోరల్ కాలేజ్‌లో హారిస్ వైపు 48.1 శాతం మంది మొగ్గు చూపుతున్నారన్నారు. నేట్ సిల్వర్ మాట్లాడుతూ.. 'న్యూయార్క్ టైమ్స్ సింగ్ స్టేట్స్ పోల్స్ హారిస్‌కు సానుకూలంగా ఉన్నా.. అద్భుతంగా మాత్రం లేవు. ఇది పూర్తిగా హోరాహోరీ పోరే అని సిల్వర్ విశ్లేషించారు.

**ముందస్తు ఓటింగ్‌లో 6.8 కోట్ల మంది భాగస్వామ్యం**

అమెరికా ఓటర్లలో ఉత్సాహం ఉరకలేస్తోంది. ఈ నెల 5న పోలింగ్ జరగనుండగా ఇప్పటికే కోట్ల మంది అమెరికన్లు అంటే దాదాపు 6.8 కోట్ల మంది ఓటేశారు. మరోవైపు అధ్యక్ష అభ్యర్థులు డొనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ తమ ప్రచార చివరి అంకంలో ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ముందస్తు ఓటింగ్‌కు ఓటర్లు వెల్లువెత్తుతుండటంతో గతంలో కంటే ఈసారి పోలింగ్ కేంద్రాలను పెంచాల్సి వచ్చింది. న్యూయార్క్‌లోని 42 బ్రాడ్‌వేలో ఉన్న బోర్డు ఆఫ్ ఎలక్షన్స్ కార్యాలయం ఈ ఏర్పాట్లలో బిజీగా ఉంది. ముందస్తు ఓటింగ్‌లో ఇప్పటికే న్యూయార్క్ రికార్డు సృష్టించిందని, అది ఇంకా కొనసాగుతోంది. ఒక్క న్యూయార్కే కాదు.. అమెరికా అంతటా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. ఇప్పటికే 6.8 కోట్ల మంది అమెరికన్లు ఓటేశారు.

కమలా హారిస్ కూడా శనివారం నార్త్ కరోలినాలోని ఛార్లెట్‌లో ప్రచారం చేశారు. శుక్రవారానికల్లా నార్త్‌కరోలినాలోని 78 లక్షల మంది ఓటేశారు ఇది మొత్తం ఓటర్లలో దాదాపు సగం. పత్రికలకు వ్యాసాలు రాయడంతోపాటు టెలివిజన్ షోలలో హారిస్ పాల్గొంటున్నారు.

ఎలక్టోరల్ కాలేజి ఎన్నిక అనంతరం తుది ఫలితం తేలేసరికి మరో రెండు నెలలు పడుతుంది. జనవరిలోనే కొత్త అధయక్షుడు బాధ్యతలు స్వీకరిస్తారు.

# నం.1కు చేరుతాం

>> నిర్ణయంతీసుకున్నారు. ఇప్పటివరకు ఈ ప్రోత్సాహకాల్లో హర్యానా రాష్ట్రం ముందుండగా ముఖ్యమంత్రి సూచనలతో కొత్త పాలసీలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ప్రోత్సాహకాలు ప్రతిపాదించారు. పతకాలు సాధించేవారికి మంచి ప్రోత్సాహకాలు అందిస్తే క్రీడల పట్ల అందరికీ ఆసక్తి పెరుగుతుందని సిఎం అభిప్రాయపడ్డారు. ఆటలు ఆడేవాళ్లకు గుర్తింపు, గౌరవం ఇవ్వాలని సిఎం అన్నారు. ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించినవారికి ఇప్పటి వరకు రూ.75 లక్షలు ఇస్తుండగా దీన్ని ఇకపై రూ.7 కోట్లుఇవ్వాలని నిర్ణయించారు. అలాగే రజత పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు ఇస్తుండగా ఇకపై రూ. 5 కోట్లు , కాంస్య పతకం సాధించివారికి ఇకపై రూ.3 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఒలింపిక్స్ లో పాల్గొన్న వారికి రూ.50 లక్షల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సిఎం సూచించారు. అదే విధంగా ఏషియన్ గేమ్స్‌లో బంగారు పతకం సాదించినవారికి రూ.4 కోట్లు, రజత పతకం సాధించినవారికి రూ2 కోట్లు, కాంస్య పతకం సాధించినవారికి రూ.1 కోటి చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఏషియన్ గేమ్స్‌లోపాల్గొన్న వారికి రూ.10 లక్షల ఇవ్వాలని సూచించారు. వరల్డ్ ఛాంపియన్ షిప్ వరల్డ్ కప్ పోటీల్లో బంగారు పతకం సాధించినవారికి రూ.50 లక్షలు రజతం సాధించివారికి రూ.35 లక్షలు, కాంస్యం సాధించినవారికి రూ.25 లక్షలు ఇవ్వనున్నారు. నేషనల్ గేమ్స్‌లో బంగారు పథకం సాధించివారికి రూ.10 లక్షలు, రజతం సాధించినవారికి రూ.5 లక్షలు కాంస్యంపతకం సాధించివారికి రూ.3లక్షలు ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. ఖేలో ఇండియా గేమ్స్ నేషనల్ స్కూల్స్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించినవారికి రూ.2.50 లక్షలు, రజత పథకం సాధించినవారికి 2 లక్షలు, కాంస్యం పతకం సాధించినవారికి 1 లక్ష చొప్పున ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఒలింపిక్ ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించివారికి గ్రూప్-1 ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు. అదేవిధంగా స్పోర్ట్స్ సిఇగా అమరావతిని రూపొందించడంతో పాటు తిరుపతి వైజాగ్, అమరావతిలో ఒంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు. కడప, విజయవాడ, విజయనగరం క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో విజయనగరం క్రీడాపాఠశాల గిరిజనులకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. మండల, నియోజకవర్గ స్థాయిలో క్రీడా వికాస కేంద్రలు గ్రామ పంచాయతీల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం దేశంలో అత్యంత పాపులర్ అయిన స్పోర్ట్స్ లీగ్స్‌లో ఎపి నుండి జట్టు ప్రాతినిద్యం వహించేలా చూడాలన్నారు. ఎపికి వరంగా సముద్ర తీరం కొండలు అడవుల ఉన్నాయని మౌంటెయిన్ బైకింగ్ వాటర్ స్పోర్ట్స్, నేచర్‌ఫోటోగ్రఫీ, ట్రెక్కింగ్ వంటి వాటిని ఏర్పాటు చేయాలన్నారు. ఆటలు అంటే క్రికెట్ ఒక్కటే కాదని అన్ని ఆటలను ప్రోత్సహించాలని సిఎం అన్నారు. ఆటలను తమ గోల్‌గా ఎంచుకునేవారికి ఉద్యోగ భద్రత కల్పిస్తే మంచి ఫలితాలు వాస్తాయని, ఎక్కువ మంది ఆ వైపు ప్రయాణం చేస్తారని సిఎం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తీసుకువచ్చిన విధానాల కారణంగా అనేక మంది క్రీడాకారులు తయారయ్యారని వారు ఒలింపిక్స్‌లోకూడా సత్తాచాటారని సిఎం అన్నారు. పిపిపి విధానంతో పాటు స్వచ్ఛందంగా ఆసక్తి చూపేవ్యక్తులు, సంస్థల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయాలని అన్నారు. ఈ సూచనల ప్రకారం మార్పులుచేసి కేబినెట్‌లో నూతన పాలసి తీసుకురావాలని సిఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కఠిన చర్యలు తప్పవు

>> చార ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాల్సిన పోలీసులు, ప్రజా ప్రతినిధులు నిందితుల కులాన్ని పరిగణలోకి తీసుకుని ఉదాసీనంగా వ్యవహరిసు _న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులకు కుల, మతం ఉండదని పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేదన్నారు. కులాన్ని బట్టి అత్యాచార నిందితులపై చర్యలు చేపట్టడం రాజ్యాంగంలో ఉందా అని ప్రశ్నించారు. క్రిమినల్స్‌ను వదిలేయాలని ఏ చట్టమైన చెబుతుందా అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. మహిళలపై తరచూ జరుగుతున్న అత్యాచార ఘటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత నైతిక బాధ్యత వహించాలన్నారు. తాను హోంమంత్రి బాధ్యతలు చేపట్టినట్లైయితే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తరహాలో నిందితులపై అత్యంత కఠిన చర్యలు ఉంటాయన్నారు. మహిళలపై అకృత్యాలకు పాల్పడే నిందితులపై ఇప్పటికైనా రాష్ట్ర డిజిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తుండగా టిడిపి నేతలకు మింగుడు పడటం లేదని పలువురు బాహాటంగా చెబుతున్నారు.





సోమవారం న్యూఢిల్లీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ క్యాంపస్‌లోని వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# ఖర్చంతా కేంద్రానిదే

>> ఎలైన్‌మెంట్ ఖరారు తరువాత ఓ వైపు డిపిఆర్ సిద్ధమవుతున్నాయి. ఇదే సమయంలో భూసేకరణ, అన్ని అనుమతులు తీసుకోనున్నారు. ఒఆర్ఆర్‌పై రహదారులు దాటేచోట చేపట్టాల్సిన నిర్మాణాలు కృష్ణానదిపై రెండు భారీ వంతెనలు, రైల్వే క్రాసింగ్స్ వద్ద వంతెనలు, 2 సొరంగాలు కాల్వలు తదితర వివరాలన్ని డీపీఆర్‌లో సిద్ధం చేయనున్నారు.189 కిమీ ఒఆర్ఆర్‌కు 5 జిల్లాల పరిధిలో దాదాపు 3వేల హెక్టార్లు భూసేకరణ చేయాలని అంచనా!. ఏడాదిలో డిపిఆర్ సిద్ధమయ్యే నాటికి 90% భూసేకరణ పూర్తయితే, వెంటనే టెండర్లు పిలిచి పనులు ఆరంభించేందుకు అవకాశం ఉంటుందని ఎన్‌హెచ్ఎఐ వర్గాలు చెబుతున్నాయి, ఒఆర్ఆర్ కొంత భాగం అటవీ ప్రాంతాల నుంచి వెళ్తుంది.దీనికి అటవీశాఖ అనుమతుల అవసరం ఉంది.కీలకంగా ఇది గ్రీన్‌ఫీల్డ్ కావడంతో పర్యావరణ అనుమతులు తప్పని సరిగా తీసుకోవాల్సి ఉంటుంది. డిపిఆర్ పూర్తయ్యేలోపు ఈ అనుమతులు పొందడంపై కార్యచరణ సిద్ధం చేస్తున్నారు,అమరావతి ఔటర్ రింగురోడ్డును నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

# 50.79% ఉత్తీర్ణత

>> 6281704160, 8121947387, 8125046997, 9398822554 హెల్ప్ లైను నెంబర్లుకు కాల్ చేసి సందేహ నివృత్తి చేసుకోవాల్సి ఉంది.

ఇక మరో రెండు,మూడు రోజుల్లో మెగా డీఎస్సీ విడుదలయ్యే అవకాశాలున్నాయి. మంత్రి నారా లోకేష్‌సైతం టెట్ ఫలితాలు విడుదలయిన నేపథ్యంలో త్వరలో డీఎస్సీ నిర్వహించనున్నట్లు స్పష్టం చేసారు.

16,347 టీచర్ల పోస్టులను భర్తీ చేస్తామని ఆయన ప్రకటించారు. డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచే దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఈ పరీక్షలను నిర్వహించి, ఫలితాలను వెల్లడించి, పోస్టింగులు ఇస్తామన్నారు.

# 'సీ ప్లేన్'

>> చేసిన ఫ్లోటింగ్ జెట్టీకి అధికారులు మెరుగులు దిద్దుతున్నారు. పున్నమిఘాట్ వద్ద బయలుదేరే విమానం శ్రీశైలంలోని పాతాళగంగ బోటింగ్ పాయింట్ వద్ద ల్యాండ్ అవుతుంది. విజయవాడలోని దుర్గామల్లేశ్వరస్వామి ఆలయం, శ్రీశైల మల్లన్న ఆలయ సందర్శనకు వెళ్లే భక్తులకు సౌకర్యంగా ఉండేలా దీనిని రూపొందిస్తున్నారు. రెండో దశలో విశాఖ, నాగార్జునసాగర్, గోదావరి తదితర ప్రాంతాల్లోనూ సీ ప్లేన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# మంత్రుల కమిటీ

>>క్రమంలో కమిటీ వివిధ ప్రాంతాల్లో పర్యటన,తమ కమిటీ పరిధిలోని కేసులను,ఇతర అంశాలను సమగ్రంగా అధ్యయనం చేస్తోంది, రాష్ట్రంలో మద్యం.మాదక ద్రవ్యాలకు సంబంధించి పలు కేసులు వెలుగులోకి వస్తున్న క్రమంలోను ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

THE GOVERNMENT OF BODOLAND

Results of 04/11/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 926022
2nd Prize Rs.7000/- 52222
3rd Prize Rs.3500/-
07778 24332 26577 26633 41633
68662 76511 84128 95141 96122
4th Prize Rs.200/-
1025 1264 2111 2220 2760
3705 5880 6591 7740 9813
5th Prize Rs.100/-
0473 0609 2814 3322 3917
5525 6516 6583 7000 7642
6th Prize Rs.50/-
0195 1916 3492 5144 6399 8057
0246 1979 3754 5292 6481 8183
0328 2209 3793 5511 6578 8288
0371 2214 3898 5645 6638 8476
0479 2269 4042 5705 6686 8823
0506 2362 4074 5743 6783 9017
0631 2412 4190 5941 6851 9304
0741 2529 4227 5949 6883 9323
0854 2589 4496 5995 6965 9497
0987 2805 4655 6053 7087 9638
1038 2847 4738 6086 7122 9711
1088 2908 4768 6148 7346 9775
1171 3037 4811 6189 7627 9791
1280 3166 4846 6259 7662 9834
1284 3191 4945 6263 7683 9948
1362 3210 5071 6313 7824
1593 3311 5113 6331 7976

SINGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 160378
2nd Prize Rs.7000/- 94161
3rd Prize Rs.3500/-
14680 26988 28309 38780 40467
47772 74174 75723 81030 82193
4th Prize Rs.200/-
0365 0396 0882 4724 4812
6297 6396 9107 9161 9292
5th Prize Rs.100/-
1503 2256 2287 2417 3302
5131 6241 7055 7069 9826
6th Prize Rs.50/-
0109 1278 3110 4612 7271 9057
0183 1306 3152 4771 7634 9137
0211 1408 3224 4782 7951 9318
0448 1497 3232 4872 7995 9352
0473 1584 3386 5354 7997 9392
0559 1590 3580 5719 8112 9465
0595 1953 3619 5765 8130 9471
0697 1976 3642 5908 8160 9517
0784 2009 4250 5982 8300 9558
0862 2108 4305 6075 8492 9564
0880 2416 4306 6310 8696 9652
0986 2438 4342 6407 8722 9789
1032 2799 4347 6573 8725 9793
1048 2817 4450 6852 8742 9856
1055 2862 4485 7118 8934 9977
1188 3001 4538 7132 9047
1204 3031 4592 7270 9049

KUIL SERIES Dr No:19
1st Prize Rs.100000/- 770692
2nd Prize Rs.7000/- 86158
3rd Prize Rs.3500/-
02005 09722 10501 12825 13837
15160 29450 31369 57434 61436
4th Prize Rs.200/-
0875 1155 2117 3331 4384
5714 7330 7571 8269 9496
5th Prize Rs.100/-
0134 1491 1841 2885 3285
5835 6005 6796 8874 8950
6th Prize Rs.50/-
0115 1744 2552 4662 6741 8241
0257 1800 2705 4727 6742 8347
0287 1817 2712 4775 6824 8465
0311 1884 2741 4846 6830 8655
0408 1903 2765 4895 7027 8733
0528 1947 2800 5037 7086 8774
0599 2040 2865 5333 7141 9144
0882 2107 3141 5343 7274 9168
0950 2166 3518 5460 7307 9213
0986 2202 3775 5849 7502 9222
1057 2260 3869 5883 7563 9331
1115 2266 3938 5945 7613 9414
1314 2282 4080 6027 7626 9763
1410 2303 4189 6189 7713 9798
1458 2379 4345 6232 7766 9860
1576 2495 4573 6325 8010
1687 2533 4605 6385 8140

ROSA SERIES Dr No:19
1st Prize Rs.100000/- 478198
2nd Prize Rs.7000/- 75078
3rd Prize Rs.3500/-
32563 32636 34024 39038 42932
55990 59176 63223 73781 94835
4th Prize Rs.200/-
0554 1033 1502 2076 2545
2657 2957 6765 8513 8793
5th Prize Rs.100/-
1402 4225 5667 5897 6566
7477 7581 7639 7680 9508
6th Prize Rs.50/-
0037 1408 3887 5383 6885 8075
0078 1569 3892 5392 6924 8156
0120 1897 4031 5430 7026 8588
0143 2099 4196 5493 7123 8633
0151 2149 4226 5611 7248 8648
0170 2217 4550 5754 7279 8712
0473 2233 4576 5767 7364 8883
0503 2321 4580 5770 7450 8896
0540 2327 4739 5848 7537 9271
0655 2489 4784 5985 7617 9666
0721 2531 4909 6165 7671 9717
0828 2668 5045 6246 7719 9720
0834 2793 5114 6402 7768 9800
0908 3300 5120 6420 7863 9833
1067 3419 5367 6427 7880 9914
1129 3818 5374 6681 7905
1258 3853 5376 6777 7945

KUMARAN SERIES Dr No:19
1st Prize Rs.100000/- 228430
2nd Prize Rs.7000/- 34528
3rd Prize Rs.3500/-
15606 22247 29247 30641 32198
49072 60315 76529 89557 92373
4th Prize Rs.200/-
3499 3801 4687 4837 6070
6885 7223 7620 7665 9065
5th Prize Rs.100/-
0861 1466 1469 2928 3067
3584 5031 5404 9786 9960
6th Prize Rs.50/-
0003 2012 4041 5548 7069 8698
0101 2067 4056 5670 7142 8940
0127 2131 4267 5732 7187 9123
0227 2545 4713 5812 7193 9189
0240 2692 4753 5814 7195 9306
0588 2751 4785 5816 7237 9385
0789 2765 4927 5948 7439 9447
0936 2970 4936 6130 7523 9449
0971 3180 4989 6181 7559 9515
0980 3244 5085 6248 7612 9547
0989 3435 5144 6273 7641 9636
1142 3448 5222 6495 7821 9642
1220 3530 5245 6605 7927 9698
1369 3634 5252 6640 7981 9827
1495 3747 5301 6780 8378 9935
1878 3891 5398 6822 8402
1897 3971 5490 6926 8692

VISHNU SERIES Dr No:19
1st Prize Rs.100000/- 673287
2nd Prize Rs.7000/- 18874
3rd Prize Rs.3500/-
12823 18446 33123 53710 55943
67443 70781 80063 84795 87411
4th Prize Rs.200/-
2072 2306 2418 4103 4582
6183 7598 7984 8684 9905
5th Prize Rs.100/-
0446 1582 1825 2865 4278
7322 7622 8143 8403 9965
6th Prize Rs.50/-
0106 1728 3538 5266 6969 8767
0144 1757 3662 5517 7013 8771
0161 1760 3801 5579 7028 8805
0199 1809 3911 5582 7262 8942
0206 1830 4344 5661 7267 9013
0389 2112 4408 5794 7320 9075
0715 2144 4661 5849 7324 9163
0717 2202 4772 5898 7547 9171
0828 2404 4777 5964 7568 9484
0845 2747 4817 6041 7615 9529
1167 2755 4866 6095 7631 9659
1371 2836 4893 6191 7708 9672
1390 2847 4954 6195 7866 9742
1443 2887 5096 6446 8108 9835
1639 3124 5201 6654 8305 9935
1659 3177 5235 6754 8647
1664 3311 5263 6839 8722

THE GOVERNMENT OF BODOLAND

Results of 04/11/2024

M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:19
1st Prize Rs.100000/- 869745
2nd Prize Rs.7000/- 65694
3rd Prize Rs.3500/-
10088 12898 13392 16275 43691
56808 59229 63065 66794 71621
4th Prize Rs.200/-
0746 1816 3025 4183 5677
6023 6473 7673 9630 9740
5th Prize Rs.100/-
0765 2736 2802 5043 6415
7002 7228 8069 8073 9964
6th Prize Rs.50/-
0107 2256 3801 4932 6359 7842
0373 2434 3875 4949 6409 8218
0381 2446 3877 5125 6515 8333
0677 2561 3948 5138 6851 8596
0891 2567 3954 5256 6941 8611
0961 2665 3991 5301 7080 8945
1233 2832 4246 5340 7085 8981
1331 3186 4278 5484 7146 9119
1453 3253 4458 5558 7271 9178
1489 3336 4531 5741 7334 9312
1650 3362 4561 5805 7471 9384
1686 3419 4571 5806 7587 9409
1702 3447 4604 5807 7629 9652
1732 3466 4607 6061 7632 9780
1853 3606 4703 6185 7736 9930
1897 3746 4779 6308 7761
1898 3788 4854 6333 7830

THANGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 139399
2nd Prize Rs.7000/- 72650
3rd Prize Rs.3500/-
28242 32588 32907 52633 55273
58224 72713 75906 77680 85381
4th Prize Rs.200/-
0269 0967 1422 1875 2343
6781 7287 7603 8262 8859
5th Prize Rs.100/-
1192 1965 2043 2612 3087
3734 5841 7461 8785 9599
6th Prize Rs.50/-
0038 1859 3637 4922 6249 8520
0234 2000 3858 5055 6602 8565
0313 2024 3871 5113 6770 8793
0419 2149 3955 5122 6876 8812
0492 2216 4068 5256 6962 9084
0542 2221 4271 5332 7019 9130
0756 2227 4356 5471 7046 9145
0817 2238 4376 5495 7087 9173
0909 2410 4406 5506 7214 9329
1201 2425 4414 5593 7303 9412
1210 2463 4447 5727 7519 9441
1225 2489 4498 5764 7656 9479
1244 2617 4540 5800 7662 9501
1588 3055 4565 5886 7745 9607
1625 3216 4636 5931 7775 9895
1635 3244 4666 6031 7778
1671 3449 4697 6213 8426

ABBLE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 362851
2nd Prize Rs.7000/- 12547
3rd Prize Rs.3500/-
08485 11522 29135 33533 35761
49378 71652 89820 89954 97996
4th Prize Rs.200/-
0185 0364 1535 2220 4504
6319 7104 8139 8519 8670
5th Prize Rs.100/-
0163 1281 2140 3420 3518
4226 6666 7011 8071 8228
6th Prize Rs.50/-
0269 1407 3221 5391 7051 8925
0284 1788 3228 5507 7322 8987
0505 1846 3445 5675 7452 9024
0543 1854 3541 5811 7483 9146
0654 2016 4100 5876 7521 9249
0754 2141 4115 6099 7591 9264
0757 2218 4152 6155 7664 9277
0868 2228 4288 6166 7855 9522
0892 2265 4459 6199 7933 9535
0949 2366 4662 6292 8113 9679
0996 2461 4718 6565 8143 9700
1001 2704 4812 6566 8193 9723
1014 2839 4942 6650 8330 9781
1015 2952 5077 6854 8449 9796
1180 2973 5110 6894 8583 9912
1339 3006 5255 7017 8622
1356 3074 5385 7042 8748

NALLANERAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 946876
2nd Prize Rs.7000/- 34898
3rd Prize Rs.3500/-
01619 03266 04364 17000 22307
30732 32821 56379 57369 79122
4th Prize Rs.200/-
3122 4002 5296 5479 5518
5636 5751 7003 9358 9467
5th Prize Rs.100/-
0746 1200 4219 4593 5570
5772 7213 7566 7786 8560
6th Prize Rs.50/-
0010 2008 3837 5610 7056 8541
0095 2082 3974 5637 7146 8551
0319 2181 4150 5725 7152 8611
0351 2246 4167 5958 7292 8661
0645 2337 4176 6035 7367 8913
0708 2421 4304 6053 7486 8949
0811 2766 4435 6186 7511 9009
0875 2834 4580 6190 7531 9563
0948 2866 4809 6210 7593 9604
1050 3016 4922 6235 7769 9629
1122 3046 4985 6346 7840 9662
1235 3190 5224 6536 8007 9765
1393 3455 5416 6566 8101 9773
1469 3482 5433 6599 8320 9811
1903 3494 5482 6700 8379 9821
1936 3589 5525 6976 8392
1954 3679 5531 7050 8397

SWARNALAXMI SERIES Dr No:19
1st Prize Rs.100000/- 735814
2nd Prize Rs.7000/- 55449
3rd Prize Rs.3500/-
16384 29806 38517 41184 52078
66345 72859 87493 91718 98456
4th Prize Rs.200/-
0298 1029 1154 3972 6557
6993 8340 8626 9930 9955
5th Prize Rs.100/-
0658 1045 2505 2761 3698
6492 7615 8514 8895 9437
6th Prize Rs.50/-
0085 1753 3753 4977 6859 8570
0089 1866 3818 5157 7009 8615
0103 1920 3821 5304 7201 8636
0425 2106 3896 5503 7235 8769
0539 2233 3915 5549 7246 8838
0613 2511 4032 5565 7301 9000
0629 2536 4055 5573 7454 9314
0849 2698 4214 5683 7456 9363
0906 2779 4234 5748 7596 9462
0928 2780 4285 5767 7704 9546
1017 2862 4311 5878 7804 9556
1077 3051 4401 5912 8061 9606
1216 3273 4500 6147 8150 9609
1243 3318 4643 6686 8302 9832
1248 3320 4673 6703 8310 9978
1426 3472 4789 6808 8370
1510 3640 4873 6840 8423

LION SERIES Dr No:19
1st Prize Rs.100000/- 523992
2nd Prize Rs.7000/- 49826
3rd Prize Rs.3500/-
14638 26850 37856 47809 57313
58164 62085 69799 71671 74654
4th Prize Rs.200/-
0189 0421 3134 4409 4828
6285 6646 8322 8663 9366
5th Prize Rs.100/-
0802 1663 4709 5443 6513
7340 7818 7945 8571 9203
6th Prize Rs.50/-
0112 1599 3331 5150 6873 8789
0159 1707 3476 5237 7038 8816
0184 1860 3478 5255 7082 8869
0191 2232 3507 5567 7446 8870
0306 2359 3685 5752 7477 8906
0393 2421 3817 5849 7585 9004
0477 2429 3908 5900 7596 9125
0503 2434 4011 5924 7798 9142
0531 2438 4083 6339 7887 9148
0566 2551 4234 6423 7991 9335
1010 2579 4622 6472 8000 9349
1112 2585 4787 6480 8088 9393
1122 2649 4853 6556 8209 9468
1155 2665 4926 6603 8220 9566
1250 2951 5029 6721 8438 9696
1332 2976 5106 6755 8637
1396 3059 5138 6781 8678

# నేడు రాహుల్ హైదరాబాద్ రాక

## కులగణనపై సమావేశం

## 400 మందితో సమాలోచనలు

**హైదరాబాద్, నవంబరు4,ప్రభాతవార్త:** సామాజిక న్యాయం సమానత్వంకు బాటలు వేసేందుకు తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన సామాజికంగా ఉండే అన్ని రుగ్మతల నివారణ చేసేలా పకడ్బందిగా వ్యూహం రూపొందించేందుకు రాహుల్‌గాంధీ హైదరాబాద్‌కు మంగళవారం రానున్నారు. హైదరాబాద్‌లో సుమారు రెండున్నర గంటల వ్యవదిలో ఆయన పర్యటన ఉన్నప్పటికి కులగణనపై వివిధ వర్గాలు,వివిధరంగాలకు చెందిన వారితో కలిసి వారి మనోగతం స్వీకరిస్తారు. మంగళవారం సాయంత్రం 4:45కి బేగంపేట విమానశ్రయంకు రాహుల్ చేరుకుంటారు. రోడ్డు మార్గంలో బేగంపేట నుంచి బోయినపల్లికి రాహుల్ చేరుకుంటారు. సాయంత్రం5:30కు గాందీఐడియాలోజి సెంటర్‌లో రాహుల్ సమావేశం మొదలవుతుంది సమగ్ర కులగణపై అభిప్రాయలు ఆయన తీసుకొంటారు. రాత్రి 7:10కితిరిగి ఢిల్లీకి వెళ్లిపోతారు.సాయంత్రం ఐదున్నర నుంచి ఆరున్నర మధ్యలో సుమారు 400 మందితో ఇంటరాక్ట్ అవుతారు. దేశంలోనే మొదటి సారి కులగణన ఈనెల 6 నుంచి ప్రారంభం కాబోతుండటంతో మేధావులు, ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనార్టీ సంఘాల నేతలతో భేటి అవుతారు.

# 5 కీలక నగరాల్లో అమరావతి

>> కోట్లు వెచ్చించింది. ప్రధానంగా పోడియం, క్లబ్‌హౌస్, వాటర్ పంప్ వంటి నిర్మాణాలు ఫ్లోర్‌లు ,ఫాల్ సీలింగ్ వంటి ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్ పనులు, ఎలక్ట్రిక్, ప్లంబింగ్ వంటి పనులు రోడ్లు మురుగునీటి పారుదల వ్యవస్థలు. ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు, చిల్లర్ యూనిట్‌ల ఏర్పాటు వంటిపనులు మిగిలాయి. వైకాపా ప్రభుత్వంహయాంలో ఈపనులకోసం రూ.80.38 కోట్లు వచ్చించినట్లుగా చూపించారు. ఈ ప్రాజెక్టుకు రుణం ఇచ్చిన హాడ్కోకు పనులు జరుగుతున్నట్లుగా చూపించేందుకు తూతూమంత్రంగా కొన్ని పనులు చేయించింది. కానీ ఒక్క టవరైనా అందుబాటులోకి రాలేదు. మొత్తం పనుల పూర్తికి పన్నులతో కలిపి రూ.524.70 కోట్లు ఖర్చవుతుందని సిఆర్డీఏ అంచనావేసింది. అంటే ఇప్పటికే ఖర్చు చేసి రూ.444.05 కోట్లు కలిపితే రూ.969.75 కోట్లు అవుతుంది.

వీటన్నింటిపై సుదీర్ఘ చర్చ తరువాత సిఎం చంద్రబాబు మాట్లాడుతూ సాంకేతిక కమిటీ నివేదికలోని 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లు మూసివేస్తున్నట్లు ప్రకటించారు. అమరావతి నిర్మాణాల్లో హైకోర్టు,అసెంబ్లీ భవన నిర్మాణాలు మినహా మిగిలిన పనులకు డిసెంబరు 31లోపు నూతన టెండర్లు ఆహ్వానిస్తామ న్నారు. అమరావతి నగరం చుట్టూ బైపాస్ రహదారుల నిర్మాణం జరుగుతున్నప్పటికి గతంలో నిర్ణయించినట్లు ఔటరు రింగు రోడ్డుతో పాటు ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు.

# 36 మంది దుర్మరణం

>> ప్రమాద సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నారు. ఘటన స్థలంలో ఏడుగురు మృతిచెందారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఓవర్‌లోడ్ కారణంతోనే బస్సు లోయలో పడి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంది వ్యక్తం చేశారు. వేగంగా సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను వెంటనే ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని సిఎం పుష్కర్‌సింగ్ ధామి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పౌరీ, అల్మోరా సంబంధిత ప్రాంతం ఆర్టీఓను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రమాదంపై ప్రధానినరేంద్రమోడీ స్పందిస్తూ మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2లక్షలు, క్షతగాత్రు లకు రూ.50వేలుచొప్పున ప్రధానమంత్రి సహాయ నిధినుంచి ఆర్థికసాయం అందచేస్తామని ప్రకటించారు.

ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామి వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని, తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను ఎయిర్‌లిఫ్ట్ చేయాలని సూచించారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలు, క్షతగాత్రులకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేసియా అందించాలని సిఎం ఆదేశించారు. ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని కమిషనర్ కుమాన్ డివిజన్‌కు ముఖ్యమంత్రి ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 05-11-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
చవితి రా.12.17
జ్యేష్ఠ ఉ.9.44
వర్జ్యం సా.6.09-7.50
దు.ఉ.8.33-9.19, 2) రా.10.18-11.04
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.4.30-5.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. బంధువులు సహాయ సహకారాలు అందిస్తారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. సోదరుల నుండి సాయం అందుతుంది.

**కర్కాటకం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**సింహం:** సంగీత, సాహిత్యాలపై నిజంగా ఆసక్తి చూపుతారు. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**కన్య :** శాస్త్ర సాంకేతిక రంగాలలోని వారికి కొంత ప్రోత్సాహకరంగా వుంటుంది. కొత్త కార్యక్రమాలు చేపడతారు.

**తుల :** ముఖ్యుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**ధనుస్సు:** ఆరోగ్యపరంగా కాస్త మెలకువ అవసరం. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఆకస్మిక ప్రయాణాలు.

**మకరం:** పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** కొత్త కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. నూతన పెట్టుబడుల నిదానం అవసరం.

**మీనం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటుపోటులు తప్పవు. గృహనిర్మాణ ఆలోచనలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### రాజధాని అమరావతి వరద ముంపు నివారణకై
# ఏడు రిజర్వాయర్ల నిర్మాణం: మంత్రి నారాయణ


సోమవారం సచివాలయం మీడియా సమావేశం లో మాట్లాడుతున్న మంత్రి పి.నారాయణ

**సచివాలయం,నవంబరు 4,ప్రభాతవార్త:** గత ప్రభుత్వం రాజధాన్ని మూడు ముక్కలాట చేసిందని పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు.సోమవారం సచివాలయం పబ్లిసిటీ సెల్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమరావతి తిరిగి నిర్మిస్తామని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత జూలై 29న ఇంజనీర్లతో సాంకేతిక కమిటీ ఏర్పాటు చేశాం. గతంలో నిలిచి పోయిన పనుల విషయంలో ఎలా ముందుకెళ్ళాలని దానిపై చీఫ్ ఇంజనీర్ల కమిటీ అక్టోబర్ 29న నివేదిక ఇచ్చింది. పాత టెండర్లు రద్దు చేసి కొత్తటెండర్లు ఎలా పిలవాలని 23 అంశాలతో నివేదిక ఇచ్చారు. కమిటీ ఇచ్చిన నివేదికను అథార్టీ ఆమోదించింది.కొత్తగా టెండర్లు పిలవాలని అథార్టీ నిర్ణయించింది. ఈ నిర్ణయంతో సిఆర్‌డిఏ కమిషనర్ ఏజెన్సీలతో మాట్లాడి టెండర్లు రద్దుచేసి కొత్తగా టెండర్లు పిలుస్తారు. డిసెంబర్ నెలాఖరుకు టెండర్లు దాదాపు పూర్తిచేస్తాం.అసెంబ్లీ హైకోర్టు ఐకానిక్ భవనాలకు జనవరి నెలఖరులోగా టెండర్లు పూర్తి చేస్తాం, ప్రపంచ బ్యాంకు రూ.15వేల కోట్లు రుణం ఇచ్చేందుకు అంగీకరించింది.వరద పనులను త్వరితగతిన పూర్తిచేయాలని వరల్డ్ బ్యాంక్ సూచించింది. సీడ్ కెపిటల్‌లో 48కిమీ మేర కాల్వలు వస్తున్నాయి.కేపిటల్ సిటీ వెలుపల రెండోదశలో వరద నివారణ పనులు చేపట్టాలి. వరద నివారణ పనులకు నెదర్లాండ్స్ నివేదిక ఇచ్చింది,ఇందులో భాగంగా క్యాపిటల్ లోపల నాలుగు రిజర్వాయర్లు, క్యాపిటల్ బయట భాగంలో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తామన్నారు. రెండో దశ వరద నివారణ పనులకు సమగ్ర నివేదిక తయారీకి అథార్టి ఆమోదం తెలిపింది. అమరావతి చుట్టూ బైపాస్‌రోడ్డు వచ్చినా ఔటర్, ఇన్నర్ రింగ్‌రోడ్లు ఉంటాయని మంత్రి వివరించారు.

# రాష్ట్రంలో త్వరలో స్మార్ట్ పోలీసింగ్
### ప్రతి జిల్లాలో సైబర్‌పోలీసు స్టేషన్లు: హోంమంత్రి అనిత



**తిరుపతి,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసుశాఖలో అందుబాటులోకి తీసుకువచ్చి, ఇనుమడింపజేసి స్మార్ట్‌పోలీసింగ్ విధానాన్ని అమలుచేస్తామని రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఆడపిల్లల కేసుల విషయంలో చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఎవరైనా తప్పుచేయాలంటే భయపడేలా పోలీసులు పనితీరు ఉండాలన్నారు. ఇప్పటికే ఉన్న పనితీరులో మార్పుకనబడాలని, నేరస్థులపట్ల మరింత కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. సోషల్‌మీడియాపై నిఘా ఉంచేందుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సైబర్ పోలీసుస్టేషన్‌లు ఏర్పాటుచేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. తిరుపతిజిల్లాలో ఇటీవల జరిగిన చిన్నారి హత్యాచారం, హత్యఘటనపై ఆమె స్వయంగా వచ్చి బాధిత కుటుంబానికి ఓదార్పునిచ్చారు. అనంతరం ఐజి శ్రీకాంత్,డిఐజి షిమోషి బాజ్‌పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, చిత్తూరుజిల్లా ఎస్పీ మణికంత చందోలు.అదనపు ఎస్పీలు, డిఎస్పీలు,సిఐలతో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు.నేరస్తులకుపోలీసులు సింహస్వప్నంలా మారాలన్నారు.

## తిరుమల సమాచారం

# 28నుండి పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు
### 27న అంకురార్పణ, డిసెంబరు 2న గజవాహనం, 6న పంచమీతీర్థం



**తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి జరిపించే బ్రహ్మోత్సవాల తరహాలోనే తిరుచానూరులో కొలువైన పట్టపురాణి శ్రీపద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 28వతేదీ నుండి డిసెంబరు 6వరకు తొమ్మిది రోజులు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 27వతేదీ బుధవారం సాయంత్రం అంకురార్పణ, 28వతేదీ గురువారం ధ్వజారోహణం, డిసెంబర్ 2న సోమవారం గజవాహనం, 3న మంగళవారం స్వర్ణరథం,రాత్రికి గరుడవాహనం, చివరగా డిసెంబర్ 6వతేదీ శుక్రవారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు నిర్వహిస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలోనే తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి,జెఇఒ వీరబ్రహ్మం,డిప్యూటీ ఇఒ ప్రశాంతి ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారి వాహనసేవలు ఉదయం 8గంటల నుండి 10గంటలవరకు, రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో విశేషమైన పంచమీతీర్థానికి తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల నుండి లక్షలామంది భక్తులు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఇందుకు భారీగా భద్రతా ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నారు.

# నూతన యాప్‌ను ప్రారంభించిన ఎన్నికల అధికారి సుధాకర్
### నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఓటర్ల పోలింగ్ కేంద్రాల తాజా సమాచారం


కొత్తగా రూపొందించిన ఓటర్ల వివరాల యాప్,వెబ్‌సైట్‌లను సోమవారం ప్రారంభిస్తున్న ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి సుధాకర్

**గుంతకల్లురైల్వే,నవంబరు 4,ప్రభాతవార్త:** రానున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునే ఓటర్ల(రైల్వే కార్మికుల)సౌకర్యార్థం గుంతకల్లు డివిజన్ కొత్తగా ఆధునిక,సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రత్యేక యాప్,వెబ్‌సైట్‌లను డివిజనల్ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి/అదనపు డిఆర్ఎం సుధాకర్‌లు ప్రారంభించారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని తన ఛాంబర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ అధికారి జయశంకర్ చౌహాన్‌తో కలిసి యాప్, వెబ్‌సైట్‌లను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరుగబోయే రహస్య బ్యాలెట్ ఎన్నికలు-03-2024లో ఓటు హక్కును వినియోగించుకోవాలనుకునే ఔత్సాహికులైన ఓటర్లు తమ ఓటు,పోలింగ్ కేంద్రాల వివరాలను ఎలాంటి ఇబ్బందులు పడకుండ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈయాప్ చాలా ఉపయోగపడుతుం దన్నారు. ఓటర్ల సౌలభ్యం కోసం సీనియర్ డిపిఓ కార్యాలయం ఐటీ విభాగం సాంకేతిక సహాయకులు సంపత్‌కుమార్, సిబ్బంది ఈ యాప్,వెబ్‌సైట్‌లను రూపొందించారన్నారు. **ఓటర్లు తమ ఓటు వివరాలను యాప్ లో ఎలా తెలుసుకోవాలి :** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో పనిచేసిన/పనిచేస్తున్న అర్హులైన నాన్-గెజిటెడ్ సిబ్బంది "వేర్ ఈజ్ మై ఓట్" యాప్‌లోకి వెళ్లి తమ పిఎఫ్ నెంబర్ లేదా హెచ్ ఆర్ఎంఎస్ ఐడి ద్వారా సెర్చ్ చేయాలి. ఉద్యోగి పేరు,పిఎఫ్ నెంబర్,వృత్తి,పనిచేస్తున్న విభాగం పేరు,పనిచేస్తున్న స్టేషన్,ఓటు వినియోగించుకునే పోలింగ్ కేంద్రం పేరు,పోలింగ్ కేంద్రం/ బూత్ నెంబర్,బూత్‌లోని ఓటర్ల క్రమ సంఖ్య నెంబర్,డివిజన్ పరిధిలోని ఓటర్ల జాబితాలోని క్రమసంఖ్య నెంబర్ వంటి సమగ్ర సమాచారం వివరాలు ఉంటాయి. ఈ వివరాలతో కూడిన ప్రింట్ ఔట్‌ను తీసుకుని,పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఎన్నికలఅధికారులకు చూపించి రైల్వే ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకోవచ్చని వారు వివరించారు.

# సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులు
### రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నా: తిరుమలలో హోంమంత్రి అనిత



**తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆమె చెప్పారు. రెండురోజుల జిల్లాపర్యటనలో భాగంగా సోమవారం ఉదయం తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్న హోంమంత్రి అనితకు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. మహిళలకు, చిన్నారులకు రక్షణ కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**ఉపమాక ఆలయాన్ని అభివృద్ధి చేయండి:** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో కొలువైన కల్కి వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిపై హోంమంత్రి అనిత టిటిడి ఇఒ జె.శ్యామలరావుతో చర్చించారు. శ్రీవారి దర్శనానంతరం ఆమె ఇఒను కలిశారు. 2015లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో టిటిడిలో ఆలయం భాగస్వామ్యమైందన్నారు. ఆలయానికి సంబంధించి గర్భగుడి, మూలవిరాట్‌ను పునరుద్ధరించాలని కోరారు. దశావతారాలలో చివరిదైన కల్కి వేంకటేశ్వరస్వామిగా దర్శనమిచ్చే ఆలయాలలో ఇది ఏకైక క్షేత్రమని ఆలయ చరిత్రను, ప్రాశస్త్యాన్ని వివరించారు. ఆలయంలో మిగిలిన అభివృద్ధి పనులు పూర్తిచేయాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ షెడ్డు, కల్యాణ మండపం, రోడ్లవిస్తరణ, అన్నదానభవనం, గోశాలవిస్తరణ, గోవుల పోషణ, పుష్కరిణిగా భావించే బంధుర సరస్సు.డార్మిటరీ, విశ్రాం తిగదులు,మంచినీటి వసతి ,పోటు నిర్మాణాలు చేపట్టాలని కోరారు. దీనిపై ఇఒ శ్యామలరావు సానుకూలంగా స్పందించారు.

# సమష్టి కృషితో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుదాం
### పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయండి: జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్



సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యప్రసాద్

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమినేతలు అధికార యంత్రాంగం సమిష్టిగా పనిచేసి రాష్ట్రంలోనే శ్రీసత్యసాయి జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం పుట్టపర్తిలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు అంకిత భావంతో పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఆయాశాఖలపై అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, కొన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కాలేదని, భవిష్యత్తులో ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. కరువు పీడిత జిల్లాగా పిలువ బడుతున్న ఈ ప్రాంతాన్ని అన్నిరకాలుగా సవాళ్ళు అధిగమించి ప్రగతి పథం దిశగా నడిపించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా అభివృద్ధి కోసం పరితపిస్తున్నారన్నారు. ఆయన కృషికి జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. సత్యసాయి జిల్లా ప్రపంచ వ్యాప్తంగా గొప్ప గుర్తింపును, గౌరవాన్ని కలిగి ఉందని, ఇక్కడి ప్రజాప్రతినిధులు కూడా ఎంతో అనుభవజ్ఞులన్నారు. ఆధ్యాత్మికతకు సేవకు నిలయమైనజిల్లాను సత్యసాయి ఆశీస్సులతో ముఖ్యమంత్రి చొరవతో సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ నిరంతరం శ్రమించాలన్నారు. జిల్లాను పారిశ్రామిక హబ్‌గా చేయాలన్నది ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. జిల్లాలో అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల వనరులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని సత్ఫలితాలను సాధించాలన్నారు. అన్ని రంగాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమైక్యంగా కృషి చేయాలని, జిల్లా అభివృద్ధి కోసం అన్నిఅంశాలపై దృష్టి సారిస్తామన్నారు. పెండింగ్ బిల్లులను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళి విడుదల చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి పేర్కొన్నారు. తన నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ ఎలా తీసుకుంటానో అలాగే శ్రీసత్యసాయి జిల్లా అభివృద్ధికి చొరవ చూపుతానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సమీక్షా సమా వేశంలో వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బిసి సంక్షేమ,చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, హిందూపురం ఎంపి బి.కె. పార్థసారథి, ఎమ్మెల్యేలు కందికుంట వెంకట ప్రసాద్, పల్లె సింధూర రెడ్డి, ఎం.ఎస్. రాజు, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిబంధనలు ఉల్లంఘించిన అంబటి
### జగన్ బొమ్మతో ఉన్న చొక్కాధరించి శ్రీవారి దర్శనం

**తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ పవిత్రతను మరింత కాపాడుతామని అధికార కూటమి ప్రభుత్వం గట్టిగా ప్రకటించిన నేపథ్యంలో వైసిపి నేత, మాజీమంత్రి అంబటి రాంబాబు ఏకంగా జగన్ బొమ్మతో ఉన్న చొక్కా ధరించి స్వామివారిని దర్శించుకోవడం విమర్శలకు తావిచ్చింది. ఆదివారం తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అంబటి రాంబాబు సోమవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్‌లో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలోపలకు సాధారణంగా రాజకీయ పార్టీల జెండాలు, చిహ్నాలు, స్టిక్కర్లతోఉన్న వారిని, వస్తువులను తిరుమలకు అనుమతించరు. ఆలయంలోనికి అస్సలు పంపరు. అలాంటిది వైసిపి నేత కావడంతో టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది కూడా వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ లో ఈయన ధరించిన చొక్కాపై జగన్ బొమ్మ ఉన్నప్పటికీ అనుమతించారు. తిరుమలలో, టిటిడిలో ఇప్పటికీ గత ప్రభుత్వంతో అనుకూలంగా వ్యవహరించిన, వైసిపికి అభిమానులుగా ఉన్న ఉద్యోగులు, అధికారులు విధుల్లో అదే హోదాల్లో కొనసాగుతున్నారు. అయినా టిడిపి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం అంబటి రాంబాబు జగన్ స్టిక్కర్‌తో ఉన్న చొక్కాధరించి రావడంతో ఇప్పుడు సంచలనంగా మారింది. మరీ ఈ నిబంధనలు ఉల్లంఘించడంపై టిటిడి అధికారులు, ప్రభుత్వం ఎవరిపై వేటు వేస్తుందో చూడాల్సిందే. మరీ వైసిపి నేత వ్యవహారంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరవు: మాజీ మంత్రి రోజా


సోమవారం మీడియాతో మాట్లాడుతున్న రోజా

**శ్రీకాళహస్తి,నవంబరు 4 ప్రభాతవార్త:** 'రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలతో పరిపాలన సాగిస్తున్నారని, మహిళలకు రక్షణ కరువైందని,ఎటు చూసినా మానభంగాలు, కాల్చివేయడాలతో శాంతి భద్రతలు పూర్తిగా మృగ్యమయ్యాయని మాజీ మంత్రి ఆర్‌కె రోజా ధ్వజమెత్తారు.కార్తీక సోమవారం శివయ్య దర్శనం కోసం వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడుతూ డెప్యూటీ సిఎం కుంభకర్ణుని నిద్రలో ఉంటూ మెల్కొన్నట్లు సెటైర్లు వేస్తూ స్టెప్పులు వేసినట్లు వ్యవహరిస్తున్నారన్నారు.పవన్‌కళ్యాణ్ తన నియోజకవర్గం గొల్లప్రోలులో మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ మారలేదని కొందరు అధికారులు తీరులో మార్పు రాలేదన్నారు.ఇదే పరిస్థితి ఇలాగే ఉంటే హోంశాఖను తాను తీసుకోవాల్సి వస్తుందని వ్యాఖ్యానించారంటే రాష్ట్రంలో మహిళా మంత్రి హోం శాఖను నిర్వహించలేరనే కదా? అని రోజా విమర్శించారు.దీనిని బట్టి రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థమౌతుందన్నారు.గతంలో జగన్ తీసుకొచ్చిన దిశ యాప్ కానీ మహిళా పోలీసు స్టేషన్లు తెస్తే వాటిని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. 125 రోజుల పాలనలో 100కు పైగా మహిళలపై దౌర్జన్యాలు జరగటం గమనించదగ్గ విషయం అని రోజా ధ్వజమెత్తారు.ప్రభుత్వం విఫలమని ఆ శాఖ మంత్రి చెప్పారు కాబట్టి హోం మంత్రి రాజీనామా చేయాలన్నారు. పరిపాలించాల్సింది మంత్రులు కాదు.అన్ని పగ్గాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతిలో ఉంది. చంద్ర బాబుఫేయిల్, పవన్ ఫేయిల్, హోంమంత్రి జీరో. ఐదేళ్ళ పాలనలో ఎప్పుడైనా మహిళలపై అత్యాచారాలు జరిగాయా? మీకు కావాల్సిన పోలీసులను వేసుకున్నది కూటమి ప్రభుత్వ అధికారులే కదా?మరి వారు పని చేయని వారితో ఎందుకు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు?అధికారుల చేత పని చేయించాల్సిన బాధ్యత వారు పని చేయకుంటే చర్యలు తీసుకునే సత్తాలేదా? అని రోజా ప్రశ్నించారు.జగన్‌ను పడగొట్టిన పవన్ కళ్యాణ్‌కు పీఠాపురం వరదల్లో మునిగిపోతే షూటింగ్‌లో తైతక్కాలాడారు తప్ప మూడు నెలల ముందు ఓఆడబిడ్డపై అత్యాచారం జరిగితే ఏం చేసారని ప్రశ్నించారు.అంతామంచి జరిగితే మా ఘనత,విఫలమైతే ఎవరిమీదనో తోసేయటం పరిపాటి అయ్యిందని రోజా ధ్వజమెత్తారు.ఈ విలేకరులసమావేశంలో ఆమెతో పాటు మాజీ ధర్మ కర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.

# షార్‌లో అధికార భాష హిందీ డైమండ్ జూబ్లీ వేడుకలు


సోమవారం శ్రీహరికోటలో హిందీ డే వేడుకల్లో ప్రజ్వల్-2024 సంచికను విడుదల చేస్తున్న దృశ్యం

**శ్రీహరికోట (తడ), నవంబరు 4 ప్రభాతవార్త:** భారత అధికార భాష డైమండ్ జూబ్లీ ఇయర్‌గా జరుపుకుంటున్న నేపథ్యంలో అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలోను తొలి కార్యక్రమాలు చేపట్టారు. డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఈ కార్యక్రమాలు ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటిదాకా 1949 నుంచి ప్రతి సెప్టెంబర్ 14ను హిందీ డేగా జరుపుకుంటూ ఈ సంవత్సరానికి 75 సంవత్సరాలు పూర్తయ్యాయని ఈ సందర్భంగా చెప్పారు. సోమవారం డాక్టర్ బ్రహ్మప్రకాష్ హాల్లో జరిగిన కార్యక్రమంలో అంతకుముందు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు షార్ డైరెక్టర్, ఇతర శాస్త్రవేత్తలు బహు మతులు అందజేశారు. హిందీ మాగజైన్ ప్రజ్వల్-2024 సంచికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ సయ్యద్ హమీద్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, పలువురు డిప్యూటీ డైరెక్టర్లు, ఇస్రో ఉద్యోగులు, స్టుడెంట్లు పాల్గొన్నారు.

# ఐపిఎల్ తరహాలో ఎపిఎల్ నిర్వహిస్తాం
### : ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** త్వరలోనే మూలపాడు క్రికెట్ స్టేడియంలోని రెండో గ్రౌండ్ అందుబాటులోకి వస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. ఇక్కడి మైదానాన్ని సందర్శించిన అనంతరనం ఆయనా మాట్లాడారు. మూలపాడులో సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. 175 నియోజకవర్గాల్లో క్రికెట్ గ్రౌండ్లు ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఐపీఎల్ తరహాలో ఏపీఎల్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఏసీఏ తరపున మూలపాడులో ఏడాదిలోపు క్రికెట్ అకాడమీ వస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలోని క్రికెట్ క్రీడా కారుల వెలికితీతకు కృషి చేస్తున్నట్లు వివరించారు. మూలపాడుకు అన్నీ అనుకూలిస్తే గోల్ఫ్ కోర్స్ వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో మంగళగిరి, మూలపాడులో రెండు క్రికెట్ స్టేడియాలు ఏడాదిలోపు అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో కొత్త తరహా విష జ్వరాలు

**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పల్లెల నుంచి నగరాల వరకు నూతన తరహా విష జ్వరాలు ప్రబలాయి. ఒక్కపట్టాన మందులకు మాట వినని ఈ జ్వరాల బారిన పడి రోగులు అవస్థలు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో జీజీహెచ్. సీహెచ్‌సీలు జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నాయి. పీహెచ్‌సీల్లో అదే పరిస్థితి ఉన్నా కొన్ని ఆస్పత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండటం లేదు, దగ్గు, జలుబుతో బాధితుల గొంతు కూడా మారుతోంది. ఎన్నడూ లేనివిధంగా కీళ్ల నొప్పులు వేధిస్తున్నాయి. విపరీతమైన తలనొప్పి, తగ్గినట్లే తగ్గి 102 డిగ్రీల నుంచి 104 వరకు శరీర ఉష్ణోగ్రత ఉంటుంది.ఈ పరిస్థితుల్లో రోగులు భయాందోళనలకు గురవుతున్నారు. వైద్యుల్లోనూ బాధితులు కనిపిస్తున్నారు. ఇంట్లో ఒకరికి ఈ జ్వరాలు వస్తే అందరికి శోకు తున్నాయి. సాధారణంగా విషజ్వరాలు మూడు రోజుల్లో తగ్గుముఖం పడతాయి.ఈ జ్వరాలు ప్రస్తుతం 7 నుంచి 10 రోజులు వేధిస్తోంది. ఇన్‌ఫెక్షన్ తీవ్రతను చూపే సీఆర్పీ త్వరగా పెరిగిపోతోంది. సాధారణంగా వైరల్‌జ్వరం నిర్ణీత కాలపరిమితిలో దానంతట అదే తగ్గుతుంది. వైరస్ చక్రం ముగింపునకు సమీపిస్తున్న కొద్ది లక్షణాలు తగ్గుతాయి. ఈ సారి కాస్త భిన్న పరిస్థితులు ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, తాజా ఆహారం తీసుకుంటూ రోగ నిరోధకశక్తిని పెంచే మందులు వాడాల్సి ఉంటుం దని వైద్యులు సూచిస్తున్నారు. ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారైతే అడుగు తీసి అడుగు వేసేందుకు అవస్థలు పడుతున్నారు. విజయవాడ, గుంటూరు,ఏలూరు, కాకినాడ, విశాఖ,రాజ మహేంద్రవరం,కాకినాడ.నెల్లూరు తదితర నగరాలతోపాటు పల్లెల్లో జ్వరాలు అధికంగా ఉంటున్నాయి.ఈ జ్వరాల నివారణకు అత్యవసర వైద్య సహాయక చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యులను, మందులను అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల రైల్వే పిసిపిఓగా మోహన్‌రాజాకు అదనపు బాధ్యతలు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 4,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్(పిసిపిఓ)గా ఆర్ మోహన్‌రాజా అదనపు బాధ్యతలను చేపట్టాలని రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. గతంలో రాష్ట్రంలోని గుంటూరు డిఆర్ఎంగా పనిచేసి ప్రస్తుతం ఐసిఎఫ్ పిసిపిఓగా పనిచేస్తున్న మోహన్‌రాజాను ఈ నెల 5-11-2024 నుండి 20-12-2024వరకు దక్షిణ మధ్య రైల్వే పిసిపిఓగా అదనపు విధులను/బాధ్యతలను అప్పగిస్తూ రైల్వే బోర్డు అండర్ కార్యదర్శి దివాకర్ డిరుడోల సోమవారం ఆదేశాలు జారీ చేశారు. దీంతో నేటి(మంగళవారం)నుంచి డిసెంబరు 20వరకు ఆయన దక్షిణ మధ్య రైల్వే పిసిపిఓగా విధులు నిర్వర్తించనున్నారు.


CSB Bank

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 11th November 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs."

| S. No | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on date 01.11.2024 | Weight (Grams) |
|---|---|---|---|---|---|
| | VIJAYAWADA | | | | |
| 1 | ARUMALLA SREEDHAR REDDY | 3019101 | 1 | 104302.79 | 20 |
| 2 | BETHAPUDI SESHU KUMAR | 7905751 | 3 | 688559.31 | 130.3 |
| 3 | DIVJAP SINGH KOHLI | 3993993 | 3 | 2957919.18 | 563.9 |
| 4 | GAJULA SIVA KUMAR | 7674393 | 2 | 108957.65 | 28 |
| 5 | GIRIJALA RAMBABU | 7448778 | 1 | 97631.77 | 18.6 |
| 6 | GUDE LAKSHMI PRASANNA | 7886163 | 2 | 2197326.79 | 415.1 |
| 7 | INDUPALLI VALLI PADMA | 7387220 | 2 | 707291.27 | 132.8 |
| 8 | JINAKALA NAGARAJU | 7731952 | 1 | 570455.14 | 108.2 |
| 9 | KASAIAH GUNTU | 7900005 | 1 | 572306.01 | 108 |
| 10 | KONGITALA MAHESH | 7556932 | 2 | 751051.38 | 137.3 |
| 11 | KURICHETI ANJANEYULU | 4328526 | 2 | 1238479.09 | 233.6 |
| 12 | MALEMPATI SAI SREE | 7900942 | 1 | 666957.72 | 125.8 |
| 13 | MALLIKHARJUNA RAO CHOKKARA | 7910875 | 2 | 1354349.86 | 250.9 |
| 14 | MATHI SREENIVASA RAO | 4331086 | 2 | 205744.69 | 42 |
| 15 | MOHMMED BEIG | 7907372 | 2 | 387901.65 | 73.5 |
| 16 | PAKALAPATI PAVAN KALYAN | 7614635 | 4 | 477870.26 | 88.4 |
| 17 | PALUTLA SITHA MAHA LAKSHMI | 7341530 | 1 | 261521.8 | 61 |
| 18 | POKALA VENKATESWARA RAO | 4220006 | 1 | 1558067.52 | 296.8 |
| 19 | PONNAPALLI RENU KUMAR | 7896614 | 1 | 189577.71 | 36.1 |
| 20 | PRATURU SATISH | 7506925 | 1 | 187999.07 | 36 |
| 21 | RAYANA KALPANA | 7439692 | 1 | 480538.66 | 91.4 |
| 22 | RAYANA PREM KUMAR | 7440427 | 1 | 302960.48 | 57.5 |
| 23 | SHAIK MASTAN VALI | 7527792 | 1 | 821402.77 | 173 |
| 24 | SUDHAKAR REDDY PAGADALA | 1597257 | 4 | 2646801.68 | 535 |
| 25 | TALLURI SRAVANI | 2654768 | 1 | 43385.01 | 12 |
| 26 | UPPALAPATI ANUPAMA | 7455104 | 1 | 612632.47 | 129.4 |
| 27 | VANGAPANDU PHANI KUMAR | 7785573 | 1 | 193528.5 | 52 |
| 28 | YARA SREENIVASU | 4311221 | 1 | 61365.33 | 16 |
| | MACHILIPATNAM | | | | |
| 29 | BONAM VENKATA RATNAM | 7481376 | 1 | 23358.33 | 8.2 |
| 30 | GANDAM CHIRANNJEVI | 7553542 | 1 | 68823.61 | 13.5 |
| 31 | KHAJA MOHIDDIN | 4668742 | 1 | 19837.12 | 4 |
| 32 | KOLLU NAGA HEMANTH KUMAR | 4458095 | 1 | 125051.32 | 23.7 |
| 33 | PEDASANAGANTI RAVI KIRAN | 7479875 | 1 | 185804.43 | 35.3 |
| | GANNAVARAM | | | | |
| 34 | MADDIRALA KIRAN KUMAR | 7914508 | 3 | 586319.79 | 110.5 |
| 35 | NIMMAKURI PREM KUMAR | 7648786 | 2 | 51685.99 | 10.7 |
| 36 | SARIHADDU VENKATA RAMANA | 7883913 | 2 | 215517.13 | 41.6 |
| 37 | SHAIK MASTAN VALI | 7630576 | 2 | 267350.8 | 49.5 |
| | HANUMAN JUNCTION | | | | |
| 38 | KURAPATI NAGABABU | 7651673 | 1 | 26202.87 | 5.1 |
| 39 | MARELLA RAMESH | 7827766 | 1 | 31228.07 | 6 |
| 40 | MATTA NAGABABU | 7910283 | 1 | 33284.5 | 6.6 |
| 41 | PRATTIPATI BALAYESU BABU | 7899800 | 4 | 265997.12 | 49.6 |
| 42 | TANGELLAMUDI RAJASEKHAR | 7906393 | 3 | 93928.21 | 18.1 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

VIJAYAWADA (KRISHNA) | 05 NOVEMBER 2024

వార్త

మిక్కిలి ధనం కానీ, గొప్ప విద్య కానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

-ప్లినీ

# భూ సమస్యల తిప్పలు తప్పేదెప్పుడు?

భూ హక్కుల రికార్డును పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూయజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి, భరోసా కల్పించడానికి తెలంగాణలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ చట్టం ఇంకా బాలారిష్టాల నుంచి బయటపడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ ఎంతోమంది భూయజమానులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో, ఎవరు పరిష్కరిస్తారు తెలియని మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి ఈ చట్టం అమలులో ఉన్న లోపాలను సరిదిద్ది పరిష్కరించేవైపు అడుగులు వేస్తామని పాలక పెద్దలు హామీ ఇచ్చి, ఒక కమిటీనికూడా నియమించారు. అయినా అవి నేటికీ కార్యరూపం దాల్చలేదనే చెప్పొచ్చు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణిలో వస్తున్న దరఖాస్తుల్లో అధికశాతం ధరణికి సంబంధించినవే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేనాటికి దాదాపు రెండున్నర లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, మొన్నటి మార్చినెలలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌తో ఒకటిన్నర లక్షకుపైగా దరఖాస్తులకు పరిష్కారం చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికల కోడ్ రావడంతో తాత్కాలికంగా కొంతకాలం బ్రేక్ పడింది. కానీ మళ్లీ కొత్తగా మరో లక్షకుపైగా దరఖాస్తులు ప్రభుత్వానికి అందినట్లు చెపుతున్నారు. ఇలా నెలలతరబడి భూసమస్యలు పెండింగ్‌లో పడిపోవడంతో దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు, మరికొందరు అవినీతి అధికారులు వేలాది నుంచి లక్షలాది రూపాయల లంచాలు వసూలుచేసుకుంటున్నారు. వాస్తవంగారెవెన్యూ శాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకతతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారిపోయింది. గతంలోనే ఆనాటి ప్రభుత్వ దృష్టికి కూడా ఈ సమస్యలు వచ్చాయి. వాటిని పరిష్కరించేందుకు నాటి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినా, ప్రభుత్వంలో కీలక బాధ్యత వహిస్తున్న ఉన్నతాధికారి ఒకరు మెకాలొడ్డడంతో ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారైంది. కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటై దాదాపు యేడాది కావొస్తుంది. సమీక్షలు సమావేశాలకు అధ్యయనాలతో కాలం గడుపుతున్నారే తప్ప సమస్యల పరిష్కారంవైపు ఒక్కఅడుగు ముందుకు పడలేదనే చెప్పొచ్చు. ధరణిపోర్టల్ స్థానంలో సరికొత్త నూతన చట్టానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు ప్రకటించారు. అది ఎప్పుడు తెస్తారో?ఎప్పటి నుండి అమలు చేస్తారో? తదితర ప్రశ్నలకు జవాబులు లభించడం లేదు. అసలు సంస్కరణలు, చట్టాలు ఏవితెచ్చినా అవి ప్రజలకు ఉపయోగ పడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణసాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా?వారికి ఆమేరకు నైపుణ్యంఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని చట్టాలు తేవాలి. అంతేకాదు ఈ నూతన చట్టాల వల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయా? అవి ఎవరు పరిష్కరిస్తారు? తదితర కోణాల్లో కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఈ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గూర్చి గత పాలకులు అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు గతపాలకులు కూడా ఎన్నోచట్టాలుచేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడంలేదు. దశాబ్దాల తరబడి వేలాది కేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. వాస్తవంగా భూముల విషయంలో నిజాంకాలం నుండి పటిష్టమైన చట్టాలులేవనే చెప్పొచ్చు. ఏకగవాక్ష ప్రధానంగా భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, పట్టాల జారీ అన్నీ ఒకేరోజు, ఒకే కార్యాలయంలో జరిగేలా నిబంధనలను చట్టంలో పొందుపరిచారు. ఇది తప్పులు లేకుండా పొరపాట్లు జరగకుండా అమలైతే రైతులకు ఎంతో మేలు జరిగిఉండేది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా లేవు. ఆధార్‌కార్డులో ఒక నెంబర్ పొరపాటున పడినా, పేరులో ఒక అక్షరం పొరపాటున వచ్చినా నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉన్నాయి. కొందరు ఉద్యోగులు చేసిన పొరపాట్లకు ఆమాయకరైతులు భారీమూల్యం చెల్లించుకొంటున్నారు. గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడంతో కొత్త దళారులు పుట్టుకువచ్చారు. గతంలో వందల్లో అయిపోయే పని ఇప్పుడు ఏకంగా వేలేకాదు, లక్షల రూపాయల చేతులు మారుతున్నాయి. ఫలితంగా అవినీతి ఏ మాత్రం తగ్గలేదు. రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుతున్న బాగోతం పరిశీలించినా అక్కడ దళారులు ఏ రూపంలో ఉన్నారనే విషయం ఆ ప్రాంత ప్రజలందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. ఇప్పటికైనా పాలకులు ఈవిషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తమ చుట్టూ ఉన్న భజనపరులతో కాకుండా ఇతర ఏజెన్సీల ద్వారా తెప్పించుకోగలిగితే నిజాలు తెలుస్తాయి. గతంలో ఈ విషయంలో జోక్యంచేసుకున్న నేతలు చేతులే కాదు ఇళ్లు ఒళ్లుకాల్చుకొని ముఖ్యమంత్రి పదవిని కోల్పోయినవారు కూడా ఉన్నారు. అంతెందుకు మొన్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి అవమానకర పరాజయం పాలు కావడానికి ప్రధాన కారణాల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్టు కూడా ఒకటి. అందుకే అక్కడ తెలుగు దేశం, జనసేన, బిజెపిల కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే ఆ చట్టాన్ని రద్దుచేశారు. భూముల విషయంలో ఏనిర్ణయం తీసుకొన్నా గతంలో జరిగిన పొరపాట్లు వాటి వల్ల రైతులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని కోణాల్లో ఆలో చించి కొత్తచట్టానికి శ్రీకారం చుట్టాలి.

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.



ఆస్కార్‌వైల్డ్

మన ప్రవర్తనలో ముందుగా మార్పు వస్తే, సహజంగానే ప్రపంచంలోనూ మార్పు వస్తుంది.



షేక్స్పియర్

# ప్రజావాక్కు



## చర్యలు తీసుకోవాలి

గత ప్రభుత్వం విశాఖ రుషికొండ పై 430 కోట్ల రూపాయలతో నిర్మించిన భవన నిర్మాణంలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని, తవ్వితే చాలామంది అధికారులు పోతారని ముఖ్యమంత్రి స్వయంగా చెప్పారు. అక్రమాలు జరిగాయనడంలో ఎటువంటి సందేహం లేదు. అప్పట్లో ఆకట్టడాన్ని చూడటానికి కూడాపాలకులు అనుమతి ఇవ్వలేదు. అసలు కట్టడమే అక్రమం, దండగమారి వ్యయం! ఆపైన కాంట్రాక్టుల్లో, కొనుగోళ్లలో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయి. వీటిపై పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం, న్యాయస్థానం నివేదికకోరడం కూడా జరిగింది. ముఖ్యమంత్రి న్యాయస్థానం ఆదేశిస్తే చర్యలు తీసు కునే విధానం నుండి ప్రభుత్వ బాధ్యతగా అవకతవకలపై చర్యలు తీసుకోవాలి. తవ్వితే అనేది ముఖ్యమంత్రి ఇష్టాయిష్టాలపై జరిగే తంతుగా భావిస్తే అది కూడా తప్పిదమే అవుతుంది? పాలకులు ప్రజాధనానికి ధర్మకర్తలు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పండ్ల తోటల పెంపకంపై దృష్టి

కేంద్రం ఇటీవల ప్రారంభించిన సమగ్ర పండ్ల పెంపకం కార్యక్రమాన్నితెలంగాణ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి ఎందుకంటే తెలంగాణకు ఉండే భౌగోళిక నమూనా ఆధారంగా 47 శాతం భూములు ఎర్ర చెక్క నెలలు కాబట్టి ఈ ప్రాజెక్ట్ సక్సెస్ అవుతుంది. మామిడి దానిమ్మ కొబ్బరి వంటి పండ్ల పెంపకం చేపట్టడం ఉపాధి హామీకి మంచి ఆలంబన అవుతుంది. ఈ ప్రాజెక్ట్ చేపట్టడం వల్ల కూలీలకు పని దినాలు కల్పించడంతో పాటు పండ్లపెంపకం ద్వారా వచ్చే ఆదాయంతో పాటు అంతర పంటల సాగు కూడా చేసుకోవచ్చు.

-భారత అవినాష్, జనగామ

## జర భద్రం

కొందరు బాబాలు, స్వామీజీల ముసుగులో అమాయక ప్రజలను మోసగిస్తున్నారు. ఆకర్షణీయమైనరూపం, కట్టు, బొట్టు ,చూడగానే నిజంగా దైవ సమానులు అనిపించేలా భ్రమింపజేస్తూ, తమకు శక్తులున్నాయని, మీకోరికలు తీరుస్తామని అమాయక ప్రజలను మోసగిస్తున్నారు. వాళ్లని భయపెట్టి ఏవేవోపూజలు, శాంతులు, హోమాలు చెయ్యాలంటూ డబ్బులు గుంజుతున్నారు. కాబట్టి ప్రజలు అటువంటి వారి మాయమాటల వలలో చిక్కుకోకుడదు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## పెరుగుతున్న డిజిటల్ అరెస్టులు

డిజిటల్ అరెస్టుల పట్ల అప్రమత్తతనేడు దేశంలో చాలామందిని డిజిటల్ అరెస్టులుఅనేవి భయపెడుతున్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌చేసి మీ పార్సెల్‌లో ఎదో ఉన్నాయనీ మీ పేరున ఎవరో పార్సెల్ పంపారని కస్టమ్స్ అధికారులమనీ రకరకాలుగా కాల్స్ చేస్తున్నారు. బ్యాంక్ నుండి ఆని పోలీస్ కమిషనర్ అనిక్రైమ్ బ్రాంచ్‌అని కాల్‌చేసి అమాయకులను బెదిరిస్తున్నారు. వారుఅడిగిన డబ్బు ఇవ్వకుంటే డిజిటల్ అరెస్ట్‌చేస్తామని భయపెడుతున్నారు. దీంతో చాలామంది అమాయకులు భయస్తులు వారు చెప్పింది నమ్మి మోసపోతున్నారు. వారు అడిగిన డబ్బు ఇస్తున్నారు. ఇలాంటి వారి పట్ల అప్రమత్తత అవసరం. అసలు ఏ కొత్త కాల్స్ వచ్చినా వాటిని అవసరమైతే మాట్లాడాలి. మీ వివరాలు ఏవీ చెప్పవద్దు. ఆ నెంబర్ బ్లాక్ చేయాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## రోడ్ల మీద ధాన్యపు కుప్పలు

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామం నుండి పరకాలకి వెళ్ళే దారిలో ప్రధాన రహదారి మీద సుమారు అరకిలో మీటరు వరకు ధాన్యపుకుప్పలు ఒకవైపు ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కుప్పల పక్కన పెద్ద పెద్ద బండ రాళ్లు కూడా పెడుతూ వున్నారు. గత ఏడాది ఇదే ప్రదేశంలో కారు ప్రమాదం జరిగి నలుగురు మృత్యు వాతపడ్డారు. రాత్రివేళ రోడ్డుమీద వున్నకుప్పలు కనిపించక మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. పోలీసు శాఖ,ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్పందించి రోడ్డు మీద వున్న ధాన్యపు కుప్పలు తొలగించేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీశ్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

## షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉద్యోగాలు

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉద్యోగాల్లో స్థానికులకు పెద్దపీట వెయ్యాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1986 నుండి అమలవుతూ అక్కడి ఉపాధ్యాయ నియామకాల్లో వంద శాతం స్థానికులకు కేటాయిస్తూ కొనసాగిన ఉత్తర్వులను సుప్రీం కోర్టు ఇటీవల కొట్టివేసింది. ఆ ఉత్తర్వులు యాభై శాతం రిజర్వేషన్ల పరిమితిని దాటినందున రాజ్యాంగ వ్యతిరేక ప్రయత్నంగా అభివర్ణించి, మళ్లీ అలాంటి ప్రయత్నం చేయరాదంటూ ఇరు తెలుగు రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా వ్యవహరించి ఆదివాసీలకు మేలు చేయాలి.

-డా.డి.వి.జి. శంకరరావు, కామాక్షినగర్, విజయనగరం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# సునామీని నివారించలేం కానీ నష్టాన్ని నియంత్రించవచ్చు!

**సునామీ ప్రమాదం గురించి, అత్యవసర పరిస్థితుల్లో ఏమి చేయాలో ప్రజలకు తెలిసినప్పుడు మాత్రమే ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ప్రభావవంతంగా ఉంటుంది. సునామీ సంసిద్ధత ప్రామాణిక స్థాయిని చేరుకోవడానికి సహకార ప్రయత్నం ద్వారా ఇది సాధించబడుతుంది. సునామీ సంసిద్ధకార్యక్రమం స్వచ్ఛందంగా ఆధారిత కమ్యూనిటీ పనితీరు గుర్తింపు కార్యక్రమంగా అమలు చేయబడుతుంది. ఇది జాతీయ, స్థానిక హెచ్చరిక, అత్యవసర నిర్వహణ సంస్థలు, ప్రభుత్వ అధికారులు, శాస్త్రవేత్తలు, కమ్యూనిటీ నాయకులు, ప్రజల మధ్య క్రియాశీల సహకారంగా సంసిద్ధత భావనను అర్థం చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తుంది. జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమానికి జాతీయ విధానం, యంత్రాంగం మద్దతు ఇవ్వాలి. భారతదేశంలో ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ ద్వారా నేషనల్ సునామీ రెడీ బోర్డ్ ఏర్పాటు చేయబడింది.**

డి జయరాం

సునామీని నివారించడం సాధ్యం కాదు. అత్యవసర సంసిద్ధత, సమయానుకూల హెచ్చరికలు, సమర్థవంతమైన ప్రతిస్పందన, ప్రభుత్వ సహాయం ద్వారా దాని ప్రభావాన్ని తగ్గించవచ్చు. 26 డిసెంబర్ 2004 నాడు ఇండోనేషియాలోని ఉత్తర సుమత్రా పశ్చిమతీరంలో సిమెలుయూ ద్వీపానికి ఉత్తరాన హిందూ మహాసముద్రంలో 6.8 నుండి 9.1తీవ్రతతో సంభవించిన భూకంపం సునామీని సృష్టించి ఇండోనేషియా, శ్రీలంక, థాయ్‌లాండ్, దక్షిణ భారతదేశం టాంజానియా వరకు 18మీ (55.8 అడుగులు) ఎత్తు అలలతో విధ్వంసం చేసింది. 1964లో అలాస్కాలో 9.2 తీవ్రతతో సంభవించిన గుడ్‌ఫ్రైడే భూకంపం తర్వాత ఇది అతిపెద్ద భూకంపం. ఈ సంఘటన 21వ శతాబ్దంలో మొదటి పెద్ద ప్రపంచ విపత్తుగా చరిత్రలో అత్యంత ఘోరమైనదిగా మిగిలిపోయింది. 2015 డిసెంబరులో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సునామీల పట్ల అవగాహన, ప్రమాదకర ప్రభావాలు, సంసిద్ధత,ముందస్తు హెచ్చరిక ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచే లక్ష్యాలతో నవంబర్ 5 ను ప్రపంచ సునామీ అవగాహన దినంగా గుర్తించింది. అధికారిక లెక్కల ప్రకారం మనదేశంలో 10,136 మంది మరణించారు. అత్యధిక మరణాలు తమిళనాడులో నమోదయ్యాయి. సునామీ అవగాహన చాలాముఖ్యం. ఎందుకంటే1998 నుండి 2018 మధ్య సునామీల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇరవై వేల కోట్లడాలర్ల నష్టం వాటిల్లింది. తీరప్రాంతాల్లో జనాభా పెరుగుదల, సముద్ర మట్టం పెరుగుదల ఉమ్మడి ప్రభావాల కారణంగా భవిష్యత్తులో సునామీ మరణాల సంఖ్య పెరిగే అవకాశంఉంది. ప్రపంచ సునామీ అవగాహన దినం జపాన్ మేధోమథనం. సునామీల ముప్పు ఉన్న దేశాలను తరలింపు మార్గాలను అప్డేట్ చేయాలని, కొత్త హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, పిల్లలు, యువతలో అవగాహన పెంచాలని వైపరీత్యాల ప్రమాదాలను తగ్గించే ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యుఎన్డిడిఆర్ యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఫర్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ ) కోరుతోంది. 'సునామీ' అనే పదం జపనీస్ భాష నుండి వచ్చింది. 'త్సు' అంటే నౌకాశ్రయం, 'నామి' అంటే తరంగం అని అర్థం. సునామీ అనేది సాధారణంగా సముద్రం క్రింద లేదా సమీపంలో సంభవించే భూకంపాలతో సంబంధం ఉన్న నీటి అడుగున అంతరాయం సృష్టించే భారీ తరంగాల శ్రేణి. మహాసముద్రాలలో నీటి స్థానభ్రంశం ద్వారా సునామీలు ఉత్పన్నమవుతాయి. భూకంపం సమయంలో సముద్రపు అడుగుభాగంలో ఉన్న టెక్టోనిక్ ప్లేట్ల కదలిక ద్వారా సాధారణంగా సృష్టించబడతాయి. కానీ అవి అగ్నిపర్వత విస్ఫోటనాలు, హిమనదీయ శిల్పాలు, ఉల్క ప్రభావాలు లేదా కొండచరియలు విరిగిపడటం వల్ల కూడా సంభవించవచ్చు. అన్ని భూకంపాలు సునామీలకు కారణం కావు. భూకంపం సునామీ సృష్టించడానికి నాలుగు షరతులు అవసరం. మొదట భూకంపం సముద్రం అడుగున సంభవించాలి. రెండు రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత కనీసం 6.5గా నమోదవ్వాలి. మూడు భూకంపంతో భూమి ఉపరితలం చీలిపోవాలి. నాలుగు భూమి ఉపరితలం దిగువకు దూరం 70 కిమీ కంటే తక్కువగా ఉండాలి. 1883 ఆగస్టు 26న ఇండోనేషియాలోని క్రాకటౌ అగ్నిపర్వతం విస్ఫోటనం అత్యంత విధ్వంసకర సునామీని సృష్టించింది. ఈ పేలుడు కారణంగా 135 అడుగుల ఎత్తుకు అలలు ఎగిసిపడగా




జావా, సుమత్రా దీవుల్లోని సుందా జలసంధి వెంబడి తీర ప్రాంత పట్టణాలు, గ్రామాలు ధ్వంసమయ్యాయి. సుమారు 36,417 మంది మరణించారు. ఇటీవలి చరిత్రలో ఉల్కలు లేదా గ్రహశకల ప్రేరిత సునామీలు నమోదు కానప్పటికీ ఈ ఖగోళ వస్తువులు సముద్రాన్ని తాకితే నిస్సందేహంగా పెద్ద మొత్తంలో నీరు స్థానభ్రంశం చెంది సునామీని సృష్టిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తీరప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలలో అధిక జనాభా కేంద్రీకృతమై ఉన్నారు. వీరు సునామీల ప్రమాదాలకు ఎక్కువగా గురవుతారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ 2019 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా లోతట్టు తీరప్రాంతాలు, చిన్నద్వీపాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70కోట్లకు పైగా ప్రజలు సునామీలతో సహా తీవ్రమైన సముద్రమట్ట సంఘటనలకు గురవుతున్నారు. సునామీ ప్రమాదం గురించి, అత్యవసర పరిస్థితుల్లో ఏమి చేయాలో ప్రజలకు తెలిసినప్పుడు మాత్రమేముందస్తు హెచ్చరిక వ్యవస్థ ప్రభావవంతంగా ఉంటుందని యునెస్కో 2022 నివేదిక తెలిపింది. 2004 హిందూ మహాసముద్ర సునామీ దుర్ఘటన అనేది హిందూ మహాసముద్ర పరీవాహక ప్రాంతంలోని 27 దేశాలకు ప్రయోజనం చేకూర్చే సునామీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థను సృష్టించడానికి దారితీసింది. ఇంటర్ గవర్నమెంటల్ ఓషనోగ్రాఫిక్ కమిషన్ (ఐఓసీ) యునెస్కో సమన్వయంతో రూపొందించిన గ్లోబల్ సునామీ వార్నింగ్ సిస్టం ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఐఓసి యునెస్కో సునామీ కార్యక్రమం అనేది సునామీ సర్వీస్ ప్రొవైడర్లు, సునామీ సమాచార కేంద్రాల మద్దతుతో సునామీ ప్రమాదాన్ని అంచనా వేయడంలో,సునామీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను (ఇడబ్ల్యుఎస్) అమలు చేయడంలో సంసిద్ధత చర్యల గురించి ప్రమాదంలో ఉన్న కమ్యూనిటీలకు అవగాహన కల్పించడంలో సభ్య దేశాలకు మద్దతు ఇస్తుంది. భారత ప్రభుత్వం భారత సునామీ ముందస్తు హెచ్చరిక కేంద్రం హైదరాబాద్‌లో అక్టోబర్ 2007 నుండి నిజ సమయ భూకంప పర్యవేక్షణ, సముద్రమట్టం టైడ్ గేజ్‌లు నెట్‌వర్క్‌ను కలిగి 24గంటలూ పనిచేసే విధంగా నెలకొల్పబడింది. సునామీ సంసిద్ధ కార్యక్రమం అనేది ఒక బహుళ స్థాయి కార్యక్రమం. సముద్ర తీర ప్రాంతాలలో సునామీల నుండి ప్రాణాలను, జీవనోపాధిని,ఆస్తిని రక్షించే అవగాహన, సంసిద్ధత వ్యూహాల ద్వారా సమాజాలను నిర్మించడానికి ప్రయత్నిస్తుంది. సునామీ ప్రమాదం గురించి, అత్యవసర పరిస్థితుల్లో ఏమి చేయాలో ప్రజలకు తెలిసినప్పుడు మాత్రమే ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ప్రభావవంతంగా ఉంటుంది. సునామీ సంసిద్ధత ప్రామాణిక స్థాయిని చేరుకోవడానికి సహకార ప్రయత్నం ద్వారా ఇది సాధించబడుతుంది. సునామీ సంసిద్ధ కార్యక్రమం స్వచ్ఛందంగా ఆధారిత కమ్యూనిటీ పనితీరు గుర్తింపు కార్యక్రమంగా అమలు చేయబడుతుంది. ఇది జాతీయ, స్థానిక హెచ్చరిక, అత్యవసర నిర్వహణ సంస్థలు, ప్రభుత్వ అధికారులు, శాస్త్రవేత్తలు, కమ్యూనిటీ నాయకులు, ప్రజల మధ్య క్రియాశీల సహకారంగా సంసిద్ధత భావనను అర్థం చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తుంది. జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమానికి జాతీయ విధానం, యంత్రాంగం మద్దతు ఇవ్వాలి. భారతదేశంలో ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ ద్వారా నేషనల్ సునామీ రెడీ బోర్డ్ ఏర్పాటు చేయబడింది. మనదేశంలో మొట్టమొదటి హిందూ మహాసముద్ర సునామీ రెడీ కమ్యూనిటీలు ఒడిషా రాష్ట్రంలోని వెంకట్రాయిపూర్, నోలియాసాహి గ్రామాలు ఉన్నాయి. హిందూ మహాసముద్ర ప్రాంతానికి మూడు సునామీ సర్వీస్ ప్రొవైడర్లలో భారతదేశం ఒకటిగా పనిచేస్తుంది. ●

# పేద పిల్లల భవితను తీర్చిదిద్దలేమా?

డా: చిట్యాల రవీందర్

భారతదేశం, ప్రపంచంలో అతిపెద్ద జనాభా కలిగిన దేశం, ఇంకా నిరక్షరాస్యత పేదరికం వంటి ప్రధాన సమస్యలతో పోరాడుతోంది. పేదరికం కారణంగా కోట్లాది మంది పిల్లలు వారి భవిష్యత్తు సాధించడంలో విఫలమవుతున్నారు. నిరక్షరాస్యత పేదరికం వల్ల ఈ పిల్లల భవిష్యత్తు ఆర్థిక ఇబ్బందులలో చిక్కుకుపోతుంది. ఈ సమస్యలపై దృష్టి పెట్టి, పేద పిల్లల భవితను తీర్చిదిద్దడానికి అవసరమైన మార్గాలను పరిశీలించాల్సిన ఆవశ్యకత ఉంది. భారతదేశంలో పేదరికం ప్రధాన సమస్యగా ఉంది, ఇది విద్యా అవకాశాలను తగ్గిస్తుంది. పేద కుటుంబాలు తమ పిల్లలను పాఠశాలకు పంపడం కంటే, ఉపాధి కోసం పని చేయడానికి బలవంతం చేస్తారు. పిల్లలు ఆర్థిక సహకారం కోసం చిన్న వయసులోనే పని చేయాల్సి వస్తుంది. శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది. విద్యకు దూరమవడం వల్ల నిరక్షరాస్యత పెరుగుతుంది. ఇది భవిష్యత్తులో ఉద్యోగావకాశాలను తగ్గిస్తుంది. నిరక్షరాస్యత అనేది పిల్లల భవిష్యత్తును అణగదొక్కే ప్రధాన సమస్య. పేద పిల్లలు సరైన విద్యను పొందకపోవడం వల్ల వారు అనేక అంశాల్లో వెనుకబడి పోతున్నారు. మౌలిక విద్య లేకపోవడం వల్ల పిల్లలు అనుభవం, నైపుణ్యాలు లేకుండా పనుల కోసం పోటీ పడుతున్నారు. భవిష్యత్తులో ఆర్థిక స్వాతంత్ర్యం సాధించలేకపోవడం, ఇది తరతరాలుగా పేదరికం కొనసాగించడానికి కారణం అవుతుంది. భారతదేశంలో ప్రతి ముగ్గురు పిల్లల్లో ఒకరు నిరక్షరాస్యుడే. ఇది గ్రామీణ ప్రాంతాల్లో మరింత తీవ్రమైనదిగా ఉంది. విద్య పిల్లల జీవితాలను మార్చే కీలక అంశం. పేద పిల్లలకు సరైన విద్యా అవకాశాలను అందించడం ద్వారా వారి భవిష్యత్తు చక్కదిద్దవచ్చు. పిల్లలకు నాణ్యమైన విద్యఅందించడానికి ప్రభుత్వాలు, పలు సంస్థలు కృషి చేస్తున్నాయి. ఇది పేద పిల్లలకు ఉచిత, ప్రాథమిక విద్యను అందించడం కోసం ఉద్దేశింపబడిన పథకం. దీన్ని లక్షలాది మంది పిల్లలు పాఠశాలలో చేరి చదువు పొందుతున్నారు. మధ్యాహ్న భోజన పథకం పేద పిల్లలను పాఠశాలకు ఆకర్షించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యస్థితి మెరుగుపడుతుంది. పేద పిల్లలు విద్య మాత్రమే కాకుండా, నైపుణ్య




శిక్షణ కూడా పొందడం ద్వారా తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవచ్చు. ప్రభుత్వం పేద పిల్లల సాంకేతిక విద్య నైపుణ్యాల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు ప్రారంభించింది. ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన వంటి పథకాలు, పేద పిల్లలకు ఉద్యోగ నైపుణ్యాలు నేర్పించడంలో సహాయపడుతున్నాయి. మెకానికల్, ఎలక్ట్రికల్ వంటి పలు రంగాల్లో నైపుణ్య శిక్షణ పొందిన పిల్లలు, తమకు తగిన ఉద్యోగాలను పొందవచ్చు. ప్రభుత్వం పేదపిల్లల భవిష్యత్తు కోసం వివిధ పథకాలను ప్రవేశపెట్టింది, వీటి ప్రధాన లక్ష్యం పేదరికాన్ని తగ్గించడం విద్యా అవకాశాలను మెరుగుపరచడం. ఇది మాధ్యమిక విద్య అందించడానికి కీలకమైన పథకం. పేద పిల్లలు ఉన్నత విద్య పొందేలా సాయం చేస్తుంది. పేద పిల్లలకు ఆరోగ్య సేవలు, విద్యా సేవలు అందించడంలో ఈ పథకాలు కీలకంగా ఉంటాయి. పేదరికం నుండి పిల్లలను తీర్చిదిద్దడానికి కొన్ని పద్ధతులు సూచించవచ్చు. ప్రభుత్వాలు మరింత గుణాత్మకమైన విద్య అందించే విధానాలను ప్రవేశపెట్టాలి. విద్యను అందరికీ చేరువ చేయాలి. పేద పిల్లలకు ఆర్థిక సాయం అందించడం ద్వారా వారు చదువును కొనసాగించవచ్చు. పిల్లల శారీరక మానసిక ఆరోగ్యం కాపాడుకోవడం, వారు చిన్నవయసులోనే పని చేయడం అరికట్టడంలో ప్రభుత్వాలు మరింత కృషి చేయాలి. ఎన్జీవోలు కూడా పేద పిల్లల భవిష్యత్తు కోసం ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. కొన్ని సంస్థలు సామాజిక బాధ్యతగా పేద పిల్లలకు ఉచిత విద్య, పుస్తకాలు,యూనిఫామ్స్ అందజేస్తున్నాయి. ఆకాష్ సంస్థ వంటి విద్యా సంస్థలు డిజిటల్ విద్య అందిస్తూ, పేద పిల్లలకు చదువులో ప్రోత్సాహం కలిగిస్తున్నాయి. సేవా ప్రథమ వంటి స్వచ్ఛంద సంస్థలు పేద పిల్లలకు పాఠశాలలు నిర్మించి, విద్యా సేవలను అందిస్తున్నాయి. భారతదేశం పేదరికం నిరక్షరాస్యత పై పోరాడుతూనే ఉంది. పేద పిల్లల భవిష్యత్తును చక్కదిద్దడానికి మార్పులు అవసరం. విద్యను ప్రాధాన్యంగా తీసుకుని, పిల్లలను నాణ్యమైన పాఠశాలల్లో చేరేలా చేయాలి. పర్యావరణం, ఆహార భద్రత వంటి అంశాలలో ప్రభుత్వాలు సంస్థలు మరింత చురుకుగా వ్యవహరించాలి. పేద పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడం అంటే కేవలం వారికి విద్య అందించడం మాత్రమే కాదు, ఆర్థిక, సామాజిక, ఆరోగ్య పరిరక్షణలు కూడా అందించాలి. పేదరికం నిరక్షరాస్యత పై పోరాడుతూ, ఈ పిల్లలకు మంచి జీవన ప్రమాణాలు కల్పించడమే మన దౌత్యం. ప్రభుత్వం, ప్రైవేట్ రంగం, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తేనే ఈ పేద పిల్లల భవిత మెరుగుపడుతుంది, వారు కూడా భారతదేశ ప్రగతికి కీలకంగా మారతారు. ●

# యేడాదిలో ఎన్ని హామీలు అమలు చేయగలిగారు?



ఫిరోజ్ ఖాన్

మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే చేసిన కామెంట్లు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అమలు చేయగలిగే హామీలు,గ్యారంటీలు మాత్రమే ఇవ్వాలని, ప్రణాళిక లేని హామీలు బడ్జెట్‌పై భారం వేయడమే కాకుండా, పార్టీ విశ్వసనీయతను దెబ్బతీస్తాయని చెప్పడంపై ప్రధాని మోడీ రియాక్ట్‌అయ్యారు. కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని, ఆ పార్టీ ఎన్నికల్లో ఇచ్చే హామీలన్నీ ఆచరణ సాధ్యం కానివేనని పోస్ట్ చేశారు. దీనికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. బిజెపి కంటే కాంగ్రెస్ ఎంతో బెటర్ అని, మెల్లమెల్లగా గ్యారంటీలు, హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. అయితే రాష్ట్రంలో 2023 డిసెంబర్ ఏడో తేదీన కాంగ్రెస్ సర్కారు కొలువుదీరింది. మరో నెల రోజుల్లో ఈ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకోనుంది. వారం రోజుల పాటు వేడుకలు నిర్వహించేందుకు సైతం కసరత్తు చేస్తున్నది. ఈ నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, ఏడాదిలో అమలైన వాటిని పరిశీలిస్తే చెప్పిన వాటిలో పూర్తి చేసినవి చాలా కొన్ని మాత్రమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటీలు కీలక పాత్ర పోషించాయి. అయితే ఈ ఆరు గ్యారంటీల్లో గృహజ్యోతి ఒక్కటే పూర్తి స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయగలిగింది. ఈ స్కీమ్ కింద అర్హులకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నది. మహాలక్ష్మీ గ్యారంటీ కింద మహిళలకు మూడు హామీలు ఇవ్వగా ఒక్క ఫ్రీబస్ జర్నీని మాత్రమే పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నది. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నా అది అర్హులైన ప్రతి కుటుంబానికి అందడం లేదనే విమర్శలున్నాయి. మహిళలకు ఇస్తానన్న రూ. 2500 ఆర్థిక సాయం హామీ అసలు ప్రస్తావనలోనే లేకుండాపో యింది. రైతుభరోసా గ్యారంటీ కింద ఇచ్చిన ఏ ఒక్కహామీ కూడా అమలు కాలేదు. ధాన్యానికి రూ. 500బోనస్ ప్రకటనలకే పరిమితమైంది. రైతు బంధు పేరు మార్చి రైతు భరోసా కింద రూ. 15వేలు



ఇస్తామని చెప్పి ఉన్న రైతు బంధును ఎగ్గొట్టేశారని రైతులు వాపోతున్నారు. తమకు ఇస్తామన్న రూ.12వేల కోసం రైతు కూలీలు ఎదురుచూస్తూనే ఉన్నారు. యువ వికాసం గ్యారంటీ కింద విద్యా భరోసా కింద విద్యార్థులకు రూ.5లక్షలు, ప్రతి మండలానికి తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ హామీని పూర్తిస్థాయిలో మరిచిపోయినట్టు కనిపిస్తున్నారు. ఏడాది పూర్తి కావస్తున్నా ఇందిరమ్మ ఇండ్ల గ్యారంటీ ఇంకా సమావేశాల్లో చర్చల దశలోనే ఉన్నది. చేయూత గ్యారంటీ కింద రెండు హామీలు ఇవ్వగా, ఇందులో ఆరోగ్యశ్రీ కింద ఇన్సూరెన్స్‌ను రూ.10లక్షలకు పెంచారు. వృద్ధులు, వికలాంగులు, ఇతర వర్గాలకు ఇస్తున్న పింఛన్లను రూ.4వేలకు పెంచుతామన్న హామీని పూర్తిస్థాయిలో మరిచిపోయినట్టు కనిపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలే కాకుండా వివిధ డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ వందలాది హామీ ఇచ్చింది. వీటిలో అమలు చేసినవి వేళ్లలో లెక్కపెట్టొచ్చు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు అందజేస్తామని కాంగ్రెస్ చెప్పింది. అయితే ఈ అంశం సమావేశాలకే పరిమితమైంది. ఇంకా ప్రాసెస్ స్టార్ట్‌కాలేదు. ఏకకాలంలో రైతు రుణమాఫీని అమలు చేశామని చెబుతున్నా అనేక విమర్శలు వచ్చాయి. టెక్నికల్ సమస్యలున్నాయని ప్రభుత్వం చెబుతున్నా ఇంకా రుణమాఫీ కోసం లక్షలాది మంది రైతులు ఎదురుచూస్తున్నారు. నిరుద్యోగ యువతకు రూ.4వేల నిరుద్యోగ భృతిచెల్లిస్తామని యూత్ డిక్లరేషన్‌లో హామీ ఇచ్చినా అలాంటిదేమీ చెప్పలేదని ఇప్పుడు కాంగ్రెస్ నేతలు మాట మార్చేశారు. అమరవీరుల కుటుంబాలకు రూ.25వేల గౌరవ పెన్షన్, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం హామీలు అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తే లేకుండాపోయాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతోవిద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువ మహిళా సాధికారత పేరుతో చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లను అందజేస్తామని కాంగ్రెస్ చెప్పింది. ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షలవరకు ఆర్థికసాయం చేస్తామని ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లో పేర్కొన్నది. కల్యాణలక్ష్మీ కింద రూ. లక్ష నగదుతోపాటు తులంబంగారం ఇస్తామని హామీ ఇచ్చింది. ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల నియామకానికి ప్రత్యేక డీఎస్సీ, విద్యార్థులకు ఫ్రీవైఫై సౌకర్యం, రూ. 3లక్షల వరకు వడ్డీ లేని పంట రుణాలు, అంగన్‌వాడీ టీచర్ల వేతనం రూ. 18వేలకు పెంపు, రవాణా వాహనాలకు సింగిల్ పర్మిట్ విధానం ఇలాంటి హామీల అమలుపై కనీసం ఎలాంటి చర్చా జరగడం లేదు. ●

విజయవాడ వార్త

# ప్రజా సమస్యల పరిష్కా వేదికకు 78 పిర్యాదులు

**విజయవాడ క్రైం,నవంబరు 4,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 78 ఫిర్యాదులను పోలీసులు స్వీకరించారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి ఎస్వి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు డిసిపిలు కె.ఉమామహేశ్వరరాజు, ఏబిటిఎస్ ఉదయరాణి,క్రైం డిసిపి తిరుమలేశ్వరరెడ్డి, కృష్ణమూర్తి నాయుడులు 78 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులపై భాధితులతో మాట్లాడటంతో పాటు దివ్యాంగులు,వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకొని వాటిని త్వరగా పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించి-11,భార్యాభర్తలు,కుటుంబ కలహాలకు సంబంధించి-13, భూవివాదాలకు సంబంధించి-1,వివిధ మోసాలకు సంబంధించి-29,వేధింపులకు సంబంధించి-12, చోరీలకు సంబంధించి-2,సైబర్ నేరాలకు సంబంధించి-1,ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలు,సంఘటనలకు సంబంధించి-9 స్వీకరించారు.



# అధిక ధరలకు మద్యం విక్రయం.. చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు

**ఎ కొండూరు, నవంబరు 4, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలం ఎ కొండూరు కంభంపాడు గ్రామాల్లోని మద్య ఆషాపుల్లో ప్రభుత్వ ఎంఆర్పి ధర కంటే ఎక్కువ ధరకు మద్యాన్ని విక్రయించి షాపుల యజమానులు తమ జేబులను ఖాళీ చేస్తున్నారని పలువురు మద్యం బాబులు ఆరోపించారు. ఈ మండలంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఈ షాపుల యజమానులు సిండికేట్ అయ్యి మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారని బీర్ లిక్కర్ సైతం అధిక ధరలకు విక్రయిస్తున్నారని అలాగే కొన్ని రకాల మద్యాన్ని తెలంగాణ రాష్ట్ర మద్యం కన్నా ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో ఈ మద్యం ధరల వ్యత్యాసంతో ఆంధ్ర రాష్ట్ర మద్యంషాపుల యజమానులు తమ ఇష్టానుసారంగా ఈ మద్యం ధరలు పెంచి విక్రయిస్తున్నారని ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ సిఐ ఎస్సై'లు కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చోద్యం చూడడంలో అంతర్యం మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉందని ఐతేనా ఈ మండలంలోని ఈ రెండు మద్యం షాపులు సిండికేట్ కాకుండా అలాగే ఎంఆర్పి ధరకు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని షాపుల వేళలు కూడా అర్ధరాత్రి వరకు విక్రయాలు జరుపుతున్నారని కొందరు ప్రజలు ఆరోపించారు. ఈ రెండు షాపుల యజమానులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని మందుబాబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 16వ అదనపు జిల్లా జడ్జిగా పి శ్రీనివాసరావు

**నందిగామ నవంబర్ 4 ప్రభావార్త:** నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బదిలీపై వచ్చిన నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి పి.శ్రీనివాసరావు మర్యాదపూర్వకముగా కలిసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఇప్పటివరకు ఇన్చార్జిగా పని చేసిన నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జ్ అయిన శేషయ్యను కూడా వీడ్కోలు కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ కార్యదర్శి అధ్యక్షులు మణిబాబు, జాయింట్ సెక్రెటరీ ఎక్కిరాల హనుమంతురావు, లైబ్రేటిరయన్ ఏ.విజయ్‌కుమార్ మరియు అడిషనల్ ఏపీపీ రంగారావు అడిషనల్ జీపీ.అర్జున్ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండ మల్లికార్జునావరు కన్నెగంటి జీవరత్నం మన్నెం నారాయణరావు సీనియర్ జూనియర్ న్యాయవాదులైన యర్రంరెడ్డి బాబురావు బండారు సుభాకర్ రావు షేక్ సైదా బొందలపాటి రామకృష్ణ పింగళి లక్ష్మీనరసింహారావు ముళ్లపాటి అశోక్ కె.చరణ్ కొమ్మినేని మౌళేశ్వరరావు షేక్ దాదా హుస్సేన్ కె.కృష్ణ ప్రసాద్ అజాద్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్ల అభివృద్ధికి సహకరించండి

నందిగామ నవంబర్ 4 ప్రభాతవార్త: సోమవారం నాడు రోడ్లు మరియు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అధికారిని వారి కార్యాలయంలో కలసి నందిగామ నియోజకవర్గంలోని పలు రోడ్ల ప్రధాన సమస్యలను చర్చించి తక్షణమే వాటిపై దృష్టి కేంద్రీకరించి ప్రజల అసౌకర్యాలను తీర్చే దిశగా అధికారులను ఆదేశించవలసినదిగా శాసనసభ్యులు తంగిరాల సౌమ్య సూచన చేసి స్థానిక నేతలతో కలిసివినతి పత్రం అందజేయడం జరిగినది.



# పలు ఆలయాల్లో కార్తీక మాస ప్రత్యేక పూజలు

**నందిగామ నవంబర్ 4 ప్రభాతవార్త:** కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించుకొని నందిగామలోని శివాలయం నందు మరియు నందిగామ మండల పరిధిలోని పలు శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి, కూడలి సంగమేశ్వరస్వామి ఆలయం , గోళ్లమూడి శంభు లింగేశ్వర స్వామి ఆలయం, దాములూరు రాఘవాపురం రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు, బిల్వ పుష్ప అష్టోత్తర సహస్రనామ పూజలు వేదోక్తంగా జరిగాయి. ఆలయాల ప్రాంగణంలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు కార్తీక జ్యోతి దీపలక్ష్మికి పూజలు చేశారు. పలు శివాలయాలు తెల్లవారుజామున నుంచే భక్తుల కిటకిటలాడుతున్నారు.



# బాబోయ్ పిన్సిపాల్ మాకొద్దు.. బదిలీ చేయండి..


## - విద్యార్థి గెంటివేతపై ఎమ్మెల్యే ఆగ్రహం

ఎ కొండూరు, నవంబరు 4, ప్రభాతవార్త : ఎన్టిఆర్ జిల్లా తిరువూరులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల / కళాశాలలో సరైన భోజనం పెట్టడం లేదని ప్రిన్సిపాల్‌ను 5వ తరగతి విద్యార్థి వెంపాటి కోహిల్ సుమంత్ అడిగినందుకు ఆగ్రహించిన ప్రిన్సిపాల్ పి కోటిరెడ్డి పాఠశాల / కళాశాల నుండి గెంటివేసిన శాడిస్ట్ చర్యను పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా ఖండించారు. ఈ ప్రిన్సిపాల్ కోటిరెడ్డి వార్డెన్ సిబ్బంది కొందరు కుమ్మక్కై నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వార్డెన్ బంధువుల ద్వారా హాస్టల్లో సరుకులు బైటకు పంపిస్తున్నాడని వార్డెన్ సిబ్బంది స్థానికంగా ఉండకుండా ఆలస్యంగా వచ్చి విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తూ మానసికంగా వేధిస్తున్నారని, ఈ విషయంపై సంబంధిత శాఖ విజయవాడ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోకుండా ప్రిన్సిపాల్‌కు వత్తాసు పలుకుతూ విద్యాప్రమాణాలను దెబ్బతీస్తున్నారని అవినీతి అక్రమాలను ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపాల్ వార్డెన్ సిబ్బందిపై వెంటనే విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లితండ్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త మనుబోలు శ్రీనివాసరావు, టిడిపి నేతలు ఎమ్మెల్యే వెంట పాఠశాలకు చేరుకుని జరిగిన సంఘటనపై విద్యార్థి కోహిల్ సుమంత్, తండ్రి వెంపాటి రవిని సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ గురుకుల పాఠశాల / కళాశాలలో లాంగ్ స్టాండింగ్ ఉన్న ఈ శాడిస్ట్ ప్రిన్సిపాల్ పి కోటిరెడ్డిని వెంటనే బదిలీ చేసి పాఠశాల విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరారు.



# శాంసంగ్ స్టూడెంట్స్ ఏకోసిస్టమ్ ఫర్ ఇంజనీర్డ్ డేటాల్యాబ్ ఏర్పాటు

**విజయవాడ, నవంబర్ 4, ప్రభాత'వార్త' :** బెంగుళూరులోని శాంసంగ్ ఆర్అండ్‌డి ఇన్సిట్యూట్, బెంగుళూరులోని గార్డెన్ సిటి యూనివర్శిటీతో కలిసి శాంసంగ్ స్టూడెంట్స్ ఎకోసిస్టం ఫర్ ఇంజనీర్డ్ డేటా




ల్యాబ్‌ని ఏర్పాటు చేశారు. తద్వారా విద్యార్థులు, అధ్యాపకులకు ఏఐ, ఎంఎల్, డేటా ఇంజనీరింగ్ ప్రపంచం లోకి ప్రవేశించడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. ఇప్పటికే రెండు ల్యాబ్‌లు కర్నాటకలో, రెండు ల్యాబ్‌లు తమిళనాడులో ప్రారంభించినట్లు ఎస్ఆర్ఐ బి ఛీఫ్ టెక్నాలజి ఆఫీసర్ మోహన్‌రావ్ గోలి ప్రకటించారు. ఏఐ, డేటా ప్రాజెక్టులలో 400 కంటే ఎక్కువ విద్యార్థులను నిమగ్నం చేశామన్నారు. భారతదేశం కోసం వినూత్న ఉత్పత్తులను రూపొందించడంలో కొత్త అవకాశాలను అన్వేషిస్తుందన్నారు.

# ప్రజా పరిష్కార వేదికకు 14 పిర్యాదులు

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 4,ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను నిత్యం పరిష్కరించే దిశగా జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కా వేదికలో



సోఒమవారం 14 కేసులు పరిష్కరింపబడ్డాయి. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్‌రూం నందు సోమవారం మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర సూచనల మేరకు అధికారులు నిర్వహించారు. త్వరగా ఫిర్యాదులను పరిష్కరిస్తామని ప్రజలతో అధికారులు పేర్కొన్నారు. సోమవారం అందిన ఫిర్యాదులలో అత్యధికంగా పట్టణ ప్రణాళికా విభాగంలో-5,ప్రజారోగ్యం-2,ఇంజనీరింగ్-2,రెవిన్యూ విభాగం-3,ఎస్టేట్ విభాగం-1,వరద సంబంధిత ఫిర్యాదులను అధికారులు అందుకున్నారు. ఈ వేదికలో అడిషనల్ కమీషనర్(ప్రాజెక్ట్స్ )డాక్టర్ బి.చంద్రశేఖర్,డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ)జి.సృజన,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్,సూపరింటెండింగ్ ఇంజనీర్లు పి.సత్యన్నారాయణ,పి.సత్యకుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్,డిఎఫ్ఓ మాల్యాద్రి,ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బిఎస్ఎన్ సోమశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్యవైశ్య సంఘ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే

నందిగామ నవంబర్ 4 ప్రభావతార్త: తాము సంపాదించిన దానిలో కొంత సొమ్మును ధార్మిక ఆధ్యాత్మిక సమాజ హిత సేవలో ఉపయోగించటంలో ఆర్యవైశ్య లు ప్రధాన భూమిక పోషిస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. స్థానిక శ్రీనివాస ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నందిగామ మండల ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు.



వాసవి కన్యకా పరమేవ్వరి పొట్టి శ్రీరాములు భరతమాత చిత్రపటాలకు పూజలు చేసి సంఘ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేశారు విశిష్టఅతిథిలుగా పాల్గొన్నా ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బొగ్గవరపు వెంకట రాజారావు, అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు చవట నాగేశ్వరావు పద్దతి సీతారామ గుప్తా మహంకాళి చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారంచేయించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న తంగిరాల సౌమ్య నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించారు. సౌమ్ములైన ఆర్యవైశ్య సభ్యులు సమాజహిత సేవలోను ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాల్లో తమ వంతు సేవలందిస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు చల్లా అనిల్ ఏచూరు రాము, ఊటుకూరు సత్యనారాయణ గుప్తా పబ్బతి రాజేష్ దుడ్డు నాగేశ్వరరావు పులిపాటి శ్రీనివాసరావు అనుములు పార్థసారథి పులిపాటి లక్ష్మణరావు చలపాటి పార్థ వనమా బుల్లబ్బాయి పారేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య సంఘ సభ్యుల కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు పలువురు ఘనంగా సత్కరించడం జరిగినది.

# ఘనంగా మహాత్ముల గ్యార్వీ లంగర్

**అమరావతి, నవంబరు 4, ప్రభాతవార్త :** వేమూరు నియోజకవర్గం జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్‌లో ఇరాక్‌లోని బాగ్దాద్ షరీఫ్‌లో వేంచేసివున్న బడేపీర్ మహాత్ములు హజరత్ గౌసెపాక్ మహాత్ముల పేర లంగర్ షరీఫ్ కార్యక్రమాన్ని నఖీబుల్ ఔలియా అలుపెరుగని అన్నదాత హాజరత్ అతావుల్లా బాబా వారి దివ్య ఆశీస్సులతో సోమవారం ఎఎబిఎస్‌టి దర్బార్ ఫౌండర్ సజ్జాదఅల్ ఖాదరియా అతాముహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషా తాజ్ ఖాదరియా అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన కులమతాలకతీతంగా విచ్చేసిన బాబా భక్తులకు లంగర్ షరీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



# వరదబాధితులకిచ్చిన హామీ నిలబెట్టుకోండి

## ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేసిన సిపిఎం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

**విజయవాడ, నవంబర్ 4, ప్రభాత'వార్త' :** సెప్టెంబర్ మొదటి వారంలో వచ్చిన వరదల వల్ల సర్వం కోల్పోయిన వరదబాధితులకు ప్రతిఒక్కరికి న్యాయం చేస్తానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే ఇచ్చిన హామీని





నిలబెట్టుకోవాలని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం విజయవాడ ధర్నా చౌక్‌లో ఆయన నేతృత్వంలో పెద్దఎత్తున జరిగిన ధర్నాలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామృకృష్ణ మాట్లాడుతూ వరదలొచ్చి రెండు నెలలైనా నేటికి వరద బాధితులు కలెక్టర్, ఎమ్మార్వో ఆఫీసులచుట్టూ తిరగాల్సి రావడం దురదృష్టకరమన్నారు. వరదలవల్ల వాస్తవంగా బాధితులకు ఒక్కో ఇంటికి రు.1లక్ష కనీసం నష్టపోయారని, కానీ ప్రభుత్వం రు.25వేలు ఇస్తామని ప్రకటించి ఇప్పటికీ ఇవ్వకపోవడం, బాధితులు తమ అప్లికేషన్లు స్థానిక అధికారులకిచ్చినప్పటికి వారు పైకి పంపిచామంటూ దాటేస్తున్నారని ఆరోపించారు. వరదప్రాంత పిల్లలకు స్కూల్‌ఫీజు రాయితీ, మంచినీటిబిల్లులు, కరెంట్‌బిల్లు, ఇంటిపన్ను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఆటోకార్మికులను ఫైనాన్స్ కంపెనీలు ఇబ్బందులు పెడుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణం రీసర్వే చేయించి నిజమైన బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓకి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియుజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరికృష్ణ రెడ్డి, కెవి రమణ, ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గని రాజు, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె కిరణ్ కుమార్, ఇఫ్టూ నాయకులు మీరావలి, రవీంద్ర, కొప్పుల కుమార్, షేక్‌బాజీ, సుబ్బారావు, అరుణోదయ శ్రీను, సిద్దు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు ముస్లీంల పక్షపాతి

## - వక్ఫ్ పరిరక్షణ మహాసభలో వక్తల వెల్లడి

**అమరావతి, నవంబరు 4, ప్రభాతవార్త :** విజయవాడ విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటర్ సమీపంలోని ఈద్గా మైదానంలో ఎపి స్టేట్ జమాఅతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో వక్ఫ్ పరిరక్షణ మహాసభ నిర్వహించారు. ఈ సభలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) నరసరావు పేట ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, శాసన మండలి మాజీ ఛైర్మన్ ఎండి షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సెక్యులర్ వాదని సెక్యులరిజం మత సామరస్యాన్ని కాపాడే ముస్లీంల పక్షపాతి చంద్రబాబు అని వీరన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం గురించి సిఎం చంద్రబాబు అన్ని ముస్లీం సంఘాల నేతలతో కూలంకషంగా చర్చించి తగు నిర్ణయం తీసుకుంటారని వీరు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ముస్లీం సమాజ అభిష్టానికి వ్యతిరేకంగా పనిచేయదని ముస్లీంల సమాజాభివృద్ధికి వక్ఫ్ ఆస్తులను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తుందని వీరన్నారు. రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఫైజాన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమయంలో హైదరాబాద్‌లో సిఎం చంద్రబాబు మత కలహాలను అణచివేసి మత సామరస్యాన్ని కాపాడి హజ్‌హౌస్‌ల నిర్మాణం ఈద్గాల మస్జీద్‌ల ప్రార్థనా మందిరాల అభివృద్ధికి ఇమామ్ మౌజన్‌లకు ప్రతినెలా గౌరవ వేతనం మంజూరు చేసిన ఘనత చంద్రబాబుదేనని ఫైజాన్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి మాజీ మంత్రి వడ్డే శోభనాదీశ్వరరావు జమాఅతే ఇస్లామి హింద్ జాతీయ అధ్యక్షుడు సయ్యద్, సాదాతుల్లా హుస్సేని, ఎపి స్టేట్ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, టిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి ఫతావుల్లా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంఎస్ బేగ్, ముస్లీం ప్రధాన సంఘాల నేతలు అల్తాఫ్‌రజా బాబా తదితరులు పాల్గొన్నారు.



# బందరు రోడ్డు ఆక్రమణల తొలగింపు

## -సిపి ఆదేశాల మేరకు తొలగించిన ట్రాఫిక్ పోలీసులు

**విజయవాడ క్రైం,నవంబరు 4,ప్రభాతవార్త:** బందరు రోడ్డుపై హాకర్లు ఏదో ఒక వ్యాపారాలు చేసుకుంటూ రోడ్డును ఆక్రమించి వ్యాపారాలను నిర్వహించడంతో రహదారులపై ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగిపోతుందని, రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, వాటిని నివారించాలనే



ఉద్దేశ్యంతో సిపి రాజశేఖరబాబు వాటిని తొలగించమని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిసిపి కృష్ణమూర్తి నాయుడు,ఏడిసిపి ఏవిఎల్ ప్రసన్న కుమార్ పర్యవేక్షణలో ట్రాఫిక్ సిఐ యు.రామారావు వారి సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఆటోనగర్ గేటు వరకు బందరు రోడ్డు వెంబడి ఉన్న ఆక్రమణలను తొలగించారు. అనంతరం హాకర్లకు కౌన్సిలింగ్‌ను నిర్వహించారు.

# అంగన్‌వాడి ఖాళీ పోస్టులకు దరఖాస్తులు

**నందిగామ 4 ప్రభాతవార్త:** నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వీరులపాడు మండలం జుజ్జూరు -6 అంగన్వాడీ కేంద్రంలో సహాయకురాండ్ల పోస్టులకు అర్హులైనవారు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని సిడిపిఓ భాగ్య రేణుక సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగినది . ఈ సందర్భంగా సిడిపిఓ తెలియజేస్తూ బీసీ-ఈ మహిళ పోస్టుకు 2024 జులై 1వ తేదీకి 21 సంవత్సరం నుండి 35 సంవత్సరాల లోపు మహిళ పదో తరగతి ఉత్తీర్ణురాలై ఉండాలని విద్యా అర్హత, నివాసం, కులం ఆధార్ జిరాక్స్‌తో నందిగామ ఐసిడిఎస్ కార్యాలయంలో ఈనెల 8వ తేదీ 5 గంటలలోపు నందిగామ సిడిపిఓ కార్యాలయంలో అందజేయాలని సిడిపిఓ భాగ్య రేణుక తెలియజేశారు.

# నష్టపోయిన రైతన్నను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి

**నందిగామ నవంబర్ 4ప్రభాతవార్త:** నందిగామ మండల పరిధిలోని రామిరెడ్డి పల్లి గ్రామ సచివాలయ సెక్రెటరీ కి వినతి పత్రం అందిస్తున్న ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి చుండూరు సుబ్బారావు అనంతరం జరిగిన రైతు సమావేశంలో సుబ్బారావు మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కూటమిప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు 20వేల పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వ విధానల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబంపై సుమారు రెండు లక్షల 45 వేల రూపాయలు ఉన్నది అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల కరువు మరోపక్క కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు వరదలు ముంచెత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఖరీఫ్ సీజన్లో సుమారు 12 లక్షల ఎకరాల్లో రైతాంగం పంటలు వేయలేకపోయారు ప్రస్తుతం ముగిసింది రబి సీజన్ ప్రారంభమై



రైతులు పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న దశలో మీరు ప్రకటించిన రైతుకు 20వేల రూపాయల పెట్టుబడి సాయం ఇచ్చి ఆదుకోగలరని రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం గత ఐదు సంవత్సరాలు ఈ దశలో పోలవరం ప్రాజెక్టు నిర్మానానికి నిదులు మంజూరుకు మీరు చేస్తున్న కృషి అభినందనీయం అలాగే వెనకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిగా అవసరమైన నిధులు రాబోయే బడ్జెట్లో కేటాయించి సాగునీటి రంగ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు .రాష్ట్రంలో సుమారు 40 వేల కు పైగా ఉన్నాయని అనేక సంవత్సరాలుగా చెరువులు ఆక్రమణలకు గురై కనీస మరమ్మతులు నోచుకోలేదని చెరువుల పునర్జీవానికి ముఖ్యమంత్రిగా మీరు దృష్టి సాధించగటరని వారు కోరారు. 32 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాలు ప్రజాప్రతినిధుల రాజీనామాలుతో సాధించుకున్న విశాక ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం కాకుండా నిలువరింప చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని వారు కోరారు. ఈ సీజన్లో రైతులకు అవసరమైన యూరియా ఆమ్మోనియా సల్ఫేడ్ క్రూడ్ ఆయిల్ కొల్తార్ వాష్ ఆయిల్ గ్యాస్ తదితర ఉత్పత్తులకు ఒక్కో ఫ్యాక్టరీ అందిస్తూ దేశ ప్రయోజనకరైమ ఉక్కు ప్యాక్టరీ అమ్మకాన్ని వ్యతిరేకించాలని వారు కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో పలు జిల్లాల్లో సె జూల పేరుతో పరిశ్రమలు ప్రాజెక్టుల కోసం రైతుల నుండి సేకరించిన భూములు వినియోగించినందున ఆ భూములు తిరిగి రైతాంగానికి అప్పగించాలని వారు కోరారు. రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా సొమ్ము ప్రభుత్వంమేభరించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ సిపిఐ సహాయ కార్యదర్శి కట్టా చామంతి గ్రామ రైతులు వీరమాచినేని నాగమల్లి వీరమాచినేని కృష్ణ వెలిశాల రామకృష్ణ బోడెంపూడి నరసింహారవాఉ దర్శనాల చిన్నబ్బాయి తల్లి కంటి ఏసు పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.


ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

**భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ**

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం**

**31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020**

**డిమాండ్ నోటీసు**

**(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 (ప్రకారం)**

**ఆర్‌సి/291/2023** **తేది.01.10.2024**

బ్యాంక్ ఆఫ్ బరోడా, మొవ్వ బ్రాంచ్, మచిలీపట్నం, కృష్ణాజిల్లా
వర్సస్
శ్రీమతి ఈగలపాటి జ్యోతి & వేరొకరు

టు

**(సిడి-1) శ్రీమతి ఈగలపాటి జ్యోతి,** మెస్సర్స్ ఎస్వి ఎంటర్‌ప్రైజెస్ యొక్క ప్రొప్రయిటర్, భర్త : శ్రీ ఈగలపాటి సూర్య చంద్రరావు, ప్లాట్ నెం.218/219, ఆటోనగర్, పోతపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా - 521120.

**(సిడి-2) శ్రీ ఈగలపాటి సూర్య చంద్రరావు,** తండ్రి : శ్రీ సర్వా రాయుడు, డి.నెం.12-49, వార్డు నెం.12, నాగాయలంక గ్రామం & మండలం, కృష్ణాజిల్లా - 521120.

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.511/2020లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి **రూ.21,86,049.80** పై (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ఎనభై ఆరు వేల నలభై తొమ్మిది రూపాయల ఎనభై పైసలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ 11.50% చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి **తేది:14-09-2020** నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు **తేది: 06-11-2024 ఉదయం 10.30 గం॥లకు** హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
   ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
   బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
6. దిగువ పునరుత్పత్తి చేయబడిన ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 16పై దృష్టి సారించబడినది.

**16(1)** రూల్ 2 ప్రకారం డిఫాల్టర్‌పై నోటీసు అందజేయబడినప్పుడు, డిఫాల్టర్ లేదా ఆసక్తి ఉన్న అతని ప్రతినిధి రికవరీ అనుమతితో ఆశించే అతనికి సంబంధించిన ఏదైనా ఆస్తిని తనఖా పెట్టడానికి, ఛార్జ్ చేయడానికి, లీజుకు ఇవ్వడానికి లేదా డీల్ చేయడానికి సమర్థుడు కాదు. అధికారి, లేదా ఏదైనా సివిల్ కోర్టు డబ్బు చెల్లింపు కోసం డిక్రీని అమలు చేయడంలో అటువంటి ఆస్తికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రక్రియలను జారీ చేయదు.

**16(2)** ఈ షెడ్యూల్ ప్రకారం అటాచ్‌మెంట్ చేయబడినప్పుడు, అటాచ్ చేసిన ఆస్తి యొక్క ఏదైనా ప్రైవేట్ బదిలీ లేదా డెలివరీ లేదా అందులో ఏదైనా వడ్డీ మరియు అటువంటి అటాచ్‌మెంట్‌కు విరుద్ధంగా ఏదైనా ఋణం, డివిడెంట్ లేదా ఇతర డబ్బులను డిఫాల్టర్‌కు చెల్లించడం చెల్లదు. అటాచ్‌మెంట్ కింద అమలు చేయగల అన్ని క్లెయిమ్‌లకు వ్యతిరేకంగా.

**(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్, విశాఖపట్నం ముద్రికతో 01వ రోజు అక్టోబరు 2024న జారీచేయబడినది).**

సం/- (అవసరాల అనిల్)
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

# పల్నాడు జిల్లా పరిష్కార వేదికకు 72 పిర్యాదులు

**నరసరావుపేట క్రైం, నవంబర్ 4 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదికను నిర్వహించారు. ఫిర్యాదుదారుల నుండి 72 సమస్యలను అర్జీల రూపంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్థి తగాదాలకు సంబంధించి ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. సోమవారం తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. నరసరావుపేటకు చెందిన శివరాత్రి లక్ష్మి తన భర్త శ్రీనివాస్ పై ఫిర్యాదు చేసింది. బరంపేటకు చెందిన



వెంకటరామిరెడ్డి ఆర్టీవో కార్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తానని కిషోర్ అనే వ్యక్తి రూ.లక్షా 50 వేలు తీసుకొని మోసం చేశాడని తన ఫిర్యాదులో తెలిపారు. మాచవరం గ్రామానికి చెందిన రామయ్య రూ.3 లక్షల విలువైన పందెపు ఎద్దు కనిపించకుండా పోయిందని తాడిపత్రి నందలపాడు గ్రామంలో మేకల వీరన్న దగ్గర సదరు ఎద్దు ఉందని ఇప్పించాలని కోరారు. యత్రబాలెం గ్రామానికి చెందిన షేక్.మస్తాన్ తన ఫిర్యాదులో డిజిపి ఆఫీస్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని లోకేష్‌రెడ్డి అనే అతను రూ.25 లక్షలను ఫోన్‌పే ద్వారా తీసుకున్నారని, ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశారన్నారు. ఈ ఫిర్యాదులపై పోలీస్‌శాఖ తగిన చర్యలు తీసుకుంటుందని ఎస్పీ కె.శ్రీనివాసరావు తెలియజేశారు.

## ఇర్లపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల, నవంబర్4, ప్రభాతవార్త:** మండలంలోని ఇర్లపాడు గ్రామంలో పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ నిధులు రూ 5లక్షల అంచనా వ్యయంతో గ్రామంలో అంతర్గత రహదారులు, మరియు డ్రైనేజీల నిర్మాణాలకు మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం శంకుస్థాపన చేసి అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రూ 4500 కోట్ల వ్యయంతో రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, యండిఓ స్వరూపారాణి, రంగనాధులు నాగేశ్వరరావు, పి హనుమంతురావు, క్లస్టర్ ఇన్‌చార్జి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సియం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, నవంబర్4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తొందని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో వివిధ ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్న 13మందికి సోమవారం ప్రత్తిపాటి నివాసంలో సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ప్రత్తిపాటి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఆసుపత్రులకు మహర్దశ తీసుకురాబోతున్నామని తెలిపారు. పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. అత్యవసర పరిస్థితులలో వివిధ ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్న నిరుపేదలకు సియం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపారు. చిలకలూరిపేటకు చెందిన మామిడి వైష్ణవికి రూ 1,55,306, ఉటుకూరి లక్ష్మణ శ్రీనివాసరావుకు రూ 81వేలు, బొందిలి కావ్యబాయికి రూ 81వేలు, యడవల్లికి చెందిన టి నరేంద్రకు రూ 90వేలు, గోరంట్లవారిపాలెంకు చెందిన నాగళ్లరు శివరామ్ ప్రసాద్‌కు రూ 25వేలు, వేలూరు గ్రామానికి చెందిన షేక్ జలీల్‌కు రూ 1.25వేలు, బొప్పూడి గ్రామానికి చెందిన వెంకట నాగేంద్రకుమార్‌కు రూ 65వేలు, పసుమర్రు గ్రామానికి చెందిన వడ్లమూడి రమాదేవికి రూ 37,378, పోతవరం గ్రామానికి చెందిన షేక్ లింగంగుంట్ల జైనాబికి రూ 37,378 యడ్లపాడు మండలం సొలస గ్రామానికి చెందిన తడిగిరి నాగేశ్వరరావుకు రూ 66,586, కొండవీడుకు చెందిన దరఖాసి హెబెల్‌కు రూ 20వేలు, నాదెండ్ల మండలంకు చెందిన గ్రంధి సంగీతలక్ష్మికి రూ 23,400 నల్లమోతు సత్యనారాయణకు రూ 85వేలు చొప్పున సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రత్తిపాటి లబ్ధిదారులకు అందచేశారు.



## ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం

**బాపట్ల, నవంబర్4, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ప్రజా సమస్యలను ప్రజా వేదిక కార్యక్రమంలో అర్జీల రూపంలో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమ్యలను తక్షణమే పరిష్కారమార్గం దిశగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమయపాలన పాటించని అధికారులపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. అర్జీల రూపంలో భూ సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయని క్రింది స్థాయిలో రెవిన్యూ సిబ్బంది తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డిఆర్‌వో సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో గ్లోరియాలు పాల్గొన్నారు.



## ఘనంగా గ్యార్మీ వేడుకలు

**పొన్నూరు, నవంబర్ 4, ప్రభాతవార్త:** స్థానికంగా జరిగిన గ్యార్మీ వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ప్రతి రోజు ఏదో ఒక చోట జెండా ఊరేగింపు, అన్న సంతర్పణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. గుంటూరు బస్టాండ్‌లోని జెండా చెట్టువద్ద జరిగిన గ్యార్మీ వేడుకల్లో రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా పాల్గొన్నారు. మత సామరస్యానికి ప్రతీక గ్యార్మీ వేడుకలని చెప్పారు. కుల, మతాలకు అతీతంగా ఈ వేడుకల్లో పాల్గొని అన్న సంతర్పణలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తారని చెప్పారు. ఇలాంటి వేడుకలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షేక్ మహ్మద్(మాము), మెడికల్ షాపు బాబు, మొల్లా నసీరుద్దీన్, ఇస్లాంపేట ముస్లీం యువత తదితరులు పాల్గొన్నారు.



## నేడు డిఆర్‌సి సమావేశం

**బాపట్ల, నవంబర్4, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో డిస్ట్రిక్ రివ్యూ కమిటి సమావేశంలో నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర గృహనిర్మాణ శాఖసమాచార పౌరు సంబంధాల శాఖ మంత్రి గొలుసు పార్ధసారధి హాజరు కానున్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10గం॥లకు జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్‌తో పాటు శాసన సభ్యులంతా. జిల్లా అధికారులు పాల్గొనున్నారు. అనంతరం బాపట్ల పార్టీ కార్యాలయంలో జరిగే కార్యకర్తలు సమావేశంలో పాల్గొంటారు.

## తెదేపా కార్యకర్త కుమార్ మృతి

**పొన్నూరు, నవంబర్ 4, ప్రభాతవార్త:** పట్టణంలోని 8వ వార్డు, క్యాబిన్ పేటకు చెందిన టిడిపి బూత్ కమిటి కన్వీనర్ గర్నెపూడి అనిల్‌కుమార్ తండ్రి గర్నెపూడి కుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్ హుటాహుటిన క్యాబిన్‌పేట వెళ్ళి కుమార్ మృతదేహంపై పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్ వెంట నాయకులు, కార్యకర్తలున్నారు.



## కులగణనతో పాటుగా బీసీ గణన కూడా చేపట్టాలి

**-కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి**



**వేమూరు నవంబరు 3 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో జనగణనతో పాటు ఓబీసీ కులాల గణన కూడా చేపట్టాలని, బీసీలకు అన్ని రంగాల్లో రావలసిన రిజర్వేషన్‌తో పాటుగా చట్ట సభలో బీసీలకు 34శాతం రిజర్వేషన్ కల్పించాలని బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ప్రభుత్వం బీసీలకు రక్షణ చట్టం అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీని త్వరిత గతిన అమలు చేయాలని కోరారు. అదే విధంగా గత వైసిపి ప్రభుత్వ హయాంలో బీసీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని, నిధులు కూడా మంజూరు చేయలేదని గుర్తు చేశారు. కావున కూటమి ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశంలో బీసీ కార్పొరేషన్‌కు తగినన్ని నిధులు కేటాయించి, బీసీల అభ్యున్నతికి ఉపయోగించాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీల్లో భాగంగా 50సంవత్సరాలకే పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీ మేరకు నూతన పెన్షన్ విధానాన్ని త్వరిత గతిన అమలు చేయాలని యార్లగడ్డ గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి పాటుపడుతున్న యువనేత లోకేష్ : డాక్టర్ కైతేపల్లిషాలెంరాజు

**వేమూరు నవంబరు 4 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి యువనేత రాష్ట్ర ఐటీశాఖ మాత్యులు నారా లోకేష్ ఎంతగానో కృషి చేస్తున్నారని టిడిపి నేత గ్రేస్ పౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెంరాజు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ గతవారం రోజులుగా ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ విస్తృతంగా పర్యటించి పారిశ్రామిక దిగ్గజాలను కలిసి హాల్లో ఆంధ్రప్రదేశ్‌ల్లో పెట్టుబడులు పెట్టాలని కోరడం జరిగిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామంగా ఉందని, పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తుందని పారిశ్రామిక వేత్తలు సమ్మెట్లో వివరించినట్టు గుర్తు చేశారు. గత ప్రభుత్వ విధ్వంసక విధానాల కారణంగా దారి తప్పిన పారిశ్రామిక విధానాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలను ఆకర్షించేందుకు మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని వివరించారు. పరిశ్రమ దారుల్లో నెలకొన్నటువంటి అభద్రతా భావాన్ని తొలగించి వారికి భరోసా ఇస్తూ తిరిగి రాష్ట్రానికి రప్పించే విధంగా మంత్రి లోకేష్ గురుతల బాధ్యత తీసుకుని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్న ఆలోచనతో మంత్రి లోకేష్‌బాబు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని షాలెంరాజు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి అదే విధంగా ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని పేర్కొనారు. ముఖ్యంగా యువనేత లోకేష్‌బాబు యువ భవిష్యత్తు కోసం, భావితరాల భవిష్యత్తు కోసం రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉండాలన్న ఆలోచనతో ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తూ చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు.

## పశువులకు చికిత్స శిబిరం

**దుర్గి, నవంబర్ 4, ప్రభాతవార్త :** దుర్గి పశువైద్యశాలలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాదుల ప్రత్యేక చికిత్స శిబిరం సోమవారం జరిగింది. పశుసంవర్ధశాక మాచర్ల సహాయ సంచాలకులు జగదీష్‌బాబు పశువులకు సంక్రమించే వ్యాదులు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పశుపోషకులకు పలు సూచనలు చేశారు. ఎదకురాని పశువులకు ప్రత్యేక వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆడ దూడల కోసం ప్రత్యేక వైద్యసేవలు అందించటం జరుగుతుందన్నారు. సంచార వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 21వ అఖిలభారత పశుగణన చేపట్టడం జరుగుతుందని దానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పశుగణన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పశువైదా ్యధికారులు డాక్టర్ దిలీప్, డాక్టర్ నాగవల్లి, డాక్టర్ శివ, పలువురు పశుపోషకులు పాల్గొన్నారు.



## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

**చిలకలూరిపేట, నవంబర్4, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్ట్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణను, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావును సోమవారం చిలకలూరిపేట పట్టణంలోగల సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారిద్దరిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆక్రమణల తొలగింపు

**యడ్లపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయం వద్ద గతంలో జరిగిన ప్రజా సమస్యలపై జరిగిన కార్యక్రమాన్ని విచ్చేసిన స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు అందజేసిన ఫిర్యాదులో బాగంగా అధికారులు సోమవారం చర్యలు చేపట్టారు. యడ్లపాడు గ్రామ ఎర్రచెరువు రోడ్డులో అక్రమణలు తొలగించాలని కోరటం జరిగిందని, దీనిపై ఎమ్మెల్యే వెంటనే అధికారులను అదేశించటం వారు సర్వీస్ రోడ్డు నుండి తహశీల్దార్ కార్యాలయం సమీపం వరకు కొలతలు వేసి ఇరువైపుల కాల్వకట్టపై ఉన్న అక్రమణలను తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగ పంచాయితీ సెక్రటరీ శశికళ వివరిస్తూ రోడ్డు వెడల్పు 12మీటర్లు, పొడవు 300మీటర్ల వరకు ఉందని, రోడ్డు ఇరువైపుల ఉన్న సైడ్ డ్రైన్ పూర్తిగా అక్రమణకు గురైందని, దీనిని తీసివేసే ప్రక్రియ నిర్వహించుతున్నామన్నారు.



## నరసరావుపేటలో అమృత మహావీర గణపతి అన్నప్రసాద మహోత్సవం

**నరసరావుపేట, నవంబర్ 4 ప్రభాతవార్త :** నరసరావుపేటలో అమృత మహావీర గణపతి



అన్నప్రసాద మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యంగ్ స్టార్స్ హెల్పింగ్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహావీర గణపతి ఏకాదశి 11వ వార్షికోత్సవ విందు కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే అరవింద్‌బాబు కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాది గణపతి ఉత్సవాలను ఘనంగా, వైభవంగా నిర్వహించి విజయవంతం చేస్తున్న కమిటీ కన్వీనర్ వనమా పవన్‌కుమార్, వారి స్నేహితులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, పార్టీ నాయకులు గూడూరు శేఖర్, వనమా శివ తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో ఎమ్మెల్యే పర్యటన...**

కార్తీకమాసాన్ని పురస్కరించుకొని పలు దేవాలయాల వద్ద భక్తులకు ఏర్పాటు చేసిన మౌళిక వసతులు, సౌకర్యాలపై ప్రత్యేకంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఎన్ఎస్‌పి కాలనీ శివాలయంలో భక్తులకు, స్వాములకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. శివాలయానికి వచ్చిన భక్తులను ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే విధంగా బరంపేట శిశుమందిర్ వద్ద కాలువ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. మసీదు, పాఠశాలలు వంటి ప్రాంతాలలో వ్యర్థాలను తొలగించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## రాష్ట్రష స్థాయి హాకీ అండర్ 19 బాయ్స్ పోటీలకు హైవెండ్ హైస్కూల్ క్రీడాకారులు

**కర్లపాలెం, నవంబర్4, ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు హైవెండ్ స్కూల్ విద్యార్థులు పిట్టు సాయి హర్షవర్ధన్ రెడ్డి 7వ తరగతి లుక్క గణేష్ 9వ తరగతి ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. అండర్ 19 తరపున నవంబర్ 16నుండి 18వ తేది వరకు నంద్యాలలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పెదమల్లు ఉదయచంద్రరావు, పెదమల్లు చాంధిని, బిసాయి మహేంద్ర, ఇన్చార్జి లక్ష్మీ ప్రసన్న, పిఈటి శివగోపి రాజు తెలియజేసినారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామ పెద్దలు ఇతరులు పాల్గొన్నారు.



## మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షునిగా షేక్.మహ్మద్ రఫీ

**నరసరావుపేట, నవంబర్ 4 ప్రభాతవార్త :** మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షునిగా షేక్.మహ్మద్ రఫీ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి మస్తాన్‌వలి ఆయనకు సోమవారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ ఫారుక్, మస్తాన్‌వలిలకు కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు. వారి సమస్యల పరిష్కారానికి ఎంహెచ్‌పిఎస్ ఆద్వర్యంలో పోరాడుతామని తెలియజేశారు.

**తమిళనటి సుధపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి...**

తమిళనాడులో తెలుగు మాట్లాడేవారిపై తమిళ నటి సుధ చేసిన వ్యాఖ్యలను ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్‌వలి ఖండించారు. తెలుగువారు మంత్రులు కావడంపై ఆమె చేసిన వ్యాఖ్యల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగుభాషను అవమానకరంగా మాట్లాడటం శోచనీయమన్నారు. తెలుగు, తమిళ రాష్ట్రాల ప్రజలు అన్నదమ్ములుగా కలిసి ఉంటున్నారని, ఇటువంటి వారి వలన ఐక్యత దెబ్బతింటుందని మస్తాన్‌వలి విమర్శించారు.

## మానవత్వానికి మారుపేరు కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల, నవంబర్4, ప్రభాతవార్త:** మానవత్వానికి మారుపేరుగా కలెక్టర్ జె వెంకట మురళి నిలిచారు. కర్లపాలెం మండలం ప్యార్లీ పంచాయితీ పాతపాలెంకు చెందిన డి విజయమ్మ కుమారుడు సందీప్ విద్యుత్ శాఖలో లైన్ మెన్‌కి సహాయకుడిగా పనిచేస్తూ విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో ఆ కుటుంబానికి కలెక్టర్ జె వెంకట మురళి బాసటగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ కుటుంబానికి ఆధారమైన ఏకైక కుమారుడు ఉద్యోగం చేస్తూ మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఆర్థిక భారంతో అల్లాడుతున్నారన్నారు. దీంతో రూ.5లక్షల ఆర్థిక సాహాయం, కుటుంబంలోని ఒక వ్యక్తికి ఉద్యోగ భద్రత కల్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. గత 15రోజుల క్రితం కలెక్టర్ జె వెంకట మురళికి మృతుడి తల్లి విజయమ్మ ఆర్థిక ఇబ్బందులను తెలియజేయడంతో ఆ కుటుంబాన్ని ఆదుకునే దిశగా కలెక్టర్ అడుగులు ముందుకు వేయటంతో ఆ కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## ప్రఖ్యాతిగాంచిన సంస్థలో 27 మంది తిరుమల విద్యార్థులకు ఉద్యోగాలు

**రొంపిచర్ల, నవంబర్ 4 ప్రభాతవార్త :** చెన్నైకు చెందిన జెడ్‌ఎఫ్ వెబ్‌కో కంపెనీకి 27 మంది నరసరావుపేట తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈసిఈ, ఈఈఈ బ్రాంచ్‌ల నుండి విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ విద్యార్థుల అభినందన కార్యక్రమంలో సోమవారం తెలియజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికలకు మొత్తం 171 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. వారిలో 43 మంది వ్రాతపరీక్షలో ఉత్తీర్ణత సాధించారన్నారు. అయితే పర్సనల్ ఇంటర్వ్యూలో 27 మంది మాత్రమే ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ మాట్లాడుతూ దిగ్గజ కంపెనీలలో అత్యధిక వేతనాలతో తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు.



## 23వ నేషనల్ ఓపెన్ కరాటే పోటీలలో ఆర్‌విఎస్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ

**చిలకలూరిపేటటౌన్, నవంబర్4, ప్రభాతవార్త:** విజయవాడ చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఈనెల 3వతేదిన 23వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఆర్‌విఎస్ హైస్కూల్ విద్యార్థి వి హేమంత్ మొదటి బహుమతి మరియు సిహెచ్ జ్ఞానలక్ష్మి రెండవ బహుమతి సాధించారు. కాగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బహుమతులు సాధించిన విద్యార్థులను చిలకలూరిపేట విద్యాసంఘం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌మైలవరపు శివానందకుమార్, మరియు ప్రిన్సిపల్ షేక్ గౌశల్ అజంలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులలోనే కాకుండా క్రీడలలోకూడా విజయం సాధించడం హర్షనీయమని అన్నారు.



## చదలవాడ జయరాంబాబు సేవలు చిరస్మరణీయం

**గుంటూరు విద్య, నవంబర్ 4, ప్రభాతవార్త :** దివంగత మాజీ ఎమ్మెల్యే చదలవాడ జయరాంబాబు సేవలు చిరస్మరణీయమని చదలవాడ జయరాంబాబు తనయుడు చదలవాడ రఘురాం, పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. సోమవారం చదలవాడ జయ రాంబాబు పంచమ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక కొరిటెపాడు మెయిన్‌రోడ్డులో ఉన్న చదలవాడ జయరాంబాబు కాంస్య విగ్రహానికి మిరియాల వీరయ్య, ఆర్‌బి ఫ్రాంక్లిన్, రాజారావు, ఆలపాటి శ్రీనివాసరావు, మోహన్‌రఘురాం, కాకుమాను రత్నం రాజు, మల్లి కార్జునరావు తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్‌సిఎం పాఠశాల్లో పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీచేశారు. వక్తలు మాట్లాడుతూ చదలవాడ జయరాంబాబు రాజకీయంగానే కాక, సేవాపరంగా గుంటూరు నగరానికి అందించిన సేవలు, ఎప్పటికి మరువలేనివన్నారు. నేటితరం రాజకీయ నాయకులు ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని నగరాభివృద్ధికి ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## జనసేన పార్టీపై దుష్ప్రచారాలను ఖండించిన నాయకులు

**నరసరావుపేట, నవంబర్ 4 ప్రభాతవార్త :** జనసేనపార్టీ పై నియోజకవర్గంలో అవాస్తవాలను ప్రచారం చేస్తున్న వారి వ్యాఖ్యలను తీవ్రంగా పార్టీ నాయకులు సోమవారం ఖండించారు. విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు షేక్.అద్రూఫ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, గోపి, లక్ష్మినారాయణ, నాగుల్‌మీరా తదితరులు పాల్గొని మాట్లాడారు. సామాజిక మాధ్యమాలలో ఇద్దరి మధ్య జరిగిన వివాదాన్ని జనసేనపార్టీకి అంటగట్టడం దారుణమన్నారు. ఇటువంటి ప్రచారాలను మానుకోవాలన్నారు. ఒక చరవాణి రిపోర్టర్ ఇటువంటి ప్రచారాలను చేస్తున్నారని విమర్శించారు.

**రాజేశ్వరి యాదవ్‌కు రూ.10 వేలు అందించిన సయ్యద్ జిలానీ...**

ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను కలిసేందుకు కర్నూలు జిల్లా ఆదోని మండలానికి చెందిన వీర మహిళ రాజేశ్వరి చేపట్టిన వారాహి సైకిల్ యాత్రను జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సయ్యద్ జిలానీ అభినందించారు. ఆమెకు రూ.10 వేలను ఈ సందర్భంగా అందజేశారు. వారి యాత్ర దిగ్విజయంగా పూర్తి చేయాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్.అద్రూఫ్, మిరియాల వెంకట సుబ్బమ్మ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## పరుగు పోటీలలో కృష్ణవేణి డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

**నకరికల్లు, నవంబర్ 4 ప్రభాతవార :** పరుగు పోటీలలో నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. వివరాలను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్రాస్ కంట్రీ పురుషుల, మహిళల పరుగు పోటీలు కాజీపాలెంలోని కెవిఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో కృష్ణవేణి కళాశాలకు చెందిన విద్యార్థినులు మహిళా విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. కె.విశాలాక్ష్మి, ఎం.శిరీష, టి.కస్తూరి క్రాస్‌కంట్రీ యూనివర్శిటీ జట్టుకు ఎంపికయ్యారు. వీరు 18,19 తేదీలలో మంగుళూరులో జరిగే అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయ క్రాస్ కంట్రీ పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ కె.నాసరయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.



# పరిపాలనా వైఫల్యమే ప్రధాన సమస్య : ఏపి చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యులు

**యడ్లపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త :** డాక్టర్ బిఅర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్పష్టంగా కనిపిస్తుంది పరిపాలనా వైఫల్యమే కారణమని, దీని కారణంగానే విద్యార్థులు తమ సమస్యలు పరిష్కారం కావటం లేదని మరలా గోడదూకి పారిపోవటం వంటివి చేస్తున్నారని ఏపి చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి పేర్కొన్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు పంచాయితీ పరిధిలోని బోయపాలెం గ్రామం వద్ద నున్న డాక్టర్ బిఅర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను అమె సోమవారం సాయంత్రం విచ్చేసి విద్యార్థులతో సమావేశమైనారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ ఈ పాఠశాలలో ఇటువంటి సంఘటనలు రెండవ సారి జరిగిందని, ఇది పదే పదే రిపీట్ అవ్వకూడదని, ప్రతి పాఠశాలలో విద్యాశాఖ కమీషనర్ కంప్లైట్ బాక్సులు ఏర్పాటుచేసి ప్రతి నెల తీసి పరిశీలించాలని అదేశించారని, అయితే ఇటువంటివి ఇక్కడ లేకపోవటం వల్ల వారి సమస్యలు తెలపటం వల్ల వారు



పారిపోతున్నారని, విద్యార్థుల లీడ్ చేయటం ఉపాధ్యాయులకు టాస్క్‌లాంటిదని, ప్రిన్సిపాల్ సరిఅయిన గైడ్ చేయకపోవటం వల్ల జరుగుతున్నాయని, గతంలో ఇరవై మంది వరకు విద్యార్థులను పంపటం జరిగిందని, వారి హక్కులకు భంగం కలిగించినట్లేనని, వారిని పిలిపించి వారికి గైడ్‌లైన్స్ చేయాల్సిన అవసరం ఉందని, అవసరమైత బాలల హక్కుల సంరక్షణ కమిటీద్వారా వారితో మాట్లాడి విద్యార్థులను యదాతదంగా వచ్చే విధంగా చేయటం జరుగుతుందని, పట్టించుకోక పోతే వారు విద్యకు దూరమవుతారని, వారి హక్కులను భంగం కలించకూడదన్నారు. ఇవన్ని క్షేత్రస్థాయిలో జరగాలని దృష్టిసారించారని, గతంలో ప్రిన్సిపాల్, టీచర్స్‌ను మార్చమని విద్యార్థులు ఫిర్యాదుచేయటం జరిగిందని, కమిషన్ గతంలో అన్నీ పరిశీలించి ప్రభుత్వానికి పంపటం జరుగుతుందని, ఈలోపే మరలా ఇటువంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని అన్నారు. ఇప్పుడు పాఠశాలలో ఉన్న ప్రిన్సిపాల్‌తో సహా 16మంది స్టాఫ్‌ను బదిలీచేయటం జరిగిందని, ఇందులో 4గురు వచ్చి జేరారని, మిగిలిన 11మంది త్వరలోనే చేరుతారని తెలిపారన్నారు. ఏది ఏమైనా విద్యార్థుల ప్రాధమిక హక్కులకు భంగం కలుగకుండా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉండే స్టాఫ్‌ను ఏర్పాటుచేయాలని సూచించటం జరుగుతుందన్నారు. అమెతోపాటు సిడిపివో శాంతకుమారి పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కార వేదికే ప్రజా వేదిక

**బాపట్ల, నవంబర్4, ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పరిష్కార వేదికే ప్రజా వేదికని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. చట్టబద్ధంగా అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని శనివారం ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదులతో వచ్చిన అర్జీలను స్వీకరించి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. కుటుంబ కలహాలు, ఆస్తీ తగాదాలు, ఆర్థిక లావాదేవీలలో మోసాలు వంటి పలు సమస్యలు అర్జీలలో స్వీకరించామన్నారు. ప్రజా సమస్యలను అర్జీల రూపంలో కార్యాలయానికి వచ్చి తెలుపవచ్చని వాటిని పరిష్కరించే దిశగా వేగవంతంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ ఇంఛార్జ్ సిఐ శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజలకు రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, నవంబరు 4 ప్రభాతవార్త:** మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని ప్రజలకు రక్షిత మంచినీరు అందించడమే కూటమి ప్రభుత్వ





లక్ష్యమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం పురపాలక సంఘ సమావేశ మందిరంలో మున్సిపల్ సాధారణ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాచర్ల పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు టెండర్లు పాల్గొని టెండర్లు దక్కించుకొని పనులు ప్రారంభించని టెండర్లను రద్దు చేస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. పురపాలక సంఘ పరిధిలో వీధిలైట్లు ఏర్పాటు చేయడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. వీధుల వెంట తిరుగుతున్న వీధి కుక్కల వల్ల ప్రజలకు రేబిస్ వ్యాధి సోకకుండా వేసే వ్యాక్సిన్ కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధులు మంజూరుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పురపాలక సంఘ పరిధిలోని వవార్డుల్లో ప్రధాన మురుగు కాలువల్లో పూడిక తొలగించేందుకు టెండర్లు ఖరారు చేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పురపాలక సంఘ పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కౌన్సిలర్లు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. మురుగు, చెత్త తొలగించడం, వీధిలైట్లు, తదితర పనుల గురించి పురపాలక సంఘ కార్యాలయ సిబ్బందితో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి వారి మన్నన పొందాలని ఎమ్మెల్యే సూచించారు.

# మాచర్లలో పురుగులు పట్టిన కేకులు అమ్మకం

**- వారంక్రితం తనిఖీలు చేపట్టిన మున్సిపల్ అధికారులు - తీరు మార్చుకోని యాజమాన్యాలు**

**మాచర్ల, నవంబరు 4 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని పలు దుకాణాలు, బేకరీలపై మున్సిపల్ అధికారులు దాడులు చేసి, ఆకస్మిక తనిఖీలు చేపట్టినా వాటి తీరు మారడం లేదు. గత వారం క్రితం రింగురోడ్డులోని మైబైకరీలో మున్సిపల్ ఆహార తనిఖీ అధికారులు తనిఖీలు చేపట్టి, బూజు పట్టిన మాంసం, ఆహార పదార్థాలను గుర్తించి, యాజమాన్యాన్ని మందలించి, జరిమానా విధించారు. వారం కూడా తిరగకముందే బేకరీలో ఆదివారం సాయంత్రం బర్త్‌డే కేకును రూ.800లతో కొన్న కేకు కట్ చేసినప్పుడు అందులో సన్నటి పురుగులు కనిపించాయని ఓ వినియోగదారుడు వాపోయాడు. ఈ విషయాన్ని అధికారులకు తెలియజేసినా స్పందించలేదన్నారు. వినియోగదారుడు పురుగులు పట్టిన కేకు వీడియోను తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టగా పట్టణమంతా చర్చనీయాంశంగా మారింది. వినియోగదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి దుకాణాలు, బేకరీలు, నీటి ప్లాంట్లుపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో తెదేపా ఇన్‌ఛార్జి డాక్టర్ లక్ష్మి, లలిత్‌సాగర్ దంపతులు

**నరసరావుపేట, నవంబర్ 4 ప్రభాతవార్త :** శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామిని



సోమవారం దర్శి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌లు దర్శించుకున్నారు. వారితో పాటు వారి కుమారులు అక్షయనంద, అభయ్‌వర్ధన్‌లు స్వామివారి దర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి, లలిత్‌సాగర్ దంపతులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. స్వామివారి దయతో ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇదే విధమైన సుఖ సంతోషాలను రాష్ట్రంలోని కుటుంబాలకు మల్లికార్జునస్వామి ప్రసాధించాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్‌సాగర్‌లు వేడుకున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్జీవోలు ప్రచారం చేయాలి : డిటిసి సంజీవ్‌కుమార్


**రొంపిచర్ల, నవంబర్ 4 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్జీవోలు ప్రచారం చేయాలని డిటిఓ సంజీవ్‌కుమార్ అన్నారు. పల్నాడు జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయనను రోడ్డు సేఫ్టీ ఎన్జీవో కమిటీ సభ్యులు, అధ్యక్షులు ఆర్.కె.దుర్గపద్మజా, బంగారయ్య తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో ఉన్న గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిటిఓ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలలో చైతన్యం కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. హెల్మెట్‌లను తప్పక ద్విచక్ర వాహనదారులు ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు భవిష్యత్తులో తమశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేశారు.

## డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ప్రోత్సాహం

**నరసరావుపేట, నవంబర్ 4 ప్రభాతవార్త :** డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమాన్ని నిర్వహించారు. వివరాలను సోమవారం హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో సత్తెనపల్లిరోడ్డులోని స్టేడియంలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి అండర్-14 బాస్కెట్ బాల్ క్రీడల నిర్వహణకు సంబంధించి ఆర్థిక సహకారం అందించామని ఏవో డాక్టర్ పరిటాల సత్యనారాయణ తెలియజేశారు. క్రీడలు మానసిక, శారీరక వికాసానికి దోహదపడతాయన్నారు. 68వ రాష్ట్రస్థాయి బాల బాలికల బాస్కెట్ బాల్ పోటీలు నరసరావుపేటలో జరగడం సంతోషమన్నారు. 13 జిల్లాల నుండి 400 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరైనట్లు వారు తెలియజేశారు.


## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

సత్తెనపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన సంఘటన సోమవారం జరిగింది. ములకలూరు - గోళ్ళపాడు గ్రామాల మధ్య కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై వస్తున్న భార్యాభర్తలు ఇరువురికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో భార్యభర్తలలో భర్తకు కాలు విరిగినట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులు సత్తెనపల్లి మండలం గార్లపాడు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.



# పత్తి కొనుగోళ్లును ప్రారంభించాలని తహాశీల్దార్‌కు వినతి

**పెదకూరపాడు, నవంబర్ 4 ప్రభాతవార్త :** పత్తి కొనుగోళ్లను ప్రారంభించాలని జిల్లా రైతు సంఘం నాయకులు దర్శి శేషారావు, రైతు ప్రతినిధులు సోమవారం కోరారు. ఈ మేరకు తహాశీల్దార్ డానియేల్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ సిసిఐ కేంద్రాలలో పత్తి కొనుగోళ్ళు ప్రారంభించాలన్నారు. క్వింటాకు రూ.10 ధర ఇవ్వాలన్నారు. తేమశాతం నిబంధనలను సడలించాలని రైతు ప్రతినిధులు కోరారు.




# బాస్కెట్ బాల్ విజేతలకు బహుమతుల అందజేత

**నరసరావుపేట టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త :** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆటల పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ బాల బాలికల టోర్నమెంట్ జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జరగడం సంతోషమన్నారు. పోటీలలో ఎవరు ఓడిపోయినా, గెలిచినా బాస్కెట్ బాల్ ఆటను విజేతగా చూడాలన్నారు. క్రీడలలో పాల్గొనేవారు ఖచ్చితంగా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. అయితే ప్రస్తుత క్రీడా రంగంలో క్రీడా స్ఫూర్తి కొంత తగ్గిపోతుందని ఈ తీరు బాధాకరమన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదపడే క్రీడల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేయూతనిచ్చి ప్రోత్సహించాలన్నారు. నాయకత్వ లక్షణాలు క్రీడాల ద్వారానే పెంపొందించడం జరుగుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే చేదు అనుభవాలు, పలు సందర్భాలలో జరిగే ఓటమి క్రీడల్లోనూ సహజంగా జరుగుతుందన్నారు. తొలుత విజేతలైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి బహుమతులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్లు, ఛైర్మన్‌లు రాయల శ్రీనివాసరావు, కె.నాసరయ్య, మైనీడి శ్రీనివాసరావు, వనమా శివ తదితరులు పాల్గొన్నారు.



## కోటప్పకొండ కార్తీకమాస పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, నవంబర్ 4 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పర్యటించారు. ఆయనకు ఆలయ అధికారులు, పూజారులు ఘనంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ఈవో చంద్రశేఖరరావు ఎమ్మెల్యే అరవింద్‌బాబుకు ఈ సందర్భంగా కార్తీకమాస ఏర్పాట్ల గురించి తెలియజేశారు. ఎమ్మెల్యే అరవింద్‌బాబు త్రికోటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదే విధంగా ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆలయ ఈవో చంద్రశేఖరరావుతో చర్చించారు. కార్తీకమాసం ఎంతో పవిత్రమైందని, భక్తులు జిల్లా నలుమూలల నుండి త్రికోటేశ్వరస్వామి దర్శనం కోసం రావడం జరుగుతుందని, ఏర్పాట్లలో ఎక్కడా లోపాలు లేకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు కడియాల రమేష్, కడియం కోటి సుబ్బారావు, తాండవ కృష్ణ, మాజేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు



కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం పాల్గొన్నారు. స్థానిక మార్కెట్‌యార్డు నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తలందరూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ రూ.100లతో సభ్యత్వం తీసుకోవాలన్నారు. రూ.5 లక్షల వరకు ప్రమాద భీమా ఉంటుందన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలను వ్యయం చేస్తున్న రాజకీయ పార్టీ తెలుగుదేశంపార్టీ అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం కార్యకర్తపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**అమరావతి, నవంబర్ 4 ప్రభాతవార్త :** మండలంలోని ఎండ్రాయి గ్రామంలో సిపిఎం కార్యకర్త నందూరి వెంకటేశ్వరరాజుపై దాడి చేసిన వారిన వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జి.రవిబాబు అన్నారు. అమరావతి ఏరియా హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న వెంకటేశ్వరరాజును వారు పరామర్శించారు. గ్రామంలో ఒక మహిళకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించి ఆమెకు అండగా ఉన్నందుకు గోరంట్ల శివనాగశేఖర్‌రాజు, అతని తండ్రి, టిడిపి నాయకులు నాగమల్లేశ్వరరావు, అతని బావమరిది రత్నాకర్ ప్రసాద్‌రాజులు దాడి చేశారని తెలిపారు. అన్యాయాన్ని ఎవరికైనా చెప్తే భరోసాను ఇవ్వడం న్యాయమన్నారు. తప్పు చేసినవారు ఇటువంటి దాడులకు పాల్పడటాన్ని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని రవిబాబు, సయ్యద్ మొహిద్దీన్‌వలి, ఎస్.కె.రఫీ, ఆంజనేయరాజులు కోరారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే కన్నా పరామర్శ

**సత్తెనపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త :** మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం పరామర్శ తెలిపారు. ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామంలో పార్టీ నాయకులు మాణిక్యాలరావు మాతృమూర్తి కనుమూశారు. సమాచారం తెలుసుకొని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వారి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల, గ్రామ నాయకులు ఉన్నారు.



# శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

**గురజాల, నవంబరు 4 ప్రభాతవార్త:** కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో మండల పరిధిలోని శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. మండలంలోని దైద బిలంకు భక్తులు అధిక సంఖ్యలో



తరలివచ్చారు. వేకువజాము నుంచే కృష్ణానదిలో స్నానమాచరించి బిలంలో వేంచేసియున్న శ్రీగంగా పార్వతి సమేత అమరలింగేశ్వరస్వామికి అభిషేకాలు జరిపారు. కార్తీక దీపారాధన గావించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. అలాగే గురజాల పట్టణంలోని అమరలింగేశ్వరస్వామి, ఇష్టకామేశ్వరస్వామి, ముక్కంటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో పాల్గొన్నారు.

# రోడ్లను అద్దంలా తీర్చిదిద్దాలి

**-ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట, నవంబర్4, ప్రభాతవార్త:** రోడ్ల మరమ్మత్తులను వేగంగా పూర్తిచేసి అద్దంలా తీర్చిదిద్దాలని ఆర్ అండ్‌బీ అధికారులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశించారు. సోమవారం ప్రత్తిపాటి నివాసంలో ఆర్ అండ్‌బీ అధికారులతో ప్రత్తిపాటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్ల మరమ్మత్తులకు నిధులు కేటాయించామని, ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టాలని సూచించారు. ఆక్సిడెంట్ జోన్‌లను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ860 కోట్లతో రోడ్ల మరమ్మత్తుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, రోడ్ల నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ఆ సమావేశంలో ఆర్ అండ్‌బీ డీఈ, జేసి కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



## సిపియం సీనియర్ నాయకుడు బొల్లు శంకరరావు చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేటరూరల్, నవంబర్4, ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామానికి చెందిన సిపియం సీనియర్ నాయకుడు బొల్లు శంకరరావు ఇటీవల మృతిచెందారు. కాగా సోమవారం మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు బొప్పూడి గ్రామంలో జరుగుతున్న శంకరరావు పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజారమేష్ తదితరులు పాల్గొని శంకరరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## వంగులూరి వెంగళరాయుడు మాతృమూర్తి సారమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబర్4, ప్రభాతవార్త: పట్టణ వాస్తవ్యులు వంగులూరి వెంగళరాయుడు మాతృమూర్తి సారమ్మ స్వర్గస్తులయ్యారు. కాగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు పండరీపురంలోని వెంగళరాయుడు నివాసానికి వెళ్లి సారమ్మ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



**సారమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్**

పట్టణానికి చెందిన వంగులూరి వెంగళరాయుడు తల్లి సారమ్మ మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ సోమవారం పండరీపురంలోని వెంగళరాయుడు నివాసానికి వెళ్లి ఆయన తల్లి సారమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించితన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పేర్ల శరత్‌చంద్, దార్ల ఏలియా, గోపతోటి జాన్, మాలె వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 14 కటా విభాగంలో మోడరన్ స్టెల్లార్ విద్యార్థికి ప్రధమస్థానం

**చిలకలూరిపేట, నవంబర్4, ప్రభాతవార్త:** విజయవాడ చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంనందు ఆదివారం జరిగిన జెకె నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2024 అండర్14 కటా విభాగంలో మోడరన్ స్టెల్లార్ విద్యార్థి ధనుకోటి జశ్వంత్ ప్రధమస్థానం సంపాదించి బంగారుపతకాన్ని సాధించాడు. కాగా సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థి ధనుకోటి జశ్వంత్‌ను మోడరన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్, ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్, కరాటే ఉపాధ్యాయులు బి రాజ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు అభినందించారు.



# శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

కారంపూడి, నవంబరు 4 ప్రభాతవార్త: కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని మండలంలోని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. నగరేశ్వరస్వామి దేవాలయం, ఒప్పిచర్లలోని నల్లమల అడవుల్లో వెలసిన ధనమల్లయ్యస్వామి, చింతపల్లి గ్రామంలోని దొడ్డా నాగమల్లేశ్వరస్వామి దేవాలయాల్లో తెల్లవారుజాము నుంచే శివాలయాలకు వెళ్లి అర్చనలు, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పవిత్రమైన కార్తీకమాసం కావడంతో భక్తులు శివనామస్మరణ చేశారు. దేవాలయాలకు వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.



## ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 3అర్జీలు

కారంపూడి, నవంబరు 4 ప్రభాతవార్త: స్థానిక తహాశీల్దారు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మూడు అర్జీలు అందాయని డిప్యూటీ తహాశీల్దారు వెంకటేశ్వరనాయక్ తెలిపారు.




ప్రజావేదికలో వచ్చిన అర్జీలను తక్షణమే పరిశీలించి పరిష్కారం చూపుతామని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మండల విస్తరణాధికారి కసిన్యానాయక్, ఏపీఓ కోటిరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమాదేవి, వెలుగు సీసీ మల్లేశ్వరరావు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మాచర్లలో ఉపాధి హామీ పనులపై ఆడిట్

**మాచర్ల, నవంబరు 4 ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిమీ హామీ పథకం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో సోషల్ ఆడిట్ స్టేట్ రిసోర్స్ పర్సన్ జేఎస్ రాజు పాల్గొని మాచర్ల మండలంలో జరిగిన పలు పనులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఫణీంద్రకుమార్ నాయక్, ఈఓపీఆర్డీ కోటేశ్వరరావు, ఏపీఓ శ్రీనివాసరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# మనసుకు దగ్గరైన చిత్రం 'లక్కీ భాస్కర్'

మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ తెలుగు హీరో అయిపోయారు. మహానటి, సీతారామం వంటి విజయవంతమైన చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన దుల్కర్, లక్కీ భాస్కర్‌తో హ్యాట్రిక్ విజయాన్ని సాధించి, తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య లక్కీ భాస్కర్ చిత్రాన్ని నిర్మించారు. ప్రతిభగల దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయిక. జి.వి.ప్రకాష్‌కుమార్ సంగీత దర్శకుడు. దీపావళి కానుకగా థియేటర్లలో విడుదలైన లక్కీ భాస్కర్, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ సంచలన వసూళ్లతో దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయకుడు దుల్కర్ సల్మాన్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.


కథానాయకుడు దుల్కర్ సల్మాన్

**లక్కీ భాస్కర్ చేయడానికి కారణం?** వెంకీ కథ చెబుతున్నప్పుడు, ఫస్ట్ హాఫ్ వినగానే ఈ సినిమా ఖచ్చితంగా చేయాలి అనుకున్నాను. బ్యాంకింగ్ నేపథ్యాన్ని తీసుకొని మధ్యతరగతి కుటుంబ కథ చెప్పడం కొత్తగా అనిపించింది. నేను ఎప్పటినుంచో వాస్తవానికి దగ్గరగా ఉండే ఒక మధ్యతరగతి తండ్రి పాత్ర చేయాలి అనుకుంటున్నాను. ఇది బ్యాంకింగ్ నేపథ్యమున్న సినిమా కావడంతో వెంకీ ఎంతో రీసెర్చ్ చేశాడు. బ్యాంకింగ్ సెక్టార్‌కి చెందినవారు కూడా ఇందులో ఎటువంటి తప్పులు లేవని చెప్పడం విశేషం. **లక్కీ భాస్కర్ పాత్రలో నెగటివ్ షేడ్స్ ఉన్నాయి కదా.. ఎలాంటి వర్క్ చేశారు?** ప్రత్యేకంగా ఏమీ చేయలేదు. నటుడిగా అన్నిరకాల పాత్రలు చేయాలి. షారుఖ్ ఖాన్ లాంటివారు కూడా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు చేశారు. మనలోని నటుడిని బయటకు తీసుకురావాలంటే ఇలాంటి విభిన్న పాత్రలు చేయాలి. భాస్కర్ పాత్రలో ఎన్నో ఎమోషన్స్ ఉన్నాయి. నటుడిగా ఇలాంటి పాత్రలు సంతృప్తిని ఇస్తాయి. **షూటింగ్‌లో ఏమైనా ఛాలెంజ్‌లు ఎదురయ్యాయా?** ఛాలెంజింగ్‌గా అనిపించలేదు. ప్రతి రోజూ, ప్రతి సన్నివేశం చేయడాన్ని ఆస్వాదించాను. ప్రతి దశలో ఎంజాయ్ చేశాను. ఈ సినిమా ఎంతో సంతృప్తిని ఇచ్చింది.

**తెలుగులో హ్యాట్రిక్ విజయాలు సాధించడం ఎలా ఉంది?** ప్లాన్ చేస్తే విజయాలు రావు. అందరం మంచి కథలు చెప్పాలి, మంచి సినిమాలు చేయాలనే అనుకుంటాం. అలాగే ముందుకు వెళ్తున్నాను. కష్టానికి తగ్గ ఫలితం దక్కడం సంతోషంగా ఉంది.

**బ్యాంకింగ్ సబ్జెక్ట్ అంటే సామాన్యులకు అర్థమవుతుందా లేదా అనే సందేహం కలగలేదా?** ఈరోజుల్లో బ్యాంక్ అకౌంట్ అనేది దాదాపు అందరికీ ఉంటుంది. పైగా ఇందులో భాస్కర్ సైడ్ బిజినెస్ లా.. చదువురాని వారికి ఫామ్స్ నింపడం లాంటివి చేస్తుంటాడు. **సినిమాలో చూపించినట్టుగా మిడిల్ క్లాస్ వారికి లాటరీ అనేది డ్రీమ్.. మీరు నిజ జీవితంలో లాటరీ టికెట్ కొన్నారా?** మమ్ముట్టి కొడుకుని అయినప్పటికీ, నేనూ సాధారణ యువకుల్లాగానే ఆలోచిస్తాను. యువకుడిగా ఉన్నప్పుడు లాటరీ తగిలితే, సొంతంగా నాకు నచ్చినవన్నీ కొనుక్కోవచ్చు అని కలలు కనేవాడిని.

**జి.వి. ప్రకాష్ సంగీతం గురించి?** కథకి తగ్గట్టుగా, ప్రతి ఎమోషన్‌ని ప్రేక్షకులు ఫీలయ్యేలా అద్భుతమైన సంగీతం అందించారు. **లక్కీ భాస్కర్ సినిమా చూసి మీ తండ్రి మమ్ముట్టి గారి స్పందన ఏంటి?** నాతో ఏం చెప్పలేదు. కానీ, దర్శకుడు వెంకీతో మాట్లాడి ప్రత్యేకంగా అభినందించారు. **మమ్ముట్టికి, మీకు మధ్య సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతాయా?** ఏదైనా కొత్త కథ విని నచ్చితే, ఇద్దరం దాని గురించి మాట్లాడుకుంటాం.

# 'రాబిన్‌హుడ్' దీపావళి బ్లాస్టింగ్ పోస్టర్ రిలీజ్

హీరో నితిన్ యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. రాబిన్ హుడ్ టీం అందరికీ దీపావళి శుభాకాంక్షలు అందిస్తూ స్పెషల్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. నితిన్ యాక్షన్‌లోకి దిగడానికి రెడీగా వున్నట్లు ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్‌లో నితిన్ స్వాగ్ అదిరిపోయింది. ఈ బ్లాస్టింగ్ పోస్టర్‌కి మంచి రెస్పాన్స్ వస్తోంది. త్వరలో టీజర్ విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యున్నత స్థాయి ప్రొడక్షన్, టెక్నికల్ వాల్యూస్‌తో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రానికి నిర్మాతలు. టాప్ టెక్నిషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. సాయి శ్రీరామ్ డీవోపీగా పని చేస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రవీణ్ పూడి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. ఎంటర్ టైనింగ్ అడ్వెంచర్ రాబిన్‌హుడ్ క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 20న గ్రాండ్‌గా థియేటర్స్‌లో విడుదల కానుంది.



నటీనటులు: నితిన్, శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వెంకీ కుడుముల, బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, సీఈవో: చెర్రీ, సంగీతం: జివి ప్రకాష్ కుమార్ డీవోపీ: సాయి శ్రీరామ్, ఆర్ట్ డైరెక్టర్: రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరి తుమ్మల, లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ బళ్లపల్లి ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, పబ్లి సిటీ డిజైనర్: గోపి ప్రసన్న, పీఆర్వో: వంశీ శేఖర్.

# 'బేబి'కి బెస్ట్ లిరిక్ రైటర్‌గా అనంత శ్రీరామ్


ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ప్రధాన పాత్రల్లో మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మాణంలో దర్శకుడు సాయి రాజేశ్ రూపొందించిన కల్ట్ బ్లాక్ బస్టర్ బేబి మరో గౌరవాన్ని దక్కించుకుంది. ఈ చిత్రానికి లిరిక్స్ అందించిన అనంత శ్రీరామ్ బెస్ట్ లిరిక్ రైటర్‌గా ఐఫా అవార్డ్ దక్కించుకున్నారు. ఓ రెండు మేఘాలిలా.. 'పాటకు ఆయనకు ఐఫా అవార్డ్ సొంతమైంది. దీంతో బేబి సినిమాకు బెస్ట్ లిరిక్ రైటర్ గా అన్ని మేజర్ అవార్డ్స్ స్వీప్ చేశారు అనంత శ్రీరామ్. అవార్డ్ తీసుకున్న సందర్భంగా నిర్మాత ఎస్ కేఎన్, దర్శకుడు సాయి రాజేశ్‌తో కలిసి అనంత శ్రీరామ్ ఫొటో తీసుకున్నారు. ఎస్ కేఎన్, సాయి రాజేశ్ అనంత శ్రీరామ్‌ను అభినందించారు. బేబి సినిమాకు ఇప్పటిదాకా ఫిలిం ఫేర్, సైమా, గామా వంటి అనేక గొప్ప పురస్కారాలు దక్కాయి. ఈ సినిమాకు ప్రేక్షకుల రివార్డ్స్ తో పాటు ప్రతిష్టాత్మక అవార్డ్స్ దక్కుతున్నాయంటే ఆ ఘనత ఈ ప్రేమ కథను హృద్యంగా తెరపై ఆవిష్కరించిన డైరెక్టర్ సాయి రాజేష్‌కే దక్కుతుంది. ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్, డైరెక్టర్ సాయి రాజేష్ కాంబినేషన్ లో బాలీవుడ్‌లో బేబి సినిమా రీమేక్ అవుతోంది.



# 22న 'లెవెన్' వరల్డ్ వైడ్ విడుదల

నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ లెవెన్. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. శ్రుతిహాసన్ పాడిన ది డెవిల్ ఈజ్ వెయిటింగ్ సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ మూవీ రిలీజ్ డేట్ అప్డేట్ ఇచ్చారు. లెవెన్ నవంబర్ 22న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో నవీన్ చంద్ర ఇంటెన్స్ లుక్ చాలా క్యూరియాసిటీని పెంచింది. సిల నెరంగళిల్ సిల మణిధర్గళ్ చిత్రంలో నటించిన రేయా హరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో విరుమండి ఫేమ్ అభిరామి, వత్తికూచి ఫేమ్ దిలీపన్, మద్రాస్ ఫేమ్ రిత్విక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. డి.ఇమ్మాన్ సంగీతం అందిస్తుండగా, బాలీవుడ్‌లో అనుభవం ఉన్న కార్తీక్ అశోక్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి ఎడిటర్. నటీనటులు: నవీన్ చంద్ర, రేయా హరి, శశాంక్, అభిరామి, దిలీపన్, రిత్విక, ఆడుకలం నరేన్, రవివర్మ, అర్జై, కిరీటి దామరాజు, సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం – లోకేశ్ అజ్ల్స్ బ్యానర్ – ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్, నిర్మాత – అజ్మల్ ఖాన్ రేయా హరి, సంగీతం – డి.ఇమ్మాన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్ – ప్రభు సాలమన్ సహ నిర్మాత – గోపాలకృష్ణ.ఎం డీవోపీ – కార్తీక్ అశోక్ ఎడిటర్ – శ్రీకాంత్.ఎన్.బి ఆర్ట్ డైరెక్టర్ – పి.ఎల్. సుబెంథర్, యాక్షన్ డైరెక్టర్ – ఫీనిక్స్ ప్రభు పీఆర్వో వంశీ శేఖర్.




అషురెడ్డి నయా లుక్

# 'ఈసారైనా' ప్రీ రిలీజ్ ఈవెంట్

దక్షిణాది భాషల్లో నవంబర్ 8న ఘనంగా విడుదల కానుంది. విప్లవ్ దర్శకత్వం వహిస్తూ ప్రధాన పాత్రను పోషిస్తున్న ఈ సినిమా ఈసారైనా. ఈ సినిమా కథ అందమైన గ్రామీణ నేపథ్యంలో సాగుతుంది. ఒక నిరుద్యోగ యువకుడు ప్రభుత్వ ఉద్యోగానికి సిద్ధమవుతూ అతని ప్రేమను వెతుక్కునే దిశగా ఎలా సాగుతాడు అనేది ఈ సినిమా కథ. ఈ సినిమాకి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. హీరో విప్లవ్ మాట్లాడుతూ, ఈ సినిమా మీ అందరి ముందుకు రానున్నందుకు కారణం సంకీర్త్ అన్న. ఆయన ముందు నుంచి మమ్మల్ని బాగా ఎంకరేజ్ చేసారు. ఈ సినిమాకి నేనే ప్రొడ్యూసర్‌ని. అన్నిటినీ కష్టమైనా మేనేజ్ చేశాను. టీజర్, సాంగ్స్ అన్నీ చూడండి. నచ్చితే, సినిమా చూడండి అన్నారు. హీరోయిన్ అశ్విని మాట్లాడుతూ, శిరీష క్యారెక్టర్ నాతో చేయించిన విప్లవ్‌కి తాంక్స్. ఈ సినిమాకి షూటింగ్ చేస్తున్న రోజులు సమ్మర్ హాలీడేస్ లాగ అనిపించింది. నా ఫస్ట్ సినిమాకి ఇలాంటి క్యారెక్టర్ రావడం సంతోషంగా ఉంది. ఇది సినిమా మాత్రం కాదు, ఒక ఎక్స్పీరియన్స్ అని చెప్పొచ్చు. అన్నారు. చైల్డ్ ఆర్టిస్ట్ కార్తికేయ మాట్లాడుతూ, "విప్లవ్ అన్న నాకు ఈ క్యారెక్టర్ ఇచ్చినందుకు థాంక్స్. సలార్ తర్వాత నాకు క్యారెక్టర్ చెప్పగానే, నాకు నచ్చేసింది. ఈ రోజు ప్రివ్యూలో చూసాక అనిపించినా విషయం ఏంటి అంటే, అన్ని సీన్స్ చాలా ప్లెజెంట్‌గా అనిపించాయి. అన్నారు. కో ప్రొడ్యూసర్ సంకీర్త్ మాట్లాడుతూ, ఇక్కడకు వచ్చినందుకు అందరికీ చాలా థాంక్స్. నా దృష్టిలో చిన్న సినిమా పెద్ద సినిమా అంటూ ఏమి ఉండదు. నా దృష్టిలో ఒక సినిమా మనతో పాటు ఇంటికి వచ్చిందంటే, అది అందరికీ నచుతుంది. ఈ సినిమాలో కూడా అందరూ ఫీల్ గుడ్ ఎక్స్పీరియన్స్ పొందుతారు. నాకు మీ అందరి సపోర్ట్ కావాలి. నవంబర్ 8న థియేటర్స్‌లో ఈ సినిమా చూడొచ్చు అన్నారు. నటుడు మెహబూబ్ బాషా మాట్లాడుతూ, "ఈ సినిమాని నేను లాస్ట్ ఇయర్ చేశాను. ఈ సినిమా ఒక మంచి ఎక్స్పీరియన్స్ నాకు. ఈ సినిమాలో పెద్ద సెటప్ ఏమి ఉండదు కానీ విప్లవ్, సంకీర్త్ అందరూ బాగా కష్టపడ్డారు. ఈ సినిమా అందరికీ నచ్చుతుందని అన్నారు.



# ఓదెల2 నుంచి వశిష్ట ఎన్ సింహ పరిచయం

తమన్నా భాటియా, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్ కొలాబరేషన్‌లో హైలీ యాంటిసిపేటెడ్ సీక్వెల్ ఓదెల 2లో మునుపెన్నడూ చూడని నాగ సాధువు పాత్రలో మెస్మరైజ్ చేయడానికి రెడీగా వున్నారు. 2021 బ్లాక్‌బస్టర్ హిట్ ఒదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్‌గా వస్తున్న ఈ మూవీని అశోక్ తేజ డైరెక్టర్ చేస్తున్నారు. ప్రతి పోస్టర్ తమన్నా పాత్ర యొక్క డిఫరెంట్ షేడ్‌ని ప్రజెంట్ చేస్తోంది. దీపావళి శుభ సందర్భంగా, మూవీ మెయిన్ విలన్ వశిష్ట ఎన్ సింహా క్యారెక్టర్ ని తిరుపతిగా పరిచయం చేసారు. ఈ డివైన్ యాక్షన్ థ్రిల్లర్‌లో వశిష్ట ఒక భయంకరమైన రాక్షస పాత్రలో కనిపించబోతున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ వశిష్ట టెర్రిఫిక్ ఇమేజ్‌ని ప్రజెంట్ చేస్తోంది, అతని ముఖం పాక్షికంగా మాత్రమే కనిపిస్తుంది. అతను ఓదెల యొక్క పీడకల. ఈ భీకరమైన లుక్ ప్రేక్షకులను ఎడ్జ్‌లో ఉంచే స్పిన్ టిగ్లింగ్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోందని ప్రామిస్ చేస్తోంది. సంపత్ నంది సూపర్ విజన్‌లో ఓదెల 2 ఎమోషనల్ డెప్త్, అడ్రినలిన్‌పంపింగ్ యాక్షన్‌తో నిండిన గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనుంది. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సౌందర్‌రాజన్ డీవోపీ కాగా రాజీవ్ నాయర్ ఆర్ట్ డైరెక్టర్.



తారాగణం: తమన్నా భాటియా, హెబ్బాపటేల్, వశిష్ట ఎన్ సింహా, యువ, నాగ మహేష్, వంశీ, గగన్ విహారి, సురేందర్‌రెడ్డి, భూపాల్, పూజా రెడ్డి, సాంకేతిక సిబ్బంది: నిర్మాత: డి మధు, క్రియేటెడ్ బై: సంపత్ నంది, బ్యానర్లు: మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స దర్శకత్వం: అశోక్ తేజ డీవోపీ: సౌందర్ రాజన్ సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, ఆర్ట్ డైరెక్టర్: రాజీవ్ నాయర్ పీఆర్వో: వంశీశేఖర్. మార్కెటింగ్:ఫస్ట్ షో.

# 'హిట్: ది థర్డ్ కేస్' యాక్షన్ ప్యాక్డ్ పోస్టర్

వరుస బ్లాక్ బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని తన 32వ మూవీ 'హిట్: ది థర్డ్ కేస్'లో మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్‌ని పోషిస్తున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. టీమ్ హిట్ 3 అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ పవర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. నాని ఇంటెన్స్ అండ్ ఫెరోషియస్ అవతార్‌లో ఫైర్ రాడ్‌తో విలన్‌ని పిట్ చేస్తున్న ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌అవుతోంది. హిట్ ఆఫీసర్‌గా నాని క్యారెక్టర్‌ని పరిచయం చేస్తూ ఇప్పటికే విడుదలైన గ్రిప్పింగ్ గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. నాని మేకోవర్, ఇంటెన్స్ స్క్రీన్ ప్రెజెన్స్ అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. ఈ సినిమాలో నాని సరసన హీరోయిన్‌గా కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి నటిస్తోంది. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ డీవోపీ సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మిక్కీ జె మేయర్ మ్యూజిక్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. మే 1, 2025న వేసవిలో హిట్ 3 థియేటర్లలో విడుదల కానుంది.



# వినోదాన్నిచ్చే మూవీ 'ధూం ధాం'

**దర్శకుడు సాయికిషోర్ మచ్చా**

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స బ్యానర్‌పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. ధూం ధాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో ధూం ధాం సినిమా హైలైట్స్ ఇంటర్వ్యూలో తెలిపారు డైరెక్టర్ సాయి కిషోర్ మచ్చా. నేను శ్రీను వైట్ల దగ్గర వర్క్ చేశాను. ఉషా కిరణ్ మూవీస్‌లో ఓ సినిమాకు ప్లాన్ చేశాం. అది కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాత శర్వానంద్ హీరోగా నటించిన శ్రీకారం మూవీకి డైరెక్షన్ టీమ్‌ను లీడ్ చేశాను. ఆ తర్వాత త్రిష హీరోయిన్‌గా నటించిన బృందా సిరీస్‌కు వర్క్ చేశాను. ఇలా మూవీస్ కు వర్క్ చేస్తున్న టైమ్‌లో రైటర్ గోపీమోహన్ ధూం ధాం సినిమా ప్రాజెక్ట్ గురించి చెప్పారు. కథ నాకు బాగా కనెక్ట్ అయ్యింది. అలా ఈ సినిమా మొదలైంది. మొత్తం షూటింగ్ అమెరికాలో చేయాలని ముందుగా అనుకున్నాం. అయితే అనుమతుల కోసం ఆరు నెలలు ప్రయత్నించినా కుదరలేదు. ఆ తర్వాత యూరప్ లో షూటింగ్ చేద్దామని పోలెండ్ ను సెలెక్ట్ చేసుకున్నాం. అక్కడ చిత్రీకరణ జరిపాం. పోలెండ్ లో కూడా మాకు ఇండియా ఉన్నట్లు భోజన, ఇతర వసతులు కల్పించారు నిర్మాత రామ్ కుమార్. ఆయన గురించి, ఆయన మంచితనం గురించి, సినిమా మీద ఉన్న ప్యాషన్ గురించి నేను ఎంత చెప్పినా తక్కువే. తండ్రీ కొడుకుల మధ్య అనుబంధం నేపథ్యంలో సాగే కథ ఇది. దాంతో పాటు మంచి ప్రేమ కథ ఉంటుంది. తండ్రీ కొడుకుల అనుబంధం కారణంగా వల్ల నాయిక జీవితంలో ఒక అనుకోని ఘటన జరుగుతుంది. దాన్ని సరిదిద్దేందుకు హీరో ఎలాంటి ప్రయత్నం చేశాడు అనేదికథ. సినిమా సరదాగా మొదలై ఇంటర్వెల్ దాకా మంచి సాంగ్స్, లవ్ ట్రాక్ తో ప్లెజెంట్ గా వెళ్తుంది. ఇంటర్వెల్ నుంచి పెళ్లి ఇంట జరిగే సందడి మిమ్మల్ని హిలేరియస్‌గా నవ్విస్తుంది. వెన్నెల కిషోర్ సెకండాఫ్ లో బాగా నవ్విస్తాడు. ఈ మధ్య మనం థ్రిల్లర్, పేట్రియాటిక్, స్కామ్ మూవీస్ చూస్తున్నాం. వాటిలో కామెడీ మిస్ అయ్యాం. ఆ మిస్ అయిన ఎంటర్ టైన్ మెంట్ ధూం ధాం సినిమాలోచూస్తారు. మైత్రీ మూవీ మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. మాప్రొడ్యూసర్ రామ్ కుమార్ గారికి మైత్రీ నవీన్ మంచి ఫ్రెండ్. అలా కాంటాక్ట్ అయి సినిమా చూపించాం. వారికి బాగా నచ్చి రిలీజ్ చేసేందుకు ముందుకొచ్చారు. హీరో చేతన్ మంచి టాలెంటెడ్ హీరో. అతనిలో నటుడిగా మంచి టైమింగ్ ఉంది. తండ్రి కోసం కొడుకు పడే ఒక ఆరాటాన్ని తన పాత్రలో చూస్తారు. కామెడీ, ఫైట్స్, రొమాంటిక్, ఎమోషనల్ ఇలా ప్రతి సీన్‌లో చేతన్ బాగా నటించాడు. అతనికి ఈ సినిమా మంచి ల్యాండ్ మార్క్ మూవీ అవుతుంది. హెబా పటేల్ కూడా తన క్యారెక్టర్‌లో ఆకట్టుకునేలా నటించింది. సెట్‌లో కూడా తను చాలా యాక్టివ్‌గా ఉండేది. ధూం ధాం సినిమాలో సాయి కుమార్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ,



శివన్నారాయణ, బెనర్జీ, సాయి శ్రీనివాస్, ప్రవీణ్, నవీన్‌నేని, గిరిధర్, భద్రమ్ వంటి కాస్టింగ్‌ఉంది. వీరితోపాటు రామజోగయ్య శాస్త్రి, గోపీ సుందర్, మంగ్లీ స్క్రీన్ మీద మెరుస్తారు. ఇంతమంది పేరున్న ఆర్టిస్టులు ఉన్నా.. హీరోకున్న ప్రత్యేకత కథలో అలాగే ఉంటుంది.

5-11Pg5.qxd:5-11Pg5.qxd 01/01/01 8:11 AM Page 1



# యుఎస్ ఎన్నికల్లో ముగిసిన 'ఈక్వల్ టైమ్' వివాదం!



**వాషింగ్టన్, నవంబరు 4:** అమెరికా ఎన్నికల్లో పోలింగ్ తేదీ సమీపిస్తున్న వేళ కమలా హారిస్‌ను ఎస్ఎన్ఎల్‌లో చూపించడంపై వివాదం రాజుకొంది. అభ్యర్థుల ఈక్వల్ టైమ్ నిబంధనను ఇది ఉల్లంఘించిందని విమర్శలు వెల్లువెత్తాయి. అంతేకాదు.. హారిస్ విషయంలో ఎన్‌బిసి పక్షపాత వైఖరితో వ్యవహరించిందని ట్రంప్ వర్గీయులు దుమ్మెత్తి పోశారు. చివరికి ట్రంప్‌నకు కూడా అవకాశంఇవ్వడంతో వివాదం ముగిసింది.

**అసలేమిటీ నిబంధన..**

అమెరికా చట్టాల్లోని కమ్యూనికేషన్ యాక్ట్-1934 ప్రకారం ఏదైనా బ్రాడ్‌కాస్ట్ స్టేషన్ ఒక అధ్యక్ష అభ్యర్థికి సంబంధించిన ప్రసారానికి ఎంత సమయం కేటాయిస్తుందో.. ప్రత్యర్థి కోరితే అంతే సమయం ఇవ్వాలి. పబ్లిక్ ఎయిర్‌వేవ్స్‌ను ఒక అభ్యర్థికి అనుకూలంగా దుర్వినియోగం కానీయకుండా వీటిని ఏర్పాటు చేశారు. న్యూస్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్వ్యూలు, టాక్‌షోల వంటి వాటికి మినహాయింపులు ఉన్నాయి.

**ఏం జరిగింది?**

నవంబరు 2న అమెరికాలోని ఎన్‌బిసిలో ఎస్ఎన్ఎల్ కార్యక్రమాన్ని ప్రసారం చేశారు. దీనిలో కమెడియన్ మాయా రూడాల్ఫ్ అచ్చం కమలాహారిస్ వలే మేకప్ వేసుకొని వచ్చారు. ఇదే కార్యక్రమానికి కమల కూడా హాజరయ్యారు. దీనిపై ఫెడరల్ కమ్యూనికేషన్ కమిషన్ (ఎఫ్‌సిసి) కమిషనర్ బ్రాండన్ కార్ తీవ్రంగా స్పందించారు.

ఇది ఈక్వల్ టైమ్ నిబంధనను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో బ్రాడ్‌కాస్టర్లు పబ్లిక్ ఎయిర్‌వేవ్స్‌ను పక్షపాతంగా ఉపయోగించకుండా ఈ నిబంధనలు ఏర్పాటు చేశారన్నారు. ప్రత్యర్థి అభ్యర్థికికూడా తగిన సమయాన్ని ఇవ్వనంత వరకు ఇది ఉల్లంఘనే అని పేర్కొన్నారు. జరిగిన లోపాన్ని ఎస్ఎన్ఎల్ ప్రొడ్యూసర్ లోరెన్ మిషెల్ కూడా అంగీకరించారు. అసలైన అభ్యర్థులను షోలోకి తీసుకురాకూడదన్నారు. అలా చేస్తే ఈక్వల్‌టైమ్ నిబంధనలు పాటించడం కష్టమై పోతుందని పేర్కొన్నారు.

**తాజాగా ట్రంప్‌నకు అవకాశం**

ఎఫ్‌సిసి నిబంధనల ఉల్లంఘనలకు సరిదిద్దేందుకు ఎట్టకేలకు ఎన్‌బిసి ఛానల్ ట్రంప్‌నకు కూడా అవకాశం కల్పించింది. దీంతో ఆయనకు 90 సెకన్ల ప్రసార సమయం లభించింది. ఆ ఛానల్‌లో నాస్కార్ ఎక్స్‌ఫినిటీ 500, వైకింగ్స్-కోల్ట్స్ గేమ్ సమయంలో రిపబ్లికన్ల యాడ్‌ను ప్రసారం చేసింది. దీనిలో ట్రంప్ మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ అని రాసివున్న టోపీని ధరించి తన అభిమానులకు సందేశం ఇచ్చారు. దీంతో ఎన్నికల చివరిదశలో వివాదానికి ముగింపు పలికినట్టయింది.



సోమవారం న్యూఢిల్లీలో యమునానది ఒడ్డున ఛాత్‌పూజ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఎం ఆతిశీ

## కెనడాలో హిందూ ఆలయాలపై దాడిని తీవ్రంగా ఖండించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 4:** కెనడాలోని హిందూ ఆలయం లక్ష్యంగా జరిగిన దాడి ఘటనపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. ఉద్దేశపూర్వకంగా చేసిన ఈ విధ్వంసక ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కెనడాలో భారత దౌత్యవేత్తలను బెదిరింపులకు గురి చేసే పిరికిపంద యత్నాలు మరింత భయంకరమైనవిగా పేర్కొన్నారు. ఇలాంటి హింసాత్మక చర్యలు భారత్ స్థైర్యాన్ని ఏ మాత్రం బలహీనపరచలేవన్నారు. కెనడా ప్రభుత్వం చట్టపరంగా వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. కెనడాలో మరోసారి రెచ్చిపోయిన ఖలిస్థానీలు అక్కడి బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడటం తీవ్ర ఆందోళన కలిగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడి భారతీయుల భద్రతపై కేంద్ర విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది.

ఉగ్రవాదులు, వేర్పాటువాదుల హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ తరహా దాడుల నుంచి అన్ని ప్రార్థనాస్థలాలను సంరక్షించాలని మేం కెనడా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. హింసకు కారకులైన వారిని శిక్షిస్తారని మేం ఆశిస్తున్నాం. కెనడాలో మా దేశీయుల భద్రత గురించి భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతోంది. భారతీయులకు కాన్సులర్ సేవలు అందించే దౌత్యవేత్తలు ఈ తరహా బెదిరింపులకు తలొగ్గరు అని జైస్వాల్ అన్నారు.

బ్రాంప్టన్‌లోని ఆలయ కాంప్లెక్స్‌లో కొందరు ఖలిస్తానీలు భక్తులపై దాడులు చేస్తున్న వీడియో వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఆలయం వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు. దీనిని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో సైతం తీవ్రంగా పరిగణించారు. అక్కడి ప్రజలు అన్ని మతాలను పాటించే హక్కును కాపాడతామని ఆయన పేర్కొన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో డిజిపిని బదలీ చేసిన ఇసి!




**ముంబయి, నవంబరు 4:** మరికొన్ని రోజుల్లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. డిజిపిపై ఎన్నికల సంఘం బదలీ వేటు వేసింది. గత ప్రభుత్వ హయాంలో తమ ఫోన్లను ఆమె ట్యాప్ చేసి సమాచారాన్ని బిజెపికి చేరవేశారంటూ ప్రతిపక్షాలు ఇసికి ఫిర్యాదు చేయడమే అందుకు కారణం. ఈ మేరకు సంబంధిత వర్గాలు సమాచారం వెల్లడించాయి. మహాయతి కూటమి, మహా వికాస్ అఘాడీలపై డిజిపి రశ్మీ శుక్లా పక్షపాతం వహిస్తున్నారని ప్రతిపక్షాలు తీవ్ర వ్యాఖ్యలు చేశాయి. గత ప్రభుత్వ హయాంలో నేతల ఫోన్లను ట్యాప్ చేశారని నేతలు ఏం చేయబోతున్నారనేది తెలుసుకొని ఆ సమాచారాన్ని ప్రస్తుత డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు చేరవేశారంటూ శివసేన నేత సంజయ్‌రౌత్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆమెను బిజెపి డిజిపిగా పేర్కొన్నారు. ఆమె కాషాయ పార్టీతో కలిసి పని చేస్తున్నారని ఇలాంటి పోలీసులు ఉంటే త్వరలో రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు సరిగ్గా నిర్వహించలేమని ఆరోపించారు. ఈ విషయంపై ఎంవిఎలోని పార్టీలు ఇసికి ఫిర్యాదు చేశాయి. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ప్రతిపక్షాలపై రాజకీయ హింస పెరిగిందని, రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆరోపించాయి. ఆమెను తొలగించాలని లేఖలో కోరాయి. దీనిపై ఇసి స్పందించింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, న్యాయంగా వ్యవహరించాలని ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ సూచించారు. తమ విధులను నిర్వహించడంలో పార్టీలకతీతంగా భావించేలా చూడాలన్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి ఫిర్యాదుల మేరకు డిజిపిని తొలగిస్తూ ఆదేశాలుజారీ చేశారు. ఆమె తదుపరి అర్హత కలిగిన ముగ్గురు ఐపిఎస్ అధికారుల పేర్లను పంపించాలని సిఎస్‌ను ఆదేశించినట్లు తెలుస్తోంది. కాగా 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో నవంబరు 20న ఓటింగ్ జరగనుంది. 23నఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర డిజిపిపై ఇసి బదలీ వేటు వేయడం చర్చనీయాంశంగా మారింది.

## జార్ఖండ్‌లో విజయంపై రెండో ర్యాలీకే నమ్మకం

### ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు



**ఛాయ్‌బస, జార్ఖండ్, నవంబరు 4:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండడంతో ప్రచారం మరింత జోరందుకుంది. ప్రధాని పార్టీలన్నీ ఉధృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇక ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ సోమవారం రాష్ట్రంలోని ఛాయ్‌బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. బిజెపి సారథ్యంలోని ఎన్డీయే కూటమి జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండో ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు.

'ఎన్నికల ప్రచారంకోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండో ఎన్నికల ర్యాలీ. ఈ రెండుర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా సగానికంటే ఎక్కువ సీట్లను బిజెపి సారథ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచుకుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను' అని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపి ఏవిధంగా పనిచేస్తోందో మోడీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. గిరిజన అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముళ్ల ఆత్మగౌరవమే బిజెపికి అత్యంత ముఖ్యమైందని మోడీ అన్నారు. అందుకే తొలిసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చామని అన్నారు. ఢిల్లీ నుంచి పనిచేసే అవకాశం అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కిందని, ఆయన హయాంలోనే గిరిజన రాష్ట్రాలు ఏర్పడ్డాయని మోడీ గుర్తు చేశారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలు వాజ్‌పేయి హయాంలోనే ఏర్పాటు అయ్యాయని మోడీ చెప్పారు. ఇక రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తామని మోడీ హామీ ఇచ్చారు. ధరలు తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక చట్టవిరుద్ధంగా గిరిజన కూతుళ్ల నుంచి గుంజుకున్న భూములను వెనక్కి ఇప్పిస్తామని మోడీ హామీ ఇచ్చారు. జార్ఖండ్ రాష్ట్ర గుర్తింపును మసకబార్చుతున్నారని జెఎంఎం-కాంగ్రెస్-ఆర్‌జెడికూటమిపై మోడీ తీవ్రవిమర్శలు చేశారు.

## ఆర్టికల్ 370 రద్దుపై జమ్మూకాశ్మీర్ అసెంబ్లీలో గందరగోళం!



**శ్రీనగర్, నవంబరు 4:** ఆరేళ్ల తర్వాత ప్రారంభమైన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ సమావేశాల్లో రసాభాసచోటుచేసుకుంది. సోమవారం జరిగిన తొలి అసెంబ్లీ సమావేశంలో పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ ఎమ్మెల్యే వహీద్ పర్రా ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానంపై అభ్యంతరం చెబుతూ బిజెపి సభ్యులు ఆందోళన తెలిపారు. కాగా అధికారిక నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి చెందిన స్పీకర్ రహీమ్ రాథర్ మాట్లాడుతూ అటువంటి తీర్మానాన్ని తాను ఇంకా అంగీకరించలేదని చెప్పారు. దీంతో అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. 2019లో జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో 2019లో ప్రత్యేక ప్రతిపత్తి హోదాను కోల్పోయింది. దీంతో పాటు ఆ రాష్ట్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడిపోయింది. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించాలని ఫరూక్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ డిమాండ్ చేస్తోంది. ఒమర్ అబ్దుల్లాకూడా గత అయిదేళ్లుగా అందుకోసమే తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌సి, కాంగ్రెస్ 6 స్థానాల్లో నెగ్గింది. నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ఇటీవల ఒమర్ మంత్రివర్గం తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. దానికి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం కూడా తెలిపారు. ఈ పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించే యోచనలో కేంద్రం ఉందని, ఈ మేరకు హామీ లభించిందని మీడియా కథనాలు వెలువడ్డాయి.

## వాయు కాలుష్యాన్ని నివారించలేరా?

### ఢిల్లీ ప్రభుత్వాన్ని మందలించిన సుప్రీం కోర్టు

### బాణాసంచా నిషేధం అమలుకు తీసుకొన్న చర్యలు చెప్పాలని ఆదేశం



**న్యూఢిల్లీ, నవంబరు 4:** దీపావళి తర్వాత ఢిల్లీలో కాలుష్యం పెరగడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. దేశ రాజధానిలో బాణసంచా కాల్చడంపై ఉన్న నిషేధం అమలు కావడం లేదని అసహనం వ్యక్తం చేసింది. ఈ యేడాది నిషేధాన్ని అమలు చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఢిల్లీ ప్రభుత్వం పోలీస్ కమిషనర్‌కు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. అలాగే వచ్చే ఏడాది నిషేధం అమలు కోసం ప్రతిపాదిత చర్యలు అందులో పొందుపరచాలని ఆదేశించింది. టపాసులపై నిషేధం అమలు చేయలేదని వార్తలు వస్తున్నాయి. కాలుష్యాన్ని నివారించడానికి ఇదొక ముఖ్యమైన చర్యగా భావించాం. బాణసంచా అమ్మకాలు, తయారీ, వాటిని కాల్చడంపై ఉన్న నిషేధానికి సంబంధించి ఇచ్చిన ఆదేశాల వివరాలు అఫిడవిట్‌లో వెల్లడించింది. నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలు, కోర్టు ఆదేశాలు అమలు చేయడానికి తీసుకున్న చర్యల వివరాలను ఢిల్లీ పోలీసులు కోర్టుకు సమర్పించాలి అంటూ నోటీసులు ఇచ్చింది. వాటికి వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. నిషేధాన్ని ఉల్లంఘించే వారి స్థలాలను సీల్ చేయడం వంటి కఠిన చర్యలు అవసరమని వ్యాఖ్యానించింది. 2025 నాటి దీపావళికానై ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా చర్యలు ఉండాలని సూచించింది. ఈ సందర్భంగా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ రిపోర్టును ప్రస్తావించింది. గత రెండు సంవత్సరాలతో పోలిస్తే 2024 దీపావళికి వాతావరణంలో వేడి శాతం ఎక్కువగా ఉందని చెప్పింది. పంట వ్యర్థాల కాల్చివేత ఘటనపై పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు నవంబర్ 14లోగా తమ సమాధానాలను కోర్టు ముందు ఉంచాలని ఆదేశించింది.

## జాతీయ రహదారులు రక్తసిక్తం

### ప్రాణాలు హరిస్తున్న తెల్లవారుజాము ప్రయాణాలు

### యమపాశాలవుతున్న ఆగిఉన్న వాహనాలు

### పోలీసు, రవాణా, రహదారి భద్రతా విభాగాల వైఫల్యాల వల్లే ప్రమాదాలు




**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జాతీయ రహదారులు వరుస రోడ్డు ప్రమాదాలతో నెత్తురోడుతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర, రాష్ట్ర విభాగాలు పదే పదే చెబుతున్నా వాస్తవంలో జరుగుతున్నది దీనికి భిన్నంగా వుండడం గమనార్హం. సూర్యాపేట జిల్లా కట్టకొమ్ముగూడెం వద్ద శనివారం తెల్లవారుజామున రోడ్డు పక్కన ఆగివున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సును వెనకాల నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో రెండు బస్సుల్లో వున్న 30 మంది ప్రయాణీకులు గాయపడ్డారు. ఇందులో ఆరుగురి పరిస్థితి విషమంగా వుంది. ఈ ఘటనకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం ఎంత వుందో. ..ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంకూడా అంతే వుంది. ఇదే సమయంలో పోలీసు, రవాణా, రహదారి భద్రతా విభాగాల వైఫల్యాలకు ఈ ఘటన ఉదాహరణగా చెప్పాలి. సూర్యాపేట్ దుర్ఘటనకు తెల్లవారు జామున ప్రయాణాలు సాగించే వారు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అంశాన్ని మరోసారి ఎత్తిచూపింది.

ఒక్క సూర్యాపేట దుర్ఘటనే కాదు తెలుగు రాష్ట్రాల్లో ఇంతకు ముందు తెల్లవారు జామున జరిగిన అనేక ప్రమాదాలకు నిద్రమత్తు, అతి వేగం కారణమని పోలీసుల విచారణలో వెలుగు చూడడం గమనార్హం. ఇక ప్రతీ యేట ఫిబ్రవరి, మార్చి నెలలో దేశవ్యాప్తంగాజరిగే రోడ్డు భద్రతా వారోత్సవాలు తూతూ మంత్రంగా, అలంకార ప్రాయంగా మారుతున్నాయి.రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేకచర్యలు తీసుకుంటూనే వున్నా ఇవేవి క్షేత్ర స్థాయిలో అమలవడం లేదు. రోడ్డు ప్రమాదాలకు అనేక కార ణాలు వున్నా ఇందులో 90 శాతం మానవ తప్పిదాలే కారణమని అనేకమార్లు వెల్లడైనా వీటిలో 50 శాతం తప్పిదాలను కూడా ఇప్పటివరకు సరిచేయలేక పోవడం సర్కారీ విభాగాల వైఫల్యంగా చెప్పాలి. రోడ్డు ప్రమాదాలకు ముఖ్యకారణం అతి వేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం డ్రైవింగ్, నిద్రమత్తులో వాహనాలు నడపడం ముఖ్య మైనవి. దీంతో పాటు మద్యం మత్తులో వాహనాలను నడపడం. పోలీసుల తనిఖీలు పెరగడంతో ఇటీవల మద్యం మత్తులో వాహనాలను నడిపే వారి సంఖ్య చాలావరకు తగ్గినా అతి వేగం, నిర్లక్ష్యం డ్రైవింగ్, నిద్రమత్తులో వాహనాలు నడపడం ఇంకా కొనసాగుతూనే వున్నాయని పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. ఈవిషయంలో వాహనదారులు జాగ్రత్తగావుంటే చాలావరకు ప్రమాదాలను నివారించవచ్చని రవాణారంగ నిపుణులు చెబుతున్నారు.

ఇక రోడ్డు ప్రమాదాలకు మరో ముఖ్యమైన కారణం తెల్లవారు జాము ప్రయాణాలు. తెల్లవారుజామున కుటుంబాలతో సహా వాహనాలలో ప్రయాణాలు సాగించే వారు అంతకు ముందు కచ్చితంగా ఆరు గంటల పాటు నిద్ర పోయి వుండాలి. ఇదే సమయంలో వాహనం నడిపే సమయంలో 60 నుంచి 70 కిలోమీటర్ల వేగాన్ని మించకూడదు. డ్రైవర్ పక్కన వుండే వ్యక్తి కూడా నిద్రపోకూడదు. డ్రైవర్ పక్కన వుండే వ్యక్తి నిద్రపోతే దాని ప్రభావం డ్రైవర్‌పైనా పడి అతను కూడా నిద్రలో జారుకునే ప్రమాదం వుంది. దీనివల్ల కూడా ప్రమాదాలు జరిగే ఆస్కారం వుంది.

ఇక సుదూర ప్రయాణాలు సాగించే వారు రోడ్లపై వెళ్లే వాహనాలను గమనిస్తూ వుండాలి. ముఖ్యంగా రోడ్డు పక్కన ఆగివున్న వాహనాలను గమనించాలి. ఇదే సమయంలో ఓవర్ టేకింగ్ సమయంలో రోడ్డుకు ఇరువైపులా ఏమైనా వాహనాలు వుంటే వాటిని కూడా గమనించాలి. మానవ తప్పిదాలుగా రవాణారంగ నిపుణులు చెబుతున్న ఈ అంశాలు రోడ్డు ప్రమాదాల నివారణకు చాలావరకు ఉపయోగ పడతాయనడంలో సందేహం లేదు. ఈ విషయాలను వాహనదారులకు వివరించడంలో పోలీసులతో పాటు రవాణా శాఖ, రహదారి భద్రతా విభాగం విజయవంతం కాలేక పోవడం గమనార్హం.

**రోడ్డు పక్కన ఆగివున్న వాహనాలను తొలగించడంలో సర్కారీ విభాగాల విఫలం**

ఇక జాతీయ రహదారులపై ప్రమాదాలు పెరగడానికి రోడ్డు పక్కన ఆగివున్న వాహనాలు కూడా కారణంగా చెప్పాలి. రోడ్డు పక్కన వాహనాలు ఆపుతున్న కొందరు బస్సులు, లారీలు, ఇతర వాహనాల డ్రైవర్లు టీ తాగేందుకు, భోజనం చేసేందుకు పక్కనే వున్న హోటళ్లకు వెళుతున్నారు. సరిగ్గా ఇదే సమయంలోనే వెనకాల నుంచి వస్తున్న వాహనాలు వీటిని ఢీకొంటున్నాయి. ఈ కారణంగా ప్రమాదాలు జరుగుతూ పలువురు మరణిస్తున్నారు. నిబంధనల ప్రకారం రోడ్డు పక్కన ఎలాంటి వాహనాలు ఆగేందుకు వీల్లేదు. ఒకవేళ వాహనం చెడిపోతే దాని డ్రైవర్ వెంటనే దీనిపై పోలీసులకు సమాచారం అందించి, వాహనాన్ని మరోచోటుకు తరలించాలి.

కానీ జాతీయ రహదారులతో పాటు అవుటర్ రింగు రోడ్డుపైనా ఇది జరగడం లేదు. ఎక్కడ చూసినా ఆగివున్న వాహనాలు ముఖ్యంగా లారీలు పెద్ద సంఖ్యలో కనిపిస్తున్నా పోలీసులతో పాటు తనిఖీల పేరిట జరిమానాలు విధించే రవాణా శాఖ, హైవే పెట్రోలింగ్ బృందం ఏమీచేయక పోవడం విశేషం. ఇక రహదారి భద్రతా విభాగం నాంకేవాస్తేగా మారింది. ఈ విభాగానికి డిజి స్థాయి అధికారి బాస్‌గా వున్నా పెద్దగా మౌలిక వసతులు లేక పోవడంతో ఏమీ చేయలేక పోతోంది.

### వాస్తవాధీన రేఖ వెంబడి భారత్, చైనా బలగాల

## ఉపసంహరణలో పురోగతి

### విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్

**కాన్‌బెర్రా, నవంబర్ 4:** వాస్తవాధీన రేఖ వెంబడి బలగాల ఉపసంహరణలో భారత్, చైనాలు కొంత పురోగతి సాధించాయని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. ఇది స్వాగతించదగ్గ పరిణామం అని తెలిపారు. ఆయన ఆస్ట్రేలియాలో ప్రవాస భారతీయుల సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వివిధ కారణాలతో మా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని మీకు తెలుసు. బలగాల ఉపసంహరణలో కొంత పురోగతి సాధించాం. 2020కు ముందు లేని స్థాయిలో వాస్తవాధీన రేఖ వెంబడి భారీగా చైనా తన బలగాలను మోహరించింది. దానికి ప్రతిగా మేమూ మోహరించాం. ఈ సమయంలో ఇతర అంశాల్లోనూ మామధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. బలగాల ఉపసంహరణ తర్వాత మా సంబంధాలు ఏ దిశలో వెళతాయో చూడాలి. ఉపసంహరణ స్వాగతించదగ్గ పరిణామం. ఇది ఇతర అవకాశాలకు ద్వారాలు తెరుస్తుంది అని మంత్రి పేర్కొన్నారు. పశ్చిమాసియా సంక్షోభంపైనా జైశంకర్ స్పందించారు. ప్రస్తుత సమయంలో సంఘర్షణ విస్తరించకుండా ఉండేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ నేరుగా మాట్లాడుకోకపోవడం ఓ పెద్ద అంతరం. దీన్ని తగ్గించేందుకు వివిధ దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అందులో మేం కూడా ఉన్నాం అని చెప్పారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధంపై జైశంకర్ మాట్లాడుతూ ఇరు దేశాల నేతలతో ప్రధాని మోడీ వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారని తెలిపారు.

## 'ప్రధాని మోడీ మా ఇంటికి రావడంలో తప్పులేదు': సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, నవంబర్ 4:** గణపతి పూజ సందర్భంగా తమ ఇంటికి ప్రధాని మోడీ రావడంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ స్పందించారు. ప్రధాని రావడంలో తప్పులేదన్న ఆయన అది బహిరంగ భేటీయేనని, వ్యక్తిగత సమావేశం కాదన్నారు. అధికార విభజన అంటే న్యాయ వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థల సమావేశం కావద్దని, చర్చించవద్దని అర్థం కాదన్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ వివిధ అంశాలపై మాట్లాడారు. అయోధ్య తీర్పునకు ముందు దేవుడిని ప్రార్థించడంపై సిజెఐ స్పందిస్తూ తాను అన్ని మతాలపై గౌరవం, విశ్వాసం ఉన్న వ్యక్తినని చెప్పారు. రాజకీయాల్లో పరిణితి అవసరమని న్యాయమూర్తులపై దుష్ప్రచారం చేయడమంటే వ్యవస్థను కించపరచడమేనన్నారు. ఇదిలాఉంటే జస్టిస్ చంద్రచూడ్ నివాసంలో నిర్వహించిన గణపతి పూజలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్న విషయం తెలిసిందే. మహారాష్ట్ర సంప్రదాయ టోపీ ధరించి పూజలో పాల్గొన్న ఫొటోలను ప్రధాని సామాజిక మాధ్యమ ఖాతాలో అప్పట్లో పోస్ట్ చేయడంపై విపక్షాలు పలు విమర్శలు గుప్పించిన నేపథ్యంలో సిజెఐ తాజాగా స్పందించారు.

5-11Pg6exHMNWJQE.qxd:5-11Pg6exHMNWJQE.qxd 01/01/01 9:14 AM Page 1





ఆలయం వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు

## కార్తీక మాసం.. భక్తులతో ఆలయం కిటకిట

### శివరాత్రిని మరపించిన భక్తజనం


**శ్రీకాళహస్తి, నవంబరు 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయం కార్తిక మాసం మొదటి సోమవారం భక్త జనంతో కిట కిట లాడింది. ఆలయం తరఫున దీపాలు వెలిగించుటకు మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఈ ఏడాది మహిళలు దీపాలు వెలిగించుటకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసారు. అలాగే ప్రతినిత్యం సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు షెడ్డును ఏర్పాటు చేసారు. కార్తీక మాసం మొదటి సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయ ఆవరణ శివనామస్మరణతో దద్దరిల్లింది. ఆలయం శివరాత్రిని మరపించింది. దీపాల వెలిగింపుతో పునీతమైంది. సోమవారం ఆకాశం మేఘావృతం అయినా సన్నగా వర్షం కురుస్తున్నా శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడావీధులు, సన్నిధివీధి, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం, శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జాము నుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్తజనం సువర్ణముఖిలో స్నాన మాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామి అమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ఇఓ టి.బాపిరెడ్డి ప్రతి గంటకు ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.



ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి ఘనస్వాగతం పలుకుతున్న అక్కడి తెలుగువారు.

## సిడ్నీలో స్పీకరు అయ్యన్నపాత్రుడుకి ఘనస్వాగతం

**విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు కి ఘనస్వాగతం లభించింది. ఆదివారం అర్ధరాత్రి ఆయన సిడ్నీ నగరానికి చేరుకున్నారు. న్యూ సౌత్ వేల్స్ పార్లమెంట్ ఆతిథ్యంగా ఏర్పాటుచేసిన 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఐదు రోజులు జరుగనుంది. ఈ కాన్ఫరెపన్స్‌లో పాల్గొనడానికి ఆయన అక్కడికి వెళ్లారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు తో పాటు ఆయన కుమారుడు చింతకాయల రాజేష్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యదర్శిప్రసన్నకుమార్ సూర్యదేవర కూడా ఉన్నారు. ఆయన సిడ్నీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు, అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. స్పీకర్ అర్ధరాత్రి వచ్చినప్పటికి , పెద్ద సంఖ్యలో తెలుగు ప్రజలు హాజరై ఘన స్వాగతం పలికారు.



ఆప్కాబ్ ఉద్యోగుల తరపున సీఎం చంద్రబాబుకు విరాళం అందిస్తున్న అచ్చెన్నాయుడు

## వరద బాధితులకు రూ.1.16కోట్లు విరాళం అందించిన ఆప్కాబ్

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** వరద బాధితుల కోసం ఆప్కాబ్ రూ.1.16కోట్లు విరాళాన్ని అందించింది. వ్యవసాయశాఖామంత్రి కింజరపు అచ్చెన్న నాయుడు ఆ మొత్తానికి చెక్కును సీఎం చంద్రబాబు నాయుడికి స్వయంగా అందించారు. దీంతోపాటు ఆప్కాబ్ ఉద్యోగులు రూ. 8,06, 597లు విరాళాన్ని సమకూర్చారు.

ఈ మొత్తాన్ని అచ్చెన్ననాయుడు సీఎం చంద్రబాబుకు అందించారు. సహకారశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ బాబు, ఆప్కాబ్ ఎండీ డాక్టర్ పీఎస్ రెడ్డి, సీజీఎం లు ఎన్, వెంకటరత్నం, రామచంద్రయ్య, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి రూ.10 లక్షల విరాళం

**విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని నిర్మాణానికి, అన్న క్యాంటీన్ నిర్వహణకు రాయచోటి నియోజకవర్గానికి చెందిని వ్యాపారస్తులు వర్తకులు సంఘాలవారు 10 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. సంబంధిత చెక్‌లను అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర రవానా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అందజేశారు.



సీఎం చంద్రబాబు కి చెక్ అందజేసిన రాష్ట్ర రవాణా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## కర్నూలులో ఎఎన్‌యు పరీక్షా కేంద్రం రద్దు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 4,ప్రభాతవార్త :** వర్సిటీ పరిధిలో కర్నూలు జిల్లాలో జరుగుతున్న దూరవిద్య పరీక్షా కేంద్రాలను ప్రత్యేక పరిశీలక బృందం సోమవారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని గూడూరు పట్టణంలో ఉన శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల్లో యూనివర్సిటీ నిబం ధనలకు విరుద్ధంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. పరీక్ష నిర్వాహకులు పలు అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించడం జరి గింది. ఇదే అంశాన్ని వర్సిటీ దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి. రామచంద్రన్ దృష్టికి తీసుకెళ్ళగా అవకతవలకు పాల్పడిన సెంటర్‌ను దగ్గరలో ఉన్న మరోక సెంటర్‌కు మార్చాలని ఆదేశించడం జరిగింది. ఆయన ఆదేశాలతో గూడూరు శ్రీశ్రీనివాస్ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని రద్దు చేయడం జరిగింది. ఆ కేంద్రం పరీక్షలకు హాజ రవుతున్న విద్యార్థలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వర్సిటీ పరిధిలో 7వ తేది నుంచి జరిగే యూజి, పిజీ పరీక్షలను గూడూరు శ్రీశ్రీనివాస జూని యర్ కాలేజీ పరీక్షా కేంద్రాన్ని కర్నూలు పట్టణంలోని బి తాం ద్రపాదు ఎస్ఎల్ఎస్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమగ్ర మైన నివేదికను వర్సిటీ అధి కారులకు సమర్పించినట్లు పరీశీలక బృందం సభ్యులు తెలిపారు.



# సమస్యల పరిష్కారమే అజెండాగా సాగుతున్న ప్రజాదర్బార్

### కష్టాల్లో ఉన్నవారి కన్నీరు తుడుస్తున్న మంత్రి లోకేష్

### కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకు 45 ప్రజా దర్బార్‌ల నిర్వహణ

### ప్రజల నుండి 4,753 విజ్ఞప్తులు స్వీకరణ



**మంగళగిరి,నవంబరు 4,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా...అనుకోని ఆపద ఎదురైనా మొదటగా గుర్తుకువచ్చేది విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో చేపడుతున్న ప్రజాదర్బార్ ఇక్కడకు వస్తేచాలు తమ సమస్యలకు కన్నీళ్ళకు పరిష్కాంర లభించినట్లేనని ప్రజలు విశ్వసిస్తున్నారు. మంత్రి లోకేష్‌కు తమ గోడు వినిపిస్తే...ఆలకించి అండగా నిలుస్తారని గట్టిగా నమ్ముతున్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక ఎజెండాగా సాగుతున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది.

**ఇప్పటివరకు 2,219సమస్యలకు పరిష్కారం:** ప్రజా దర్బార్ ద్వారా ఇప్పటివరకు 4,753విజ్ఞప్తులు స్వీకరించారు. 2,219సమస్యలకు మంత్రి లోకేష్ ప్రజాదరా బ్ర్ పరిష్కారం చూపింది. విజ్ఞప్తుల్లో సగానికి పైగా భూవివాదాలు, హోంశాఖకు సంబంధించిన సమస్యలే ఉన్నాయి. తర్వాత మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పాఠశాల విద్య, ఇళ్ళ నిర్మాణం, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన విజ్ఞప్తులు ఉన్నాయి. గతంలో కష్టాలు చెప్పుకుందామని తాడేపల్లి ప్యాలెస్‌కు చేరుకున్న బాధితులను నిర్దాక్షిణ్యంగా బయటకు గెంటేసిన పరిస్థితి గేటుకూడా తాకనివ్వలేదు. ఐదేళ్ళలో ఏనాడు ప్రజలు తాడేపల్లి ప్యాలెస్‌లోకి రానివ్వలేదు. దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డును బ్లాక్ చేశారు. బారికేడ్లు పరదాలతో ప్రజలను నిలువరించారు. దీంతో ప్రజాగ్రహానికి గురై వైసీపీ భారీ ఓటమిని చవిచూసింది. ఈ ఐదేళ్ళలో తాముపడిన బాధలు చెప్పుకునేందుకు ఉండవల్లిలోని మంత్రి లోకేష్ నివాసానికి ఉదయం నుంచే బారులు తీరుతు న్నారు. వారిపట్ల ఎలాంటి ఆంక్షలు, సెక్యూరిటీ నిబంధనలు లేవు.

**ప్రజలను స్వయంగా కలుసుకొని విజ్ఞప్తుల స్వీకరణ**

తుఫాన్లను సైతం లెక్కచేయకుండా సమస్యల పరిష్కారం కోసం బాధితులు ప్రజాదర్బార్ కు తరలివస్తున్నారు. ప్రజలకోసం తమ ఇంటి ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మంత్రి లోకేష్ నిలబెట్టుకున్నారు. ప్రజాదర్బార్‌కు ఉదయం 8నుంచి 10గంటల వరకు అందుబాటులో ఉంటూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఉండవల్లి నివాసంలోనే కాకుండా జిల్లాల పర్యటనలోనూ ప్రజాదర్బార్ నిర్వహించి అక్కడి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. ప్రజా దర్బార్ సిబ్బందితో ప్రతి 15రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తున్నారు. వివిధ శాఖల వారీగా వచ్చిన సమస్యలు ఎన్ని పరిష్కారం చేయగలిగాం అనే వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. స్వయంగా తానేమంత్రులతో మాట్లాడి సంబంధిత శాఖల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రతి కెబినెట్ సమావేశంలో అప్పటివరకు తానుస్వీకరించిన విజ్ఞప్తులను మంత్రులకు అందజేస్తున్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సిబ్బంది సంబంధిత శాఖలతో నిరంతరం సం ప్రదింపులు జరుపుతున్నారు.

# నలుగురిని బలి తీసుకున్న 'ఫ్లెక్సీ' వివాదం

### వివాదాస్పదంగా మారిన కలెక్టర్ వ్యాఖ్యలు



మృతులు బొల్లా వీర్రాజు, మారిశెట్టి మణికంఠ, పామర్తి నాగేంద్ర, కాసగాని కృష్ణ (ఫైల్)

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 4, ప్రభాతవార్త:** రెండు సామాజిక వర్గాలు ఏర్పాటు చేసుకున్న ప్లెక్సీల కారణంగా, ఒక వర్గం వారు ప్లెక్సీ ఏర్పాటు చేసే సమయంలో విద్యుత్ షాక్‌కు గురై నలుగురు యువకులు మృతి చెందిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. తాడిపర్రు గ్రామంలో గత 19 నెలలుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహవిష్కరణ వివాదం రెండు సామాజిక వర్గాల మధ్య ఆరని చిచ్చుగా మారింది. గత వారం క్రితం కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి సమస్యను చక్కదిద్ది ఒక పరిష్కారం చూపించారు. సదరు పాపన్న గౌడ్ విగ్రహం ప్రస్తుతం ఉన్న చోటు నుండి వేరొక చోటకి తరలించి నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ఆర్డీఓ సూచనల మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించి మరొక ప్రదేశంలో నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకున్నారు. సోమవారం అట్టహాసంగా విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి గౌడ సామాజిక వర్గానికి చెందిన నేతలు, ప్రముఖ సినీ నటుడు సుమన్ కార్యక్రమానికి హాజరవు తున్నారు.

విగ్రహ ఏర్పాటు సందర్భంగా చేసిన ప్లెక్సీలను, కార్యక్రమం అయిన వెంటనే తొలగి స్తామనే షరతుతో ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా మరో సామాజిక వర్గానికి చెందిన యువకులు ఆ సందర్భంగా గ్రామంలో ఆంక్షలు ఉన్నప్పటికీ వారి నేతకు సంబంధించిన 25 అడుగుల భారీ ప్లెక్సీ ఏర్పాటు చేశారు. 'ఎవడ్రా మనల్ని ఆపేది' అనే శీర్షికను ప్రత్యర్థులు రెచ్చగొట్టే విధంగా ప్లెక్సీపై ముద్రించారు. ఇది చూసి గౌడ సామాజిక వర్గానికి చెందిన యువకులు కౌంటర్‌గా 25 అడుగుల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కటౌట్ ఏర్పాటు చేసి 'మేమేరా మిమ్మల్ని ఆపేదంటూ' టాగ్ లేని ఇచ్చారు. ఈ ప్లెక్సీ ఏర్పాటు చేసే క్రమంలో 11 కెవి కరెంట్ లైన్ కటౌట్‌కు తగిలి విద్యుత్ షాక్‌కు గురవ్వడంతో నలుగురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. మృతి చెందిన వారిలో బొల్లా వీర్రాజు (26), మారిశెట్టి మణికంఠ (28), పామర్తి నాగేంద్ర (23), కాసగాని కృష్ణ (20) మృతి చెందగా కోమటి అనంతరావు (38), తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు.

**వివాదాస్పదంగా మారిన కలెక్టర్ వ్యాఖ్యలు:** జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంఘటన స్థలాన్ని పరిశీలించేందుకు తాడిపర్రు వచ్చారు. గ్రామంలో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన ప్లెక్సీలు చూసి ఆమె సీరియస్ అయ్యారు. ప్లెక్సీలను వెంటనే తొలగించి అరగంటలో తనకు రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. చనిపోయిన వ్యక్తులకు ఒక్కొక్కరికి ఐదు లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రభుత్వం ప్రకటించినట్లు తెలియజేశారు.

ఇంతలో గ్రామస్థులు ఒకరు సంఘటన జరగడానికి గల కారణాన్ని వివరించే క్రమంలో ఉద్దేశపూర్వకంగా అవతలి వర్గం వారు ఎటువంటి సందర్భం లేకుండా ఎవడ్రా మమ్మల్ని ఆపేదని విధంగా 25 అడుగుల ఎత్తున భారీ కటౌట్ ఏర్పాటు చేశారని, అదిచూసి ఆవేశపడిన తమ కుర్రాళ్ళు తమకు తెలియకుండా కౌంటర్‌గా మరో కౌటౌట్ ఏర్పాటు చేసే ప్రయత్నంలో మృత్యువాత పడ్డారని చెప్పే ప్రయత్నం చేస్తుండగా, కలెక్టర్ కలుగజేసుకుని వాళ్ల ప్లెక్సీల మీకు సమస్య ఏంటి, మీరెందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించడంతో గ్రామస్థులు ఒక్కసారిగా వాళ్ళు ప్లెక్సీ పెడితే సమస్య కాదు, మేము పెడితే సమస్య అంటూ కలెక్టర్‌ని నిర్భం దించే ప్రయత్నం చేశారు.

ఇంతలో పోలీసులు కలుగజేసుకుని గ్రామస్థుల్ని అడ్డు తొలగించడంతో కలెక్టర్ అక్కడ నుంచి వెళ్లిపోయారు. మృతుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహంతో ఆ ప్లెక్సీ పెట్టడం వల్లనే తమ వారు మృతి చెందారని, ప్లెక్సీ పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాపన్న గౌడ్ విగ్రహం వద్ద దీక్షకు దిగారు.

**సమస్యను చక్కదిద్దిన మాజీ ఎమ్మెల్యే శేషారావు..**

ఆవేశంతో యువకులు గ్రామంలో ఉన్న ప్లెక్సీలు చింపేయడంతో యువకులను నచ్చ జెప్పడానికి మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు శతవిధాల ప్రయత్నం చేసి, యువకులను శాంతింపజేశారు. ప్రస్తుతానికి సమస్య సద్దుమణిగినా గ్రామంలో శాంతియుత వాతావరణం ఎప్పటికీ వస్తుందో అంటూ గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు.

## రేపు దుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపులు

### శ్రీమల్లేశ్వరస్వామివారి ఆలయంలో అన్నప్రసాద వితరణ

**ఇంద్రకీలాద్రి, నవంబరు 4, ప్రభాతవార్త :** ఈనెల 6వ తేదీ దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను లెక్కిస్తామని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**శ్రీమల్లేశ్వరునికి కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు సోమవారం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ. ఇఓ కెఎస్ రామారావు కార్యక్రమంలో ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 5న నాగుల చవితి సందర్భంగా శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ స్వామివార్లకు పంచామృతాభిషేకం, భక్తులచే ప్రతిరోజూ సాయంత్రం 6.30గంలకు ఆర్జితసేవగా దీపోత్సవం, ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.



పొన్నం ప్రభాకర్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న కెఎస్.రామారావు,భవానీ దీక్షల కరపత్రం ఆవిష్కరిస్తున్న కమిషనర్ సత్యనారాయణ తదితరులు

**దుర్గమ్మవారి సేవలో తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ :** దుర్గమ్మను సోమవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం ఇఓ కెఎస్ రామారావు అందజేశారు. వేదపండితులు వేదాశీర్వ చనాలు పలికారు.

**దుర్గమ్మకు గాన నీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో సోమవారం సాయంత్రం కళావేదికపై శ్రీ వీణాధరి సంగీత శిక్షణాలయం వారిచే కర్నాటక సంగీతం వీనుల విందుగా అందించారు. శిక్షణాలయంకు చెందిన గురువులు సుసర్ల నందిని శ్రీనివాస్, నేతృత్వంలో శిష్యులు జిరాజేశ్వరి, ఎస్ తరుణిలు తమ గాన నీరాజనం సమర్పించారు.

విశ్వనాథ శరవణ్ సహా ముగ్గురు ఈ గానామృతఝరికి మృదంగ సహకారం అందించారు. ఇఓ కెఎస్ రామారావు, డిప్యూటి ఇఓ రత్నరాజుకళాకారులకు దుర్గమ్మ వారి ప్రసాదాలు, మెమొంటో అందించారు.

**శ్రీమల్లేశ్వర స్వామివారి ఆలయంలో అన్నప్రసాద వితరణ:**

దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో 2,500 మం దికి అన్నప్రసాద వితరణను దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీలో దిద్దుబాటు చర్యలు మొదలైందా?!

> **ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైసీపీలో భారీ మార్పులు జరగబోతున్నాయా!**
>
> **నేడే వైఎస్సార్సీ ఇన్‌ఛార్జీల సమావేశం**

**ఒంగోలు, ప్రభాతవార్త:** అనుభవం అయితే కానీ తత్వంబోధపడదని పెద్దలు అంటారు. వైసీపీలో ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఉందని అంటున్నారు. ఎందుకంటే వైసీపీ ఇప్పుడు తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకుంటుంది. పూర్తిగా పోస్టుమార్టం చేస్తుంది. ఒక విధంగా చూస్తూ దిద్దుబాటు చర్యలకు దిగుతుంది. గతంలో చేసిన తప్పుడు ప్రయోగాలకు స్వస్తి అంటుంది. ఇంతకి వైసీపీ చేసింది ఏంటీ, ఏమి చేయబోతుంది అనేది ఇప్పుడు ప్రశ్నార్థకం. వైసీపీ 2019లో అధికారంలోకి వచ్చింది. ఏకంగా 151 సీట్ల భారీ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఐదేళ్ల వైసీపీ అనుకున్నది అనుకున్నట్లే అయింది. దాంతో 2024 లో ఒక పెద్ద ప్రయోగం చేసింది. అది ఏంటంటే మొత్తం 80కి పైగా అసెంబ్లీ సీట్లలో కొత్త వాళ్ళని దించడం. ఆ కొత్త వారు ఎవరో కాదు వేరే నియోజకవర్గం నుంచి తెచ్చి అక్కడ వారిని పోటీకి పెట్టారు. అలా చూస్తే వారు పాత నియోజకవర్గం వదిలి ఎక్కడో విసిరిపారేసినట్లు ఉన్న కొత్త సీట్లోకి బదిలీ అయ్యారు. ఎన్నికల ముందు ఈ బదిలీలు అన్ని బెడిసికొట్టాయి. ఎవరికి పట్టు లేకుండా పోయింది. చివరికి ఘోరంగా ఓటమి పాలయ్యారు. 11సీట్లకే పరిమితం అయ్యారు. దీంతో వైసీపీ అధినాయకత్వం ఇప్పుడు మనసు మార్చుకుంది. పాత వారిని వారి సొంత నియోజకవర్గాలకు పంపిస్తుంది. 2019లో భారీ మెజార్టీతో గెలిచిన వారిని తిరిగి ఆయా సీట్లకు కట్టబెడుతుంది. వారు ఐదేళ్లుగా పాతుకుపోయారు. కేడర్‌తో వారికి మంచి అనుభవం ఉంది. అందువల్ల వారికే మళ్లీ బాధ్యతలు అప్పగిస్తే వారు చక్కగా పని చేసుకోగలుగుతారని అది అంతిమంగా వైసీపీకి ఉపయోగపడుతుందని ఆలోచిస్తుంది. దాంతో పాత వారంతా చాలా సంతోషంగా ఉంటున్నారు. నిజానికి వైసీపీ అటు నుంచి ఇటు అంటూ టోటల్‌గా మార్చేసిన ఎవరు కూడా ఎన్నికల్లో ఓడిన తరువాత తమను బదిలీ చేసిన సీట్లల్లోకి వెళ్ళలేదు. దాంతో అక్కడ పార్టీ యాక్టివ్ పూర్తిగా ఆగిపోయింది. వైసీపీ జిల్లాలోని కొన్ని చోట్ల అధ్యక్షులను పెండింగ్‌లో పెట్టింది. ఇప్పుడు వారి పనితీరు బేరీజు వేసుకుని ఎన్నికల వేళ ఏవైనా మార్పులు చేయాల్సి వస్తే అప్పుడు చూసుకో వచ్చన్నది హైకమాండ్ ఆలోచనగా ఉందంట. దీంతో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైసీపీలో భారీ మార్పులే జరగబోతున్నాయా ఆ దిశగా పార్టీ కసరత్తు జరుగుతుందా, ఎన్నికల టైంలో నియోజకవర్గం మారిన నేతలు కొత్త స్థానాలు మాకొద్దు బాబోయ్ అని మొత్తుకుంటున్నారని సమాచారం. జిల్లాలో ఎలాంటి మార్పులకు అవకాశం ఉంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒక ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం మినహా మిగతా 12 చోట్ల 2024 ఎన్నికల్లో కొత్త అభ్యర్థులనే బరిలోకి దించింది వైసీపీ. కేవలం యర్రగొండపాలెం, దర్శి మాత్రమే గెలవగలిగింది. పార్టీ అధిష్టానం వ్యూహాలు వర్కౌట్ కాకపోవడంతో 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన నియోజకవర్గాల్లో సైతం ఈసారి దారుణ పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఈ ఎన్నికల తరువాత జరిగిన పోస్టుమార్టంలో తప్పు తెలుసుకున్న అధిష్టానం దిద్దుబాటు చర్యలు మొదలు పెట్టినట్లు తెలిసింది. ఇప్పటికే జిల్లా అధ్యక్షుడిని మార్చిన అధిష్టానం ఇక నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను మార్చాలనకుంటున్నట్లు సమాచారం. వికటించిన ప్రయోగాలన్నింటికి స్వస్తి చెప్పి తిరిగి నాయకులందరిని ఎవరి నియోజకవర్గాలకు వారిని పంపాలని అనుకుంటున్నారంటా పార్టీ పెద్దలు. ఈ క్రమంలోని ప్రకాశం జిల్లాలోని సంతనూతలపాడు, గిద్దలూరు, మార్కాపురం ఇన్‌ఛార్జీల మార్పు ఉండవచ్చని చెప్పుకుంటున్నారు. గత ఎన్నికల్లో సంతనూతలపాడు నుంచి పోటీ చేసి ఓడిన మాజీ మంత్రి మేరుగ నాగార్జునకు ఇటీవల బాపట్ల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయన సొంత నియోజకవర్గం వేమూరుకు బదిలీ అవ్వవచ్చని భావిస్తున్నారు. ఇప్పటికే అక్కడ ఆయన అనుచరులు బాస్ ఇజ్ బ్యాక్ అంటూ వాట్సప్ పోస్టింగ్‌లు చేస్తుండటంతో వివాదస్పందంగా మారింది. బాధ్యతలు ఇవ్వకముందే అలా ఎలా చేస్తారంటూ వేమూరు వైసీపీ ఇన్‌ఛార్జ్ వరికూటి అశోక్‌బాబు తీవ్ర అభ్యంతరం చేస్తున్నట్లు సమాచారం. బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా మేరుగ నాగార్జున బాధ్యతలు స్వీకార కార్యక్రమంలోనే ఈ విషయాన్ని నేరుగా ప్రస్తావించినట్లు సమాచారం. గత ఎన్నికల్లో మార్కాపురం నుంచి పోటీ చేసిన అన్నా రాంబాబు, గిద్దలూరు నుంచి పోటీ చేసిన కుందురు నాగార్జునరెడ్డి కూడా 2019 ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన స్థానాలకే రీబ్యాక్ అవ్వాలని చూస్తున్నట్లు సమాచారం. మార్కాపురం నుంచి 2019 ఎన్నికల్లో గెలిచిన నాగార్జునరెడ్డి గత ఎన్నికల్లో గిద్దలూరు నుంచి బరిలోకి దిగి స్వల్ప తేడాతో ఓడారు. ఫలితాల తరువాత అడపా దడపా గిద్దలూరు వెళ్తున్నా ఆయన మనసంతా మార్కాపురం నియోజకవర్గం మీదనే ఉంది. తాను తిరిగి మార్కాపురం వెళ్తానని పార్టీ అధినేతకు చెప్పినట్లు సమాచారం. అందుకు జగన్ కూడా త్వరలోనే అంతా సర్దుబాటు చేస్తానని మాట ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. స్థానిక పార్టీ వర్గాలు దీంతో ఇప్పటికే కొందరి ద్వితీయ శ్రేణి నేతలు, ప్రస్తుత ఇన్‌ఛార్జీఅన్నా రాంబాబును వదిలేసి కుందురు నాగార్జునరెడ్డికి టచ్‌లోకి వెళ్ళినట్లు సమాచారం. ఇక గిద్దలూరు విషయానికి వస్తే 2019 ఎన్నికల్లో 80వేలకు పైగా మెజార్టీతో గెలిచిన అన్నా రాంబాబును మార్కాపురంలో పోటీ చేయించింది అధిష్టానం. ఓటమి తరువాత అన్నా రాంబాబు కూడా గిద్దలూరు వెళ్ళడానికే మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. 2009 నుంచి గిద్దలూరులో రాజకీయాలు చేసిన అనుభవంతో ఇక అక్కడే ఉండాలనుకుంటున్నట్లు రాంబాబు తన అనుచరుల వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. అయితే ఆయన రీఎంట్రీని కొందరు స్థానిక నేతలు వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ ఇన్‌ఛార్జీని మారిస్తే తమకు అవకాశం ఇవ్వాలని కొందరు అడుగుతున్నట్లు తెలిసింది. గత ఎన్నికల్లో టికెట్ ఆశించిన వైసీపీ నేత కారుమూడి రమణారెడ్డి మెజార్టీ నేతలు గిద్దలూరు నియోజకవర్గం నేతలకే ఇన్‌ఛార్జీ అవకాశం కోసం చూస్తున్నారని సమాచారం. ఈ పరిస్థితుల్లో జిల్లాలో ఇవేనా లేక ఇంకేమైనా నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలు మారతారన్న చర్చ జరుగుతుంది రాజకీయ వర్గాల్లో. దీంతో జరగబోయే మార్పులు కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. మంగళవారం నాడు వైఎస్సార్‌సీపీ జిల్లా ఇన్‌ఛార్జీల సమావేశానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంటు పరిశీలకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పార్టీ అనుబంధ సంస్థల నియామకం గురించి పార్టీకి జవసత్వాలు కలిగేలా చర్యలు తీసుకోవడం, ఇన్‌ఛార్జీల మార్పు వంటి తదితర అంశాలపై చర్చించనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# అధికారులు ఆలయాల బాట

## ప్రజలు, పర్యాటకుల ఆకర్షణతో ఆదాయం పెంపు లక్ష్యం

## క్యూఆర్ కోడ్ సిస్టంతో పూజలు, అన్నదానానికి విరాళాల సేకరణ

## అన్ని దేవాలయాల వెబ్‌సైట్లు ఒకే గొడుగు కిందకు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పవిత్ర కార్తీక మాసాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారుల ఆలయాల బాటను ప్రారంభించింది. ఇందులో భాగంగా దేవాదాయ శాఖకు చెందిన ప్రతీ అధికారి ఆలయాన్ని సందర్శించడంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కార్తీక మాసం, ధనుర్మాసంలో భాగంగా విధిగా ఉన్నతాధికారులు, ఈవోలు ఆలయాలకు వెళ్లేలా ఇప్పటికే దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు, పర్యాటకులను దేవాలయాలకు ఆకర్శించడం లక్ష్యంగా ఈ కొత్త కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ ప్రారంభించింది. తద్వారా దేవాలయాలకు ఆదాయం కూడా భారీ స్థాయిలో పెరుగుతుందని దేవాదాయ శాఖ భావిస్తున్నది. కాగా, రాష్ట్రంలో మొత్తం 704 ఆలయాలు దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నాయి. రెండు మూడు మండలాల్లోని ఆలయాలకు కలిపి ఒక ఈవో ఉండగా, పెద్ద ఆలయాలకు ప్రత్యేకంగా ఒక ఈవో ఉన్నారు. అయితే, వారు ఆలయాల అభివృద్ధిపైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. కానీ, ప్రజలు, భక్తులు, పర్యాటకులతో ఇంటరాక్ట్ కావడం లేదనీ, దీంతో కొంత గ్యాప్ ఉన్నదని ప్రభుత్వం భావిస్తున్నది. దీంతో వారికి దగ్గర చేయడంలో పాటు పర్యాటలకు ఆకర్శించే అంశంపై కసరత్తు ప్రారంభించింది. దేవాలయాలకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగితేనే ఎక్కువ ఆదాయం సమకూరుతుందనీ, ఆలయాలను సైతం అదే స్థాయిలో అభివృద్ధి చేయవచ్చని ప్రభుత్వం భావిస్తున్నది. మరోవైపు, ఆలయాల అభివృద్ధికి సేకరించే విరాళాలు సైతం పకడ్బందీగా ఖర్చు పెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. క్యూఆర్ కోడ్ సిస్టంతో పూజలు, ఆలయాల్లో అన్నదానం కార్యక్రమాలకు విరాళాలు సైతం సేకరించేందుకు కసరత్తు చేస్తున్నారు. అన్ని దేవాలయాల వెబ్‌సైట్లను ఒకే గొడుకు కిందకు తీసుకురావడంతోపాటు త్వరలోనే యాప్‌ను దేవాదాయ శాఖకే ప్రత్యేకంగా తయారు చేయబోతున్నారు.



# ఘనంగా చినజీయర్‌స్వామి తిరునక్షత్ర మహోత్సవాలు

**శంషాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి తిరునక్షత్ర మహోత్స వ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. తిరునక్షత్రం వేడుకల్లో భాగంగా సోమవారం పలు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం వికాస తరంగిణి ద్వారా వివిధ రాంగాల్లో సేవలు అందిస్తున్న కార్యకర్తలకు చిన్న జీయర్‌స్వామి ఆశీస్సులు అందించారు. అలాగే సాయంకాలం 31వ సహస్ర కలశాభిషేక మహోత్స వానికి అంకురార్పణ జరిగింది. మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు శ్రీరామచంద్రునికి 1,000 కళశాలతో అభిషేక కార్యక్రమం జరుగనుంది.



# డెడికేషన్ కమిషన్ ఏర్పాటుపై బిసి నేతల హర్షం

## సిఎం రేవంత్‌రెడ్డితో ఆర్. కృష్ణయ్య సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై బీసీ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య,ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫిషర్ మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, బీసీ సంఘం నేతలు కలిశారు.డెడికెటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్.కృష్ణయ్య, బీసీసంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలన్న హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఆదివారం సాయంత్రం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు,దామోదర రాజనర్సింహ,పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్,సిఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రి,బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం తదితరులు కలిసి సిఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# అంగన్‌వాడీ సమస్యలన్నింటికి పరిష్కారం చూపిస్తాం

## రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై సర్కారు సానుకూలం

## పది రోజుల్లో రానున్న ఉత్తర్వులు : మంత్రి సీతక్క

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలకు త్వరలో పరిష్కారం చూపించనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. సోమవారం సచివాలయంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లతో మహిళా శిశు సంక్షేమ మంత్రి సీతక్క భేటీ అయ్యారు. అంగన్‌వాడి సిబ్బందికి ఇచ్చే చీరల ఎంపిక కోసం అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్ల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గతంతో పోలిస్తే నాణ్యమైన చీరలు ఇవ్వాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. పలు రకాల డిజైన్ చీరలను చూపించి, నచ్చిన చీరలను ఎంపిక చేసుకోవాలని అంగన్‌వాడి టీచర్లను మంత్రి కోరారు. డిజైన్, రంగుల్లో మార్పులు చేయాలని సూచించారు. వారి సూచనలకు అనుగుణంగా మార్పులు చేసి త్వరలో చీరలు పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. అమ్మలాగా చిన్నారుల భవిష్యత్తును తీర్చి దిద్దుతున్న అంగన్వాడి టీచర్లకు ధన్యవాదాలు తెలిపారు. మంచి నాణ్యమైన చీరలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని మంత్రి తెలిపారు. ఆర్థిక సమస్యలతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.

అయినప్పటికీ అంగన్‌వాడి సమస్యలన్నిటికీ పరిష్కారం చూపిస్తామని, రిటర్మెంట్ బెనిఫిట్స్ సాంకేతిక సమస్యలు ఆలస్యం అవుతుందన్నారు. ఈ విషయంలో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కతో చర్చించామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కి సంబంధించి పది రోజుల్లో ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. అంగన్‌వాడి సమస్యలను ప్రయారిటీగా పరిష్కరిస్తున్నామన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడి కేంద్రాలకు భవనాలు నిర్మిస్తామని, ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. మహిళలు స్వేచ్ఛగా పనులకు వెళ్లిందుకే క్రష్ లు సహాయపడతాయి, క్రష్‌లతో మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

కాగా మంత్రి హామీతో క్రష్ లను స్వాగతిస్తున్నామని చెప్పిన అంగన్వాడీ టీచర్లు తెలిపారు. త్వరలో చీరేలు ఫైనల్ చేసి సంక్రాంతికి అంగన్వాడి టీచర్లకు, హెల్పర్ల కి చీరేలు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,700 అంగన్వాడి కేంద్రాలలో సంక్రాంతికి ఒక్కో టీచర్ కు రెండు చీరెలు, ఒక్క హెల్పర్ కు రెండు చీరెలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# కిషన్‌రెడ్డి రక్తంలో తెలంగాణ డిఎన్‌ఎ లేదు

## దేశం కోసం ప్రాణాలిచ్చేది కాంగ్రెస్ పార్టీ.. శవాలపై పేలాలు ఏరుకొనేది బిఆర్ఎస్

## మార్చిలోగా మాజీ సర్పంచ్‌లకు బకాయిలు

## బిసి సంక్షేమం, రవాణా మంత్రి పొన్నం

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** కిషన్‌రెడ్డి రక్తంలో తెలంగాణ డిఎన్ఏ లేదని అది ఉంటే తెలంగాణ అభివృద్ధికోసం పనిచేసేవారని పొన్నంప్రభాకర్ ఆరోపించారు. మార్చిలోగా పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని ట్రాన్స్ పోర్టు, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం హైదరాబాద్ కాంగ్రెస్ నేతలతో సన్నాహక సమావేశం ఇన్‌చార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్అధ్యక్షతన జరిగింది. కులగణన రాహుల్‌గాంధీ పర్యటన స్వాగత ఏర్పట్లు తదితర అంశాలపై చర్చించారు ఈ సమావేశంకు పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ వివిధ కార్పొరేషన్ చైర్మన్లు హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ చిట్‌చాట్ చేస్తూ మాజీ సర్పంచ్‌లు ఆందోళన చేయవద్దని ఓపిక పట్టాలని కోరారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికి తెలుసుని గత బిఆర్ఎస్ చేసిన పాపం నేడు సర్పంచులకు బిల్లులు రావడంలేదని అన్నారు. సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణం వారేనని ధ్వజమెత్తారు. సర్పంచ్‌లకు మద్దతుగా నేడు గత ప్రభుత్వపార్టీ నేతలు ధర్నాలుచేయడం విడ్డూరం అని ఆయన విమర్శించారు. రాజకీయపార్టీల ఉచ్చులో సర్పంచులు పడొద్దని ఆయన అన్నారు. కెసిఆర్ సలహాతో కిషన్‌రెడ్డి బిజెపి అధ్యక్షుడైనాడని కిషన్‌రెడ్డి విమర్శలు చేస్తే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వంను ప్రశ్నించే ముందు కేంద్రం ఏం తెలంగాణకు ప్రయోజనం కలిగించిందో చెప్పాలని ఆయన నిలదీశారు. గత పదేళ్ళుగా తెలంగాణకు బండిసంజయ్, కిషన్‌రెడ్డి ఏంచేశారో చెప్పాలని ఆయన అమరవీరుల స్థూపం వద్దకు చర్చకు రావాలని సవాల్ విసిరారు. కిషన్‌రెడ్డి రక్తంలో డిఎన్ఏ లేదని ఆయన విమర్శించారు .వరదలలో తెలంగాణ నష్టపోతే ఆయన కనీసం పదివేల నష్టపరిహారం ఇప్పించలేకపోయారని అన్నారు. కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కేవలం 400కోట్లు మాత్రమే ఇచ్చారని మూసి పరివాహక ప్రాంత ప్రజలను రెచ్చగొడుతున్నారని ఈ రెచ్చగొట్టే కార్యక్రమం ముగిశాక న్యాయం చేయడానికి మేం వెళుతామని ఆయనతెలిపారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పార్టీ కాంగ్రెస్ శవాలపై పేలాలు ఏరుకొనే పార్టీ బిఆర్ఎస్ అని ఆయన ఎద్దేవా చేశారు.

# టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో వాస్తవం లేదు

## టీజీ ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** టీజీ ఆర్టీసీ బస్సు టికెట్ ధరలను పెంచిందని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని సంస్థ ఎండి విసి సజ్జన్నార్ స్పష్టం చేశారు. రెగ్యులర్ సర్వీసులకు సాధారణ చార్జీలే అమల్లో ఉన్నాయి. దీపావళి తిరుగు ప్రయాణ రద్దీ నేపథ్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం చార్జీలను సంస్థ సవరించిందని వెల్లడించారు. ఈమేరకు సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణాపరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోందన్నారు. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఆ బస్సులు ఖాళీగా వెళుతుంటాయనీ, ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నం.16ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందన్నారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే రూ.1.50 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటు సంస్థకు ఇచ్చిందనీ, గత 21 ఏళ్లుగా ఆనవాయితీగా వస్తున్న ప్రక్రియ ఇది అని పేర్కొన్నారు. దీపావళి పండుగ సమయంలో రెగ్యులర్ సర్వీసుల ద్వారానే ప్రయాణికులను సొంతూళ్లకు చేర్చడం జరిగిందనీ, కానీ తిరుగు ప్రయాణంలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం తదితర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు రద్దీ ఎక్కువగా ఉందన్నారు. స్పెషల్ సర్వీసుల్లో రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం టికెట్ ధరలను సవరించడం జరుగుతుందనీ, సాధారణ రోజుల్లో యధావిధిగా సాధారణ టికెట్ దరలే ఉంటాయనీ, స్పెషల్ సర్వీసులకు టికెట్ ధరలను సవరించడం సంస్థలో ఆనవాయితీగా వస్తోందని ఈ సందర్భంగా సజ్జన్నార్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

**ఖమ్మం, నవంబరు 4, ప్రభాతవార్త:** సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరామ్‌నగర్ నెంబర్ 10 నందు టియుఎఫ్ఐడిసి నిధులు ఒక కోటి 75లక్షలతో చేపట్టిన సిసిరోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, పద్దతి ప్రకారం లైన్, లెవెల్, అందంగా, నీరు ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లేలా సరిగ్గా ఉండాలన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని పనుల నాణ్యతతో ఎక్కడా రాజీపడవద్దన్నారు. డ్రైయిన్లపై షాపులు, ఆక్రమణలు చేపట్టవద్దని ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. నదుల్లో ఇండ్ల నిర్మాణాలు, కాల్వల ఆక్రమణ, చెరువు అలుగుల ఆక్రమణలతో ప్రజలకు కష్టాలు వచ్చాయని మున్నేరు వరదలకు కారణం ఇదేనన్నారు. చేసే పని పది తికాలాలపాటు అందరికి ఉపయోగపడేలా ఉండాలని మంత్రి అన్నారు. ఖాళీ ప్లాట్ల పరిశుభ్రత వుండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. పరిశుభ్రత ఉంటే రోగాల బారీనపడరని ఆరోగ్యంగా ఉంటే పిల్లలు బాగా చదివి అభివృద్ధి చెందుతారని, పరిశుభ్రత పాటించడం ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఇంచార్జ్ నగరపాలక సంస్థ కమీషనర్ డా.పి.శ్రీజ, 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మి, మనోహర్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, మేడారపు వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# ప్రపంచ రికార్డుకు సన్నద్ధమవుతున్న శ్రీచైతన్య పాఠశాలలు

## బాల మేధావుల ప్రపంచ రికార్డుల వేదిక

## 10వేల విద్యార్థులు 600 మ్యాథ్స్ ఫార్ములాలు ఏకకాలంలో పఠనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** 39 ఏళ్ల క్రితం ప్రారంభమైన శ్రీచైతన్య ప్రస్థానం సామాన్య విద్యార్థులను సైతం విశ్వ విజేతలుగా తీర్చిదిద్దింది. ఐఐటీ-జెఈఈ, ఎఐఈఈఈఈ, నీట్, ఒలింపియాడ్ వంటి జాతీయ,అంతర్జాతీయ పోటీ పరీక్షలలో నెం.1 ర్యాంకులు సాధిస్తూ... విద్యారంగంలో అగ్రగామిగా ప్రపంచ రికార్డులను సైతం సాధించింది. ఇప్పుడు ఒక సరికొత్తత ప్రపంచ రికార్డ్ సాధించేందుకు సమాయత్తమవుతున్నది. ఉన్నత ప్రమాణాలతో విద్యనందిస్తూ, అనేక రికార్డులను సాధించి, ఎన్నో మైలురాళ్లను అధిగమించింది. ఇప్పుడు గణితంలో బాల మేధావుల ప్రతిభా పాట వాలను విశ్వవ్యాప్తం చేసేందుకు సంకల్పించి ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వవహించడానికి సన్నాహాలు చేసింది. అందుకుగాను ఈ ప్రత్యేకకార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వవహించేందుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్,యుకెతో కలిసి పనిచేస్తున్నారు.ఈ భాగస్వామ్యం ద్వారా శ్రీచైతన్య భారీస్థాయి విజయాలను అందించడానికి ప్రయత్నిస్తున్నారు. విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించడం మాత్రమే కాకుండా, శ్రీచైతన్య సాదించబోయే రికార్డులతో విద్యార్థులకు ప్రేరణ కల్పించాలనే లక్ష్యాన్ని కూడా పెట్టుకుంంది. అంతర్జాతీయ గుర్తింపునకు ప్రసిద్ధ వేదిక వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యుకె విద్యార్థుల్లోదాగి ఉన్న ప్రత్యేక ప్రతిభను, వివిధ రంగాల్లో సాధించిన అద్భుత విజయాలను డాక్యుమెంట్ చేయడంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యుకె సంస్థ అసాధారణ మానవ సామర్థ్యాలను గుర్తించి, శ్రేష్ఠత వైపు ప్రయాణించాలనే ఉద్దేశ్యంతో ఇతరులు స్ఫూర్తి పొందేందుకు వేదికగా పనిచేస్తుంది. శ్రీచైతన్య విద్యా సంస్థలు మూడు ప్రపంచ రికార్డుల ఘనత శ్రీచైతన్య విద్యా సంస్థలు విద్యార్థుల అసాధారణ సామర్థ్యాలను వినూత్న అభ్యాస విధానాలను ప్రదర్శిస్తూ మూడు ప్రత్యేక ప్రపంచ రికార్డులను నెలకొల్పాయి.2018లో, 2.5-5 సంవత్సరాల వయస్సు గల 100 మంది విద్యార్థులు 100 దేశాల మ్యాప్‌లను పఠించి, భౌగోళిక అవగాహనలో అద్భుతమైన ఫీట్ సాధించారు.2022లో, 601 మంంది విద్యార్థులు 118 అంశాలను పఠించి, 10 రాష్ట్రాలలో పరమాణు చిహ్నాలతో కూడిన ఆవర్తతన పట్టికను ప్రదర్శించారు. 2023లో, 2,033 మంది విద్యార్థులు 100 నిమిషాల్లో 1 నుండి 100 మాత్స్ టేబుల్స్ పఠించారు, ఇది శ్రీచైతన్య 100 రోజుల అంకితభావంతో కూడిన శిక్షణకు నిదర్శనం. ఈ రికార్డులు శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రతిభను శ్రేష్ఠతను నిరూపిస్తాయి, విద్యారంగంంలో వినూత్న మార్గదర్శకత్వాన్నిపొందగలుగుతాయి. ధ్రువీకరణ, ప్రమాణీకరణ ప్రక్రియ ప్రతినిధులు ఈ ఈవెంట్‌కు గీరీలోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు ప్రత్యక్ష సాక్షిగాఉంటారు. వారు ప్రదర్శనలను ఏకకాలంలో పర్యవేక్షించడమే కాకుండా రికార్డ్ చేసి అంచనా వేస్తారు.ఈ ప్రక్రియ రియల్ టైమ్‌లో జరుగుతుంంది.ఫైనల్ జడ్జిమెంట్ నవంబర్ 6, 2024 సాయంత్రం 5:30 గంంటలకు తుది తీర్పు వెలువడే అవకాశంం ఉంది, ఇది ప్రపంచ రికార్డును తక్షణంగా ప్రామాణీకరిస్తుంది. ఈవెంంట్ వేదిక శ్రీ చైతన్య విద్యాసంస్థల అకడమిక్ ఎక్సలెన్స్‌ను మాత్రమే కాకుండా, విద్యా సాధనలో కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడంలో సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.శ్రీ చైతన్య యాజమాన్యంం, తల్లిదంండ్రులు, ఉపాధ్యాయులు,శ్రేయోభిలాషులు 10,000 మంది విద్యార్థులకు తమ హృదయపూర్వక మద్దతు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# మూసీ బాధితులను రోడ్డున పడేస్తే తీవ్ర ప్రతిఘటన

## ఆప్ రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నేతలు




సమావేశంలో అభివాదం చేస్తున్న దిడ్డి సుధాకర్, దాసోజు శ్రవణ్, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో మూసి బాధితులను రోడ్డున పడేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని అఖిల పక్ష పార్టీల నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మూసి నది బాధితుల సమస్యల శాశ్వత పరిష్కారానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ హైదరాబాద్, సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సోమవారం అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షత వహించగా దాసోజు శ్రవణ్, రాగిడి లక్ష్మారెడ్డి (బిఆర్ఎస్), కె. గోవర్ధన్ (సిపిఐ, ఎంఎల్, న్యూ డెమో క్రసీ), కావ్య (జనసేన), కృష్ణ యాదవ్ (ఫార్వర్డ్ బ్లాక్), సయ్యిద్ మతీన్ అహ్మద్ (టిడిపి), సంజ య (మూసీ జన్ ఆందో ళన్), ఆఫస సలాం (మూసి విక్టిమ్ రైట్స్), సిల్వేరి శ్రీశైలం, వర్గీస్ (సంఘ సేవకులు) లతోపాటు పర్యావరణ శాస్త్రవేత్తలు, మేధావులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం హైడ్రా పేరుతో అందరికి దడ పుట్టించి, మూసీ సుందరీకరణ పేం చడీచప్పుడు లేకుండా పరీవాహక ప్రాంతంలో దశాబ్దాలుగా నివసిస్తున్న 300 పేదల ఇళ్లను కూల్చి, వాళ్ల ఇళ్లకు ఎరుపు రంగుగుర్తులు వేసి బాధిత కుటుంబాలకు తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని మండిపడ్డారు. మూసి నది ప్రక్షాళన, సుదరీకరణకు ఎవరు వ్యతరేకం కాదని, ఈ ప్రాజెక్టు చేపట్టేముందు అన్ని రాజకీయ పార్టీలతో, అఖిలపక్ష కమిటీ ఏర్పాటు, పర్యావరణ శాస్త్రవేత్తలు, మేధావుల సలహాలు, సూచనల తోపాటు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ప్రకటన, అనుమతులు, పునరావాస విధానం రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలన్నారు. మూసీ బాధిత కుటుంబాలను రోడ్డున పడేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదన్నారు. దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ మూసీ ప్రాజెక్టు పేరుతో పేదల ఇండ్లు కూల్చుతామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పేదల ఇళ్లపై బుల్‌డోజర్ల ఉపయోగాన్ని రాహుల్ గాంధీ వ్యతరేకిస్తే, తెలంగాణ లోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల ఇళ్లను లక్ష్యంగా చేసుకొని కూల్చడం దారుణ మన్నారు. సమావేశంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డా. అన్సారీ, ఎంఏ. మజీద్, మహిళా విభాగం అధ్య క్షులు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునా గౌడ్, అధికార ప్రతినిధులు జావీద్ షరీఫ్, ఖలీమ్ బాబా తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదస్థలంలో కూలిన గేటును పరిశీలిస్తున్న పోలీసులు

# పాఠశాల గేటు మీదపడి విద్యార్థి దుర్మరణం

**హైదరాబాద్ (హయత్‌నగర్), నవంబరు 4, ప్రభాతవార్త:** పాఠశాల గేటు మీదపడి ఒకటవ తరగతి విద్యార్థి దుర్మరణం పాలైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... హయత్‌నగర్ డివిజన్ ముదిరాజ్ కాలనీకి చెందిన చందు కుమారుడు అలకంటి అజయ్(6) హయత్‌నగర్ జడ్పీహెచ్ఎస్ ఆవరణలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతన్నాడు. సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో పాఠశల పూర్తయిన తరువాత తోటి విద్యార్థులతో కలిసి ప్రధాన గేటును పట్టుకుని ఆడుతున్నారు. గేటుకు సంబంధించిన వెల్డింగ్ బలహీనంగా ఉండడంతో గేటు ఊడిపోయి అజయ్‌పై పడింది. ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయం కావడంతో వెంటనే అతన్ని స్థానికంగా ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అక్కడినుంచి వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాలుడుని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం

విద్యార్థి మృతికి విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆరోపించారు. విద్యార్థి మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న కార్పొరేటర్ అక్కడకు చేరుకుని వివరాలను తెలుసుకున్నారు. పాఠశాలలో కనీస మౌళిక సదుపాయాల కల్పనలో విద్యాశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. వెంటనే సరైన సదుపాయాలు కల్పించి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండ చర్యలు తీసుకోవాలన్నారు.

# అంధ క్రీడాకారులకు సర్వదా పూర్తి సహాయం

## తెలంగాణ బ్లైండ్ ఛాలెంజర్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన డిజిపి జితేందర్



**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ బ్లైండ్ ఛాలెంజర్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను రాష్ట్ర డిజిపి జితేందర్ సోమవారం ప్రారంభించారు. తెలంగాణ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ బ్లైండ్, తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ అంబర్‌పేట్‌లోని వాటర్ వర్క్స్ స్టేడియంలో సోమవారం జరిగింది. అంధుల క్రికెట్‌ను ప్రోత్స హించేందుకు ఈ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసి నట్లు డిజిపి జితేందర్ తెలిపారు. అంధుల క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా రావడం సంతోష కరమని, పోలీసు విభాగం తరపున అంధ క్రీడా కారులకు ఎల్లప్పుడూ పూర్తి సహాయం అందిస్తా మని ఆయన తెలిపారు. అనంతరం క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, టాస్ నిర్వహించి, మొదటి మ్యాచ్ ప్రారంభించడమే కాక, కాసేపు క్రికెట్ ఆడుతూ క్రీడాకారులకు డిజిపి స్ఫూర్తిని అందించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ డిస్ట్రిక్ట్స్ క్రికెట్ అసోసియేషన్ (టీడీసీఏ) ఫౌండర్ ప్రెసిడెంట్ మరియు మాజీ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శ్రీ అల్లీపురం వేంకటేశ్వర రె డ్డి, ఇన్‌క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ సీఓఓ మరియు ఎండి ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ సరిడేన రాహుల్ రావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల శాఖ డైరెక్టర్ మ రియు కమిషనర్ బి. శైలజ, అసోసియేషన్ ఆఫ్ బ్లైండ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, సీనియర్ క్రికెట్ క్రీడాకారులు సురేందర్ రెడ్డి, హెలెన్ కెల్లర్ రీసెర్చ్ ఇని స్టిట్యూట్ రీహబిలిటేషన్ డిసేబుల్డ్ చిల్డ్రన్ ఛైర్మన్ ఉమర్ ఖాన్, ఖమ్మం టీడీఎస్ఎ సభ్యులు మతీన్, సాట్స్ క్రికెట్ కోచ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం మొదలైన ఈ టోర్నమెంట్ ఈ నెల ఏడవ తేదీ వరకు జరుగుతాయి. ఇందులో పురుషుల జట్లు ఆరు పాల్గొంటుండగా మహిళల తరపున రెండు జట్లు పాల్గొంటున్నాయి.




### బ్యాడ్మింటన్ టోర్నీలో

## రన్నరప్‌గా మాళవిక

**ఢిల్లీ:** హైలో ఓపెన్‌వరల్డ్ టూర్ సూపర్- 300 టోర్నీలో భారత బ్యాడ్మింటన్ రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్ రన్నరప్‌గా నిలిచింది. జర్మనీలోని సార్‌బ్రుస్‌కెన్‌లో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ 34వ ర్యాంకర్ మాళవిక 10-21,15-21తో ప్రపంచ 36వ ర్యాంకర్, డెన్మార్క్‌కు చెందిన మియా బ్లిచ్‌ఫెల్ట్ చేతిలో ఓటమి చవి చూసింది. మహారాష్ట్రకు చెందిన 23ఏళ్ల మాళవికకు 7,980 డాలర్లు (భారత్ కరెన్సీలో 6లక్షల70 వేల రూపాయలు) ప్రైజ్ మనీతో పాటు, 5950 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. వరల్డ్ టూర్‌సూపర్-300 టోర్నమెంట్‌లో రన్నరప్‌గా నిలువడం మాళవికకు ఇదిరెండోసారి. 2022లో జరిగిన సయ్యద్ మోదీసూపర్-300 టోర్నమెంట్ ఫైనల్లో సింధుచేతిలో ఓడిపోయి రన్నరప్‌గా నిలిచింది.

### మహిళల గ్రాండ్‌ప్రీ చెస్ టోర్నీలో..



## హంపి ఓటమి.. దివ్య గెలుపు

**ఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) మహిళల గ్రాండ్ ప్రి టోర్నమెంట్‌లో భారత్ నంబర్ వన్ క్రీడాకారిణి కోనేరు హంపికి తొలి పరాజయం ఎదురైంది. కజకిస్థాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరిగిన ఐదో రౌండ్ గేమ్‌లో ప్రపంచ 5వ ర్యాంకర్ హంపి 34 ఎత్తులోలన కజకిస్థాన్‌కు చెందిన అసబయేబా బీబీసారా చేతిలో ఓటమిపాలైంది. 10 మంది క్రీడాకారిణుల మధ్య తొమ్మిది రౌండ్ల పాటు ఈ టోర్నీ జరుగుతోంది. భారతకే చెందిన జూనియర్, ప్రపంచ ఛాంపియన్ దివ్యవ దేశ్‌ముఖ్‌తో జరిగిన తొలి గేమ్‌ను 41 ఎత్తోల్లో డ్రా చేసుకున్న హంపి, చైనాకు చెందిన టాన్ జోంగితో జరిగిన రెండో గేమ్‌ను 70 ఎత్తుల్లో డ్రాగా ముగించింది. మంగోలియాకు చెందిన మున్‌గున్‌తుల్‌తో జరిగిన మూడో గేమ్‌లో హంపి 45 ఎత్తుల్లో గెలిచింది. బల్గేరియాకు చెందిన సలీమోవాతో జరిగిన నాలుగో గేమ్‌లో హంపి 64వ ఎత్తుల్లో నెగ్గింది. ఐదో రౌండ్ తార్వాత హంపి 3 పాయింట్లతో మరో ఇద్దరితో కలిసి సంయుక్తంగా 3వ స్థానంలో ఉంది. కాగా భారత్ స్టార్ దివ్య దేశ్‌ముఖ్ ఐదో రౌండ్‌లో గెలుపు బోణీ కొట్టింది. మంగోలియాకు చెందిన మున్‌గున్‌తుల్‌తో జరిగిన ఐదో రౌండ్ గేమ్‌లో దివ్య 45 ఎత్తులో నెగ్గింది. హంపితో తొలి రౌండ్ గేమ్‌ను డ్రాగా ముగించిన దివ్య కాటరీనా లాగ్నోతో జరిగిన రెండో గేమ్‌ను కూడా డ్రా చేసుకుంది. రష్యాకు చెందిన అలెగ్జాండ్రా గొర్యాక్‌చినాతో జరిగిన మూడో గేమ్‌లో దివ్య 40 ఎత్తుల్లో ఓడిపోయింది. చైనాకు చెందిన టాన్ జోంగితో జరిగిన నాలుగో రౌండ్ గేమ్‌ను దివ్య 41 ఎత్తుల్లో డ్రాగా ముగించింది.

## టీమిండియా సీనియర్లపై వేటు!

### టెస్టు ఫార్మాట్ నుండి ఔట్

### కివీస్‌తో వైట్ వాష్‌పై బిసిసిఐ సీరియస్

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఘోర పరాజయం చెందడంపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సీరియస్‌గా ఉంది. మూడు టెస్టుల్లోనూ పూర్తిగా వైట్ వాష్ కావడంతో అందుకు పేలవ ప్రదర్శనతో వైఫల్యం చెందిన ప్లేయర్లపై ఆగ్రహంగా ఉంది. వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ప్రస్తుతం టీమిండియాలోని పలువురు సీనియర్ ఆటగాళ్లను టెస్టు ఫార్మాట్ నుండి తప్పించే అవకాశాలను పరిశీలిస్తోంది. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత సీనియర్ ప్లేయర్లను జట్టు నుండి తప్పించి టెస్టు ఫార్మాట్ నుంచి పక్కనపెట్టనుంది. ఆస్ట్రేలియా పర్యటన తర్వాత కొంత మంది వెటరన్ ఆటగాళ్ల కెరీర్ ఈ ఫార్మాట్‌లో ముగియవచ్చు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ తదపరి సైకిల్ ప్రారంభానికి ముందే జట్టులోని అనుభవజ్ఞులైన ఆటగాళ్లను తప్పించాలని బిసిసిఐ యోచిస్తోంది. ప్రధానంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్‌లలో కనీసం ఇద్దరికి ఆస్ట్రేలియాతో జరిగే 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ చివరది అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ నలుగురు స్టార్ ఆటగాళ్ల అంతర్జాతీయ కెరీర్ చివరి దశలో ఉంది. రోహిత్, కోహ్లీ, జడేజా కూడా టీ20 ఫార్మాట్ నుండి ఇప్పటికే రిటైర్ అయ్యారు. మరోపక్క సీనియర్ ఆటగాళ్లతో జట్టు పురోగతిపై భారత్ క్రికెట్ బోర్డు ప్రముఖులు, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్, జట్టు చీఫ్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ మధ్య అనధికారిక చర్చలు జరగనున్నాయి. అయితే ఆస్ట్రేలియా సిరీస్ దగ్గర పడింది. టీమిండియా ఈ నెల 10న ఆస్ట్రేలియాకు బయలుదేరుతుంది. దీనికి సంబంధించి ఇప్పటికే భారత్ జట్టును ప్రకటించారు. ఈ సీరిస్ తదుపరి చర్యలు ఉండనున్నట్లు బిసిసిఐ అధికారి ఒకరు వెల్లడించారు. కాగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్‌ల ఆట గణనీయంగా తగ్గింది. అలాగే న్యూజిలాండ్ సిరీస్‌లో వీరంతా పూర్తిగా ఫ్లాప్ అయ్యారు. ఇక వాషింగ్టన్ సుందర్ ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. అతడు జట్టుకు ఎక్కువ కాలం ఆడగలడు. ఇక మెరుగైన ఫిట్‌నెస్‌తో పాటు, విదేశీ పిచ్‌లపై బాగా బ్యాటింగ్ చేసే జడేజా మరి కొంత కాలం టెస్టు జట్టులో కొనసాగే వీలుందని. అటువంటి పరిస్థితుల్లో బిసిసిఐ యువ ఆటగాళ్లను పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది.




## టి20లో దక్షిణాఫ్రికాతో సూర్య టీమ్ ఢీ

**ఢిల్లీ:** టీమిండియా ముందు మరో కఠిన పరీక్ష ఎదురైంది. న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌ను కోల్పోయిన టీమిండియా ఇప్పుడు దక్షిణాఫ్రికాతో తలపడేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో సూర్యకుమార్ యాదవ కెప్టెన్సీలోని భారత్ జట్టు సోమవారం సఫారీ గడ్డపై అడుగు పెట్టింది. డర్బన్‌కు చేరుకున్న భారత్ జట్టుకు దక్షిణాఫ్రికా క్రికెట్ అధికారులు ఘన స్వాగతం పలికారు. డర్బన్ వేదికగా జరగనున్న తొలి టీ20 సిరీస్ ఈ నెల 8వ తేదీ నుండి ప్రారంభం కానుంది. కాగా ఈ ఏడాదిలో టీ20ల్లో భారత్ క్రికెట్ జట్టు అదరగొడతోంది. ఈ ఏడాదిలో 22 టీ20ల్లో కొత్త కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా దూసుకుపోతోంది. ఈ సంవత్సరం 22 టీ20లో ఆడిన టీమిండియా కేవలం ఒక్క మ్యాచ్‌లో మాత్రమే ఓటమిని చవిచూసింది. మిగిలిన 21 మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది. ఇప్పుడు దక్షిణాఫ్రికాపై కూడా అదే జోరును కనపరచాలని టీమిండియా ఉవ్విళూరుతోంది. కాగా భారత్ జట్టులో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, తిలక్ వర్మ, జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రమణదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, విజయకుమార్ వ్యాషాక్, ఆవేష్ ఖాన్, యశ్ దయాల్ ఉన్నారు. అలాగే దక్షిణాఫ్రికా టీమ్‌లో ఐడెన్ మార్క్‌రామ్ (కెప్టెన్), ఒట్నీల్ బార్ట్‌మన్, గెరాల్డ్ కోయెట్జీ, డోనోవన్ ఫెర్రీరా, రీజా హెండ్రిక్స్, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, పాట్రిక్ క్రూగర్, కేశవ్ మహారాజ్, డేవిడ్ మిల్లర్, మిహ్లాలీ మ్పొంగ్వానా, న్కాబా పీటర్, ర్యాన్ సిమిప్లాన్, ర్యాన్ సిమిప్లామ్‌టన్, ట్రిస్టబ్ స్టబ్స్ ఉన్నారు.

### ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

## భారత్‌కు 4 స్వర్ణాలు సహా 17 పతకాలు

**ఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-19 విభాగంలో భారత్ బాక్సర్లు ఏకంగా 17 పతకాలు కొల్లగొట్టారు. ఇందులో 4 స్వర్ణ పతకాలు, 8 రజత పతకాలు ఉండగా, మిగిలిన 5 కాంస్య పతకాలు ఉన్నాయి. ముఖ్యంగా టీనేజ్ మహిళా బాక్సర్లు పార్థవి, వన్షిక, క్రిషా వర్మ స్వర్ణ పతకాలు సాధించారు. అలాగే పురుషుల విభాగంలో హేమంత్ స్వర్ణ పతకాన్ని దక్కించుకున్నాడు. మహిళల 65 కేజీల ఫైనల్లో పార్థవి 5-0తో నెదర్లాండ్స్‌కు చెందిన అలియా హోపెమాను కంగుతినిపించింది. అలాగే ప్లస్-80 కేజీల కేటగిరీలో వన్షిక గోస్వామి ముష్టి ఘాతాలకు జర్మనీ బాక్సర్ విక్టోరియా గాట్ విలవిల్లాడింది. దీంతో రిఫరీ నిముషం 37 సెకన్లకుముందే బౌట్‌ను నిలిపేసి వన్షికను విజేతగా ప్రకటించాడు. 75 కేజీల విభాగంలో క్రిషా వర్మ స్వర్ణ పతకాన్ని జేజిక్కించుకుంది. ఫలితంగా బాక్సింగ్‌లో ఈముగ్గురు యువతులు స్వర్ణపతకాలను దక్కించుకున్నారు. ఇకమిగిలిన బాక్సర్లలో మహిళల 51కేజీల విభాగంలో నిషా, 54 కేజీల విభాగంలో సుప్రియా, 80 కేజీల విభాగంలో కృతిక, 48 కేజీల విభాగంలో చంచల్, 57కేజీల విభాగంలో అంజలి, 60 కేజీల విభాగంలో వినీ, 70కేజీల విభాగంలో ఆకాంక్షలకు రజత పతకాలులభించాయి. పురుషుల బాక్సింగ్ కేటగిరీలో పసిడి పతకాన్ని హేమంత్ తెచ్చిపెట్టాడు. పురుషుల 75కేజీల విభాగంలోరాహుల్‌రజత పకతకం, 50 కేజీలవిభాగంలో రిషీసింగ్, 55కేజీల విభాగంలో క్రిష్ పాల్, 70 కేజీల విభాగంలో సుమిత్, 85 కేజీల విభాగంలో ఆర్యన్, ప్లస్ 90 కిలోల విభాగంలో లక్షయ్ రాఠి కాంస్య పతకాలు సాధించారు.






## ఉత్కంఠ పోరులో పాక్ ఓటమి

### 2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు

**ఢిల్లీ:** పాకిస్థాన్‌తో వన్డే సిరీస్‌ను ఆస్ట్రేలియా విజయంతో ఆరంభించింది. మూడు వన్డే, మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా మెల్‌బోర్న్ వేదికగా సోమవారం జరిగిన తొలి మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో గెలిచింది. పాకిస్థాన్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేసినా, గెలుపు కోసం స్వదేశంలో ఆస్ట్రేలియా కష్టపడాల్సి వచ్చింది. పాక్ విధించిన 204 స్వల్ప లక్ష్యాన్ని ఛద్రించే క్రమంలో 167 పరుగలకే 7 వికెట్లు కోల్పోయిన దశలో ప్యాట్ కమిన్స్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. ఓవర్ ఓవర్‌కు ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో ఆఖరు వరకూ అజేయంగా జట్టును విజయ తీరాలకు చేర్చాడు. టాస్ గెలిచిన ఆసిస్ తొలుత బౌలింగ్ చేసింది. మిచెల్ స్టార్క్ 3 వికెట్లతో రాణించగా, కమిన్స్ 2 వికెట్లు, ఆడం జంపా 2 వికెట్లు, లబుషేన్, సీన్ అబాట్ ఒక్కో వికెట్ తీశారు ఈ క్రమంలో పాకిస్థాన్ 46.4 ఓవర్లలో కేవలం 203 పరుగులే చేసింది. పాక్ ఇన్నింగ్స్‌లో రిజ్వాన్ 44 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, టెయిలెండర్ నసీం షా 40 పరుగులతో రాణించాడు. ఇక లక్ష్య ఛేదనలో ఆరంభం నుండి తడపడ్డ ఆతిధ్య ఆస్ట్రేలియా కమిన్స్ ఆఖరి వరకూ పట్టుదలగా నిలబడడంతో 33.3 ఓవర్లలో పని పూర్తి చేసింది. పాక్‌పై రెండు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఓపెనర్లు షఫీక్ 12 పరుగులు, నయీమ్ ఆయుబ్ 1 పరుగులతో సహా 19 బంతుల్లోనే 24 పరుగులు చేసిన షాహీన్ ఆఫ్రిదిని ఔట్ చేసి పాక్ బ్యాటింగ్ ఆర్డరును అతడు దెబ్బ కొట్టాడు.


## జిఎస్‌టి వసూళ్లు రూ.1.87 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 4:** ఆర్థిక మంత్రి త్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం అక్టోబర్ నెలలో జీఎస్టీ వసూళ్ల గణనీ యంగా పెరిగాయి. అక్టోబర్ మాసంలో వస్తు, సేవల పన్ను వసూళ్ల వార్షి కంగా 8.9 శాతం పెరిగి రూ.1.87 లక్షల కోట్లకు చేరుకున్నాయి. గత యేడాది ఇదే మాసం (2023 అక్టోబర్)లో జీఎస్టీ మొత్తం వసూళ్ల రూ.1.72లక్షల కోట్లు గా ఉన్నాయి. గత మాసం (సెప్టెంబర్ 2024)లో జీఎస్టీ వసూళ్ల 1.73 లక్షల కోట్లుగా నమోదయ్యింది. జీఎస్టీవసూళ్ల లో ఇది రెండోఅత్యధిక రికార్డు కావడం విశేషం. ఇప్పటివరకు అత్యధికంగా జీఎస్టీ వసూళ్ల ఏప్రిల్ 2024లో నమోదయ్యాయి. ఆ నెలలో రూ.2.10 లక్షల కోట్ల జీఎస్టీ వసూలయింది. గతేడాది (ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు) వసూలు చేసిన రూ. 11.64 లక్షల కోట్లతో పోలిస్తే ఇప్పటివరకు 2024లో, మొత్తం జిఎస్‌టి వసూళ్ల 9.4 శాతం పెరిగి రూ. 12.74 లక్షల కోట్లకు చేరాయి. ఈ సంవత్సరం ఏప్రిల్లో గరిష్టంగా రూ.2.10 లక్షల కోట్లతో రికార్డు నమోదయింది. 202324 ఆర్థిక సంవత్సరంలో, మొత్తం స్థూల జిఎస్‌టి వసూళ్ల గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 11.7 శాతం పెరుగుదలతో రూ. 20.18 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇక గతనెల జీఎస్టీవసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ రూ.33,821 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ రూ.41,864 కోట్లు, ఇంటిగ్రేటెడ్ ఐజీఎస్టీ రూ.99,111 కోట్లు, సెస్ రూ.12,550 కోట్లు వసూళ్లయ్యాయి. దేశీయ లావాదేవీల ద్వారా జీఎస్టీ వసూళ్ల 10.6శాతం వృద్ధితో రూ.1.42 లక్షల కోట్లు, విదేశాలనుంచి వస్తువులదిగుమతిద్వారా రూ.45,096 కోట్లు వసూలయ్యాయి. 2023-24తో పోలిస్తే గత నెలలో రీఫండ్స్ 18.2 శాతం పెరిగి రూ.19,306 కోట్లకు చేరాయి. రీఫండ్స్ సర్దుబాట్లతో నికర జీఎస్టీ వసూళ్ల 8 శాతం వృద్ధితో రూ.1.68 లక్షల కోట్లకు చేరాయి. అక్టోబర్ 2024లో దిగుమతులపై పన్ను దాదాపు 4 శాతం పెరిగి రూ.45,096 కోట్లకు చేరుకుంది. పెరిగిన జీఎస్టీ వసూళ్ల దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని ప్రతిబింబిస్తుంది. దేశీయ వినియోగ పెరుగుదలను మరియు సానుకూల దిగుమతి కార్యకలాపాలను ఇది సూచిస్తుంది. ఈ గణాంకాలు దేశ ఆర్థిక పురోగతికి ఆర్థిక పునర్నిర్మాణానికి సూచన. జిఎస్‌టి చట్టం 2017లోని నిబంధనల ప్రకారం, జిఎస్‌టి అమలు కారణంగా 5 సంవత్సరాలలో ఉత్పన్నమయ్యే ఏదైనా ఆదాయ నష్టాలను చవిచూసినట్లయితే ఆయా రాష్ట్రాలకు పరిహారం అందజేస్తుంది కేంద్రం.




## రూ.6 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, నవంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు (స్టాక్ మార్కెట్) మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. సెన్సెక్స్, నిఫ్టీ ఒక్కో శాతం మేర నష్టపోయాయి. అమెరికా ఎన్నికలు, వడ్డీ రేట్లపై త్వరలో ఫెడ్ తన నిర్ణయాలను ప్రకటించనుండడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 1500 పాయింట్ల మేర నష్టపోగా, ఆ తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 24 వేల మార్కును కోల్పోయింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6 లక్షల కోట్లు క్షీణించి రూ.448 లక్షల కోట్ల నుంచి రూ.442 లక్షల కోట్లకు చేరడం విశేషం. సెన్సెక్స్ ఉదయం 73,712,14 పాయింట్ల స్వల్ప నష్టాల్లో ప్రారంభమై, క్రమంగా భారీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడే లో 78,232 60 వద్ద కనిష్ఠానికి చేరి చివరికి 341.88 పాయింట్ల నష్టపోయి78,782.24 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 300 పాయింట్ల నష్టంతో 23,965.35 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవన కాల కనిష్టమైన రూ.84.11స్థాయికి చేరింది. మహీంద్రా అండ్‌మహీంద్రా, టెక్‌మహీంద్రా, ఎస్బీఐ, హెచ్‌సీఎల్‌టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్‌బ్యాంక్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్ సర్వ్ నష్టపోయాయి. అంతర్జాతీయ అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 5న జరగనున్న నేపథ్యంలో కొత్త ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారు.





## రీట్స్, ఇన్‌విట్స్‌తో రిస్క్ హెడ్జింగ్

**ముంబై, నవంబరు 4:** రియల్టీ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు(రీట్స్), చిన్న, మధ్యతరహా (ఎస్ఎం) రీట్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు(ఇన్‌విట్స్)లను ఇంటరెస్ట్ రేట్ డెరివేటివ్స్ వినియోగించుకునేందుకు కేపిటల్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి తాజాగా ప్రతిపాదించింది. రిస్క్ హెడ్డింగ్‌కు వీలుగా వీటి వినియోగానికి అనుమతించాలని భావిస్తున్నాను. వీటికి తోడు లిస్టెడ్ కంపెనీల ప్రమోటర్లకు వర్తించే నిబంధనలు బాటలో స్పాన్సర్లతోపాటు, తమకు లాక్డన్ రీట్స్, ఇన్విట్స్ యూనిట్ల బదిలీకి కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఆయా సంస్థలు తమ ఆర్థిక లక్ష్యాలను వీడకుండా సొంత హోల్డింగ్స్ నిర్వహణకు వీలు చిక్కనుంది. రీట్స్, ఇన్విట్స్ లెవరేజ్ మదింపులో ఫిక్స్డ్ డిపాజిట్లను నగదుకు సమానంగా ఇవ్వడానికి వీలు కల్పించనుంది. ఈ బాటలో రీట్, ఇన్విట్ సమీకరణకు క్రెడిట్ రేటింగ్ అవసరాలు, ఆయా సంస్థల బోర్డులలో ఖాళీలకు సభ్యుల ఎంపిక అనుమతి, ఆస్తుల మూలాల విస్తరణ వంటి ప్రతిపాదనలకు తెరతీయాలని ప్రతిపాదించింది. ఇకపై రీటర్స్ను లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్ట్ చేయడానికి అనుమతించేలా ప్రతిపాదించింది. ఇన్వెస్టర్ల పరిరక్షణతో పాటు రిట్స్, ఇన్వట్స్ సులభతర వ్యాపార నిర్వహణకు వీలైన చర్యలకు తెరతీయాలని సెబి తాజా ప్రతిపాదనలలో అభిప్రాయపడింది.

## త్వరలోనే నిత్యావసరాల ధరల పెంపు!

**ముంబై, నవంబరు 4:** ఎఫ్ఎంసిజి కంపెనీలు మరోసారి బిస్కెట్లు, నూనె, షాంపులు, సబ్బులు వంటి ధరలను పెంచేందుకు సిద్ధంగా ఉన్నాయి. ముడిపదార్థాల ఖర్చులు పెరగడం, ఆహార ద్రవ్యోల్బణం కారణంగా జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఎఫ్ఎంసిజి కంపెనీల లాభాలు తగ్గాయి. దీనితో పాటు పామాయిల్, కాఫీ వంటి ధరలు పెరగడంతో తమ ప్రొడక్ట్స్ రేట్లు (ఉత్పత్తుల ధరలు)ను త్వరలోనే పెంచుతామని కొన్ని ఎఫ్ఎంసిజిలు తెలిపాయి. పట్టణ ప్రాంతాల హిందుస్థాన్ యూనివర్ లిమిటెడ్, గోద్రెజ్ , మారికో, ఐటీసీ, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ వంటి దిగ్గజ కంపెనీల వస్తువుల వినియోగం తగ్గడంపై పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేస్తోంది. కాగా ప్రముఖ కంపెనీల విక్రయాల్లో పట్టణాల వాటాయే 6568శాతం ఉంటోంది. అలాగే సెప్టెంబరు త్రైమాసికంలో పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో ఎఫ్ఎంసిజి సంస్థల విక్రయాలు గణనీయంగా పెరిగాయి. రెండో త్రైమాసికంలో ఎఫ్ఎంసిజి కంపెనీలు స్వల్ప నష్టాలను చవిచూశాయని, ఉత్పత్తుల ధరలను పెంచి ఖర్చులను తగ్గించుకోవడం ద్వారా లాభాలను పెంచుకుంటామని గోద్రెజ్ మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు.



## టాప్‌గేర్‌లో మారుతి విక్రయాలు

**ముంబై, నవంబరు 4:** దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ అక్టోబర్‌లో నెలలో 2,02,402 యూనిట్ల రికార్డు రిటైల్ అమ్మకాలను సాధించింది. ఇక నవంబర్ నెలలో దేశవ్యాప్తంగా భారీ సంఖ్యలో వివాహాలు జరగనుండటంతో ఈ వృద్ధి మరింత పెరగడం ఖాయంగా ఆ కంపెనీ ఆశాభావం వ్యక్తం చేసింది. మ్యారేజ్ సీజన్ విక్రయాల జోరుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 4-5వృద్ధిని ఆ సంస్థ అంచనా వేస్తోంది. పండుగ సీజన్ డిమాండ్ కారణంగా ఇప్పటి వరకు అత్యధిక అమ్మకాలను అక్టోబర్ మాసంలో నమోదు చేసింది. అక్టోబర్ 2020 లో నెలకొల్పిన 191,476 యూనిట్ల మునుపటి రికార్డును అధిగమించింది. ఇక గత యేడాది ఇదే నెలలో ఆటో మేజర్ సంస్థ మొత్తం 1,99,217 యూనిట్లను విక్రయించినట్లు మారుతీ సుజుకీ ఇండియా (ఎంఎస్ఐ) ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ మాసం నుంచి అక్టోబర్ మాసం వరకు కార్ల విక్రయాల్లో 4 శాతం వృద్ధిని నమోదు చేసుకుంది. నవంబర్ మాసంలో లక్షలాది పెళ్లిళ్ల జరగనున్నాయి.. పెళ్లి సీజన్ కారణంగా తమ కార్ల విక్రయాలు కూడా భారీగా పెరిగే అవకాశమున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. అక్టోబర్ నెలలో పండుగ విక్రయాల సందర్భంగా కొనసాగిన అమ్మకాల జోరను నవంబర్‌లో పెళ్లిళ్ల సీజన్ వేళ మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళిక సిద్ధంగా ఉందని, కంపెనీ రిటైల్ అమ్మకాల పరంగా కూడా ఇది మాకు మంచి ట్రాక్షన్ ఇస్తుందని మేము చాలా ఆశాభావంతో ఉన్నామని మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ మరియు సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 45 శాతం వృద్ధి అంచనాతో మారుతి సుజుకి ఇండియా ట్రాక్‌లో కొనసాగుతుందని నమ్మకంగా ఉంది. దీపావళి ముగియడంతో ఇప్పుడు వ్యాపారులు, రిటైల్ సంస్థలు మ్యారేజ్ సీజన్‌ను సద్వినియోగం చేసుకోవడంపై దృష్టిసారించాయి. లక్షలాది పెళ్లిళ్ల జరగనుండటంతో తమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిపోతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మ్యారేజ్ సీజన్‌లో ఇతర కంపెనీల నుంచి పోటీ నెలకొనడంతో దీపావళి తర్వాత కూడా ప్రత్యేక ఆఫర్స్‌ను కొనసాగించే యోచనలో ఉన్నాయి కంపెనీలు.




# వాణిజ్యం

## వచ్చే యేడాదే జియో ఐపిఒ!

**ముంబై, నవంబరు 4:** రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన టెలికాం విభాగం జియో వచ్చే యేడాది పబ్లిక్ ఇష్యూకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. 100 బిలియన్ డాలర్ల విలువతో మార్కెట్లోకి అడుగు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన రిటైల్ విభాగం ఐపిఒ ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు ఒక కథనంలో ప్రదర్శించబడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి జియో రిటైల్ విభాగాలను ఐపీఓకు తీసుకొస్తున్నట్లు ముఖేష్ అంబానీ 2019లోనే ప్రకటించారు. ఈ తర్వాత దాని గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఇటీవల కాలంలో కేకేఆర్, జనరల్ అట్లాంటి అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ నుంచి డిజిటల్, టెలికాం, రిటైల్ వ్యాపారాల కోసం 100 బిలియన్ డాలర్ల విలువ వద్ద 25 బిలియన్ డాలర్లను రిలయన్స్ సమీకరించింది. ఈ మేరకు వచ్చే యేడాది జియోను ఐపీఓకు తీసుకురావడానికి రిలయన్స్ ఏర్పాటు చేసేందుకు సంబంధించిన సంస్థలు తెలిపాయి ప్రీకమైన వ్యాపారం, ఆదాయంతో 17 కోట్ల మంది చందాదారులతో పెద్ద టెలికాం కంపెనీగా జియో కొనసాగుతుండడంతో దీన్ని తొలుత ఏపీకి తీసుకురావాలని రిలయన్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రిటైల్ వ్యాపారంలో మాత్రం ఇప్పుడు ఐపీఓకు వచ్చే సూచనలు కనిపించడం లేదు. ఈ కొన్ని అంతర్గత సమస్యల నిర్వహణలో ఎదురవుతున్న సూళ్ల జాప్యానికి కారణమని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒప్పందం రిలయన్స్ అధికారికంగా స్పందించలేదు. ఒకవేళ జియో వచ్చే యేడాది పబ్లిక్ ఇష్యూకు వస్తే అతిపెద్ద ఐపిఒ అయ్యే అవకాశం ఉంది. ఐపీఓ, టైమ్‌లైన్ మారే అవకాశమూ లేకపోలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14